ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

బుధవారం 26.11.2025 | సంపుటి :12 సంచిక : 126 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్





# జీహెచ్ఎంసీ మరింత విస్తరణ



హైదరాబాద్(జనంసాక్షి): జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం, మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో

మిగతా 2లో..

**మొత్తం 27 మున్సిపాలిటీల విలీనం**

- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు సమావేశం నిర్ణయం
- ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం
- హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు
- సీఎం రేవంత్ అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు




## కేబినెట్ మరిన్ని నిర్ణయాలు

- 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానం
- కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి
- పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన
- హైదరాబాద్‌లో భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీఫైబర్ కేబుళ్ల ఏర్పాటు
- భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపు
- ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు
- జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటు

# మోగిన పంచాయతీ నగారా



## పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- మొత్తం మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

**పంచాయతీ ఎన్నికల ముఖ్య తేదీలు**

- 12,728 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు
- 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఓటింగ్
- పోలింగ్ రోజే మధ్యాహ్నం 2 నుంచి ఓట్ల లెక్కింపు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎలన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా 2లో..



# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు తుదిమెరుగులు

## విభాగాల వారీగా సీఎం సమావేశాలు

హైదరాబాద్(జనంసాక్షి):డిసెంబర్ 8, 9 తేదీ ల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వ హిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరు గులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమా వేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల

మిగతా 2లో..




# హైదరాబాద్ కార్పొరేటర్లకు శుభవార్త

**ప్రతి డివిజన్‌కు రూ.2 కోట్ల అభివృద్ధి నిధులు**

హైదరాబాద్(జనంసాక్షి):గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు అభివృద్ధి చెందిన పౌర వసతులను అందించాలనే లక్ష్యంతో జిహెచ్ఎంసి సాధారణ సమావేశం మంగళవారం ముఖ్యమైన తీర్మానం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 150 డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాల కోసం ఒక్కో వార్డు/డివిజన్‌కు రూ.2 కోట్లు కేటాయిస్తూ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.ఈ బడ్జెట్ కేటాయింపులో భాగంగారూ.1 కోటి కార్పొరేటర్ ప్రత్యక్షంగా ప్రతిపాదించే పనులకు రూ.1 కోటి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రితో సమన్వయం చేస్తూ కార్పొరేటర్ ప్రతిపాదించే పనులకు మంజూరు చేయనున్నట్లు జిహెచ్ఎంసి స్పష్టంచేసింది.ఈ నిధులను రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, కాలుష్య నియంత్రణ, వర్షపు నీటి

మిగతా 2లో..

# బుర్హాన్‌వనీ హత్యకు ప్రతీకారంగానే పేలుళ్లు

## ఎర్రకోట ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి..!

ఢిల్లీ(జనంసాక్షి): ఎర్రకోట కారు పేలుడు ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కశ్మీర్ మిలిటెంట్ గ్రూప్ నాయకుడు, హిజ్బుల్ ముజాహిదీన్‌లో కమాండర్‌గా ప్రసిద్ధి పొందిన బుర్హాన్ ముజాఫర్ వాని ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారంగా ఢిల్లీ కారు పేలుడు జరిపినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణలో తేలింది. పేలుడు ఘటనలో డాక్టర్ ఉమర్ ఉన్ నబీ 'సూసైడ్ బాంబర్'గా మారి పదుల సంఖ్యలు ప్రాణాలు తీశాడు. అలా ప్రాణాలు తీసే ముందు తనలాగే వైట్ కాలర్ ఉగ్రవాదులగా మారిన ఇతరులకు తాను పాలకుడిని, నాయకుడిని అని, ఎమిర్(రాజుగా) అని పిలిపించుకునేవాడని తేలింది. బుర్హాన్ ముజాఫర్ వాని ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారం తీర్చుకోవాలని గతంలో పలు మార్లు వారికి చెప్పినట్లు సమాచారం. ఢిల్లీ కారు పేలుడు ఘటనపై దర్యాప్తు చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థలు హర్యానాలోని ఫరీదాబాద్‌లో అనుమానిత వైట్ కాలర్ ఉగ్రవాదుల్ని ప్రశ్నించినప్పుడు ఈ షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఆత్మాహుతి

మిగతా 2లో..



# ఛత్తీస్‌గఢ్‌లో 28 మంది మావోయిస్టుల లొంగుబాటు

చర్ల(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ నారాయణ్‌పుర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం 28 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో మాడ్ డివిజన్ కమిటీ సభ్యులు, పీఎల్‌జీఏ, ఏరియా కమిటీ సభ్యులు, మిలటరీ దళం కమాండర్, ఎల్‌ఓఎస్, జనతం సర్కార్ సభ్యులు ఉన్నారు. దండకారణ్యంలో కీలకంగా వ్యవహరించిన వీరిపై రూ.89 లక్షల రివార్డు ఉన్నట్లు ఐజీ సుందర్‌రాజ్ వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు బస్తర్ డివిజన్‌లో 287 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు.





**కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత**

# నిత్యచర్యగా మారింది



**గుంపుల వద్ద మానేరు వాగుపై దెబ్బతిన్న చెక్‌డ్యామ్‌ను పరిశీలించిన హరీశ్ రావు**

పెద్దపల్లి(జనంసాక్షి):కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి

మిగతా 2లో..

## చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయి : బండి

సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి బహిరంగ లేఖ వార్త 2 లో

# నగరంలో విలువైన భూములు హాంఫట్



**9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ**

- రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక

మిగతా 2లో..


# ఆర్మీకి మతంతో సంబంధం లేదు



## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఆర్మీ సెక్యులరిజంపై మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆలయంలోకి ప్రవేశించేందుకు తిరస్కరించిన హిందూయేతర ఆర్మీ అధికారి తొలగింపును సమర్థించింది. ఒక వ్యవస్థగా ఆర్మీ లౌకికమైందని, దాని క్రమశిక్షణ విషయంలో రాజీ పడలేమని తేల్చి చెప్పింది. ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించేందుకు ఒక మత వర్గానికి చెందిన ఆర్మీ అధికారి శామ్యూల్ కమలేశన్ నిరాకరించారు. ఉన్నతాధికారి ఆదేశాలను ధిక్కరిస్తూ.. అది తన మత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుందని వాదించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు.. సైనిక క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు కమలేశన్‌ను విధుల నుంచి తొలగించారుతనపై తీసుకున్న చర్యలను ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఆర్మీ నిర్ణయాన్ని మే నెలలో దిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇది పూర్తిగా క్రమశిక్షణారాహిత్యమైన చర్య అని తన తీర్పులో పేర్కొంది.

# రాజస్థాన్‌లో భారత్-యూకే సైనిక విన్యాసాలు



జైపూర్(జనంసాక్షి): పరస్పర సహకారం, రక్షణ నైపుణ్యాలను పంచుకోవడమే లక్ష్యంగా 'అజేయ వారియర్-2025' పేరిట భారత్-యూకే ఉమ్మడి సైనిక విన్యాసాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ వద్ద జరుగుతున్న ఈ విన్యాసాల్లో ఇరు దేశాలకు చెందిన సైనికులు పాల్గొన్నారు. భారత్ తరఫున

మిగతా 2లో..

# కోట్లాది మంది కల సాకారం

- వందల ఏళ్ల నాటి గాయాలు మానాయి
- అయోధ్యలో ప్రధాని మోదీ

అయోధ్య(జనంసాక్షి): ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బాలరాముడి ఆలయ శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. జైశ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు..

మిగతా 2లో..



# 30న అఖిలపక్ష భేటీ

ఢిల్లీ(జనంసాక్షి): పార్లమెంట్ శీతాకాల సమావేశాల కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశాలు మొత్తం 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సమావేశాలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగాలని భావించిన కేంద్రం.. నవంబర్ 30న అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో జరిగే ఈ భేటీలో.. ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై,

మిగతా 2లో..

# నన్ను చాలెంజ్ చేస్తే బీజేపీ పునాదులు కదులుతాయ్..

## సీఎం మమత హెచ్చరిక



కోల్‌కతా(జనంసాక్షి): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు పశ్చిమ బెంగాల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ ఇతర ప్రతిపక్షాలు సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. బీజేపీ సర్ ప్రక్రియను ఉపయోగించి ఓటర్లను తొలగిస్తోందని తృణమూల్ ఆరోపిస్తోంది. మంగళవారం జరిగిన ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తనను చాలెంజ్ చేస్తే దేశంలో బీజేపీ పునాదులు కదిలిస్తానని మమత వ్యాఖ్యానించారు. బొంగావ్‌లో జరిగిన ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగిస్తూ, రాష్ట్రంలోని మతువా-మెజారిటీ ప్రాంతాలలోని ఓటర్లు పౌరసత్వం (సవరణ) చట్టం ప్రకారం తమను తాము విదేశీయులుగా ప్రకటిస్తే వారిని "వెంటనే జాబితా నుండి తొలగిస్తారు" అని కూడా మమతా బెనర్జీ పేర్కొన్నారు. బీజేపీ రాజకీయంగా తనను ఓడించలేదని గతంలోనే పదిసార్లు చెప్పానని మమత మరోసారి నొక్కి వక్కాణించారు. అంతేకాదు ఎన్నికల కమిషన్ ఇకపై నిష్పాక్షిక సంస్థ కాదు, కానీ బిజెపి కమిషన్‌గా మారిపోయిందంటూ భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)పై విమర్శలు

మిగతా 9లో..

జనంసాక్షి www.janamsakshi.org | బుధవారం 26.11.2025

# మోగిన పంచాయతీ నగరా



ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు
# తుదిమెరుగులు



సమీక్షలో సంబం ధిత మంత్రులు పాల్గొంటారు. తెలం గాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

## నగరంలో విలువైన భూములు హాంఫట్

భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు.తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది. అయితే త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉందని తెలుస్తోంది.అందుకు 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తి, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# జీహెచ్ఎంసీ పరిధి మరింత విస్తరణ

విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినెట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

## హైదరాబాద్ కార్పొరేట్లకు శుభవార్త

కాల్వలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్, పబ్లిక్ సౌకర్యాల అభివృద్ధి వంటి అత్యవసర పౌర సదుపాయాల మెరుగుదలకు వినియోగించాల్సిందిగా సూచనలు జారీ అయ్యాయి. ఈ సందర్భంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి డివిజన్ అభివృద్ధి, ప్రజల అవసరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిధులను పారదర్శకంగా వినియోగిస్తామని తెలిపారు. నగర అభివృద్ధి పట్ల జీహెచ్ఎంసీ కట్టుబాటును ప్రతిబింబించే కీలక నిర్ణయమిదని ఆమె పేర్కొన్నారు. అదనంగా ఆమె మాట్లాడుతూ, తార్నాక డివిజన్‌ను ఒక మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దడంలో ఈ బడ్జెట్ ఎంతో దోహదం చేస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంతోనే ఈ బడ్జెట్‌కు సాంక్షన్ ఇవ్వడం వలన ఈ కేటాయింపు సాధ్యమైందని డిప్యూటీ మేయర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. పౌర సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి వేగాన్ని మరింత పెంచేందుకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.

## రాజస్థాన్‌లో భారత్-యూకే సైనిక విన్యాసాలు

సిక్కు రెజిమెంట్, బ్రిటిష్ సైన్యం తరపున యూకే సైనిక దళం పాల్గొన్నాయి. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన పరస్పర సామర్థ్యాలు పెంపే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఫైరింగ్ ప్రాక్టీస్, రిఫ్లెక్స్ షూటింగ్, రాకెట్ లాంచర్, స్నైపర్, మీడియం మెషిన్ గన్ డ్రిల్స్ వంటి విన్యాసాల్లో ఇరు బృందాలు పాల్గొన్నాయి. దీంతో పాటు ఐఈడీ తటస్థీకరణ, హౌస్ రూమ్ ఇంటర్వెన్షన్, కాన్వాయ్ ప్రొటెక్షన్ వంటి అంశాలపై జాయింట్ డ్రిల్స్ నిర్వహించారు. ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల్లో అవసరమయ్యే నైపుణ్యాలను గుర్తించడం కోసం %ూూ౹, వీఱ%-17 హెలికాప్టర్ల నుంచి స్లిథరింగ్, స్మాల్-టీమ్ హెలిబోర్న్ ఆపరేషన్లు నిర్వహించారు. సైనిక విన్యాసాల్లో భాగంగా ప్రతిరోజూ యోగా, ఫిజికల్ ట్రైనింగ్, యుద్ధ నైపుణ్యాల్లో శిక్షణ, శారీరక దృఢత్వంతో పాటు, బృందం మధ్య సమన్వయం కోసం యుద్ధ సామగ్రితో 5, 10 మైళ్ల పరుగు వంటివి నిర్వహించారు. ఇరు దేశాలు కూడా ఈ సందర్భంగా తమ ఆయుధ సంపత్తిని ప్రదర్శించాయి.

# బుర్హాన్‌వనీ హత్యకు ప్రతీకారంగానే ఎర్రకోట ఘటన!

దాడికి పాల్పడ్డ ఉమర్ ఉన్ నబీని 'ఎమిర్'గా వర్ణించిన వ్యక్తి, అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయంలో వైద్యుడిగా పనిచేసే ముజామిల్ షకీల్ అని అధికారులు నిర్ధారించారు. ఉగ్రవాద సంస్థ జైషే మహమ్మద్ ప్రధాన వ్యక్తి మౌల్వి ఇర్ఫాన్ అహ్మద్ ద్వారా దేశంలోని పలువుర్ని వైట్ కాలర్ ఉగ్రవాదిగా మార్చేందుకు ప్రయత్నం చేశారు. అలా వైట్ కాలర్ ఉగ్రవాదిగా రిక్రూట్ చేసిన వ్యక్తి కూడా ఉమన్ ఉన్ నబీనేనని తేలింది.

షాహీన్ సయీద్ కూడా

విచారణలో అరెస్టయిన మరో అనుమానితుడు షాహీన్ సయీద్ కూడా దర్యాప్తుకు ఉపయోగపడే కీలక సమాచారాన్ని అందించినట్లు వర్గాలు వెల్లడించాయి. దర్యాప్తు అధికారుల ప్రకారం.. జమ్మూ కశ్మీర్‌కు చెందిన డాక్టర్ ముజామిల్ షకీల్ ఇటీవల ఎర్రకోట వద్ద కారు పేలుళ్ల కేసులో కీలక నిందితుడిగా అరెస్టయ్యాడు. ఆయన పేలుడు పదార్థాలు తయారు చేయడం, రసాయనాలను ప్రాసెస్ చేయడం, విపరీతమైన ఎక్స్‌ప్లోసివ్ మెటీరియల్ నిల్వ చేయడం వంటి కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు విచారణ సంస్థలు పేర్కొన్నాయి.

ఆపరేషన్ ఎమిర్

ముజామిల్ షకీల్ తనను తాను కేవలం పని వాడిగా మాత్రమే భావించేవాడని, ఉమర్ ఉన్ నబీకి ఉన్న హోదా, అనుభవం, ప్రభావం తమ మాడ్యూల్‌లో అత్యంత ఉన్నత స్థాయిలో ఉండేదని తెలిపాడు. మాడ్యూల్ సభ్యులు తమ ఆపరేషన్‌కు 'ఆపరేషన్ ఎమిర్' అని పేరు పెట్టడం కూడా ఉమర్ ఉన్ నబీకి ఇచ్చిన ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఆత్మాహుతి బాంబర్‌గా వ్యవహరించిన ఉమర్ ఉన్ నబీ వైట్ కాలర్ ఉగ్రవాదులకు ఆదేశాలు, సూచనలు ఆధారంగానే మిగతా సభ్యులు పనిచేసినట్లు విచారణలో బయటపడింది.

బుర్హాన్ ముజఫర్ వాని

బుర్హాన్ ముజఫర్ వాని దక్షిణ కశ్మీర్ లోని సంపన్న కుటుంబానికి చెందిన ఓ యువకుడు. అయితే 2010లో తన సోదరుడిని ఆర్మీ బలగాలు చంపాయన్న కారణంగా 15 ఏళ్ల వయసులోనే ఉగ్రవాద గ్రూపులో చేరిపోయాడు. అప్పటి నుంచే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ మిలిటెంట్ల ఫొటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, తన ప్రసంగాలతో యువకులను మిలిటెంట్లుగా మారేందుకు ఉత్తేజ పరిచేవాడు. అలా వందల సంఖ్యలో మిలిటెంట్లుగా మార్చడంలో బుర్హాన్ ముజఫర్ వాని కీలక పాత్ర పోషించాడు. 2016లో భారత భద్రతా బలగాలు అతడిని ఎన్‌కౌంటర్ చేశాయి. ఆ ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారంగా ఉమర్ ఉన్ నబీ ఢిల్లీ కారు పేలిన ఘటనలో సూసైడ్ బాంబార్‌గా మారి అమాయకుల్ని పొట్టనబెట్టుకున్నాడు.

## కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్యచర్యగా మారింది

పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్పున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చవేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్పున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు.వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ.8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్‌రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ.24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మనేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల-గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు నిదర్శనమన్నారు. "భారత రాష్ట్ర సమితి పాలనతో కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లే. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైంది? ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలి" అని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

## కోట్లాది మంది కల సాకారమైంది

భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుంది" అని మోదీ పేర్కొన్నారు."పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నాం. ధర్మధ్వజాన్ని దూరం నుంచి చూసినా రాముడిని చూసినంత పుణ్యం వస్తుంది. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అయోధ్య చెబుతుంది. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది" అని ప్రధాని తెలిపారు."మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉందన్నారు


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

Gaz. No. 161/2025
సంఖ్య. G2/1599/2025 తేది: 24.11.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం-6
ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలములోని మైలారం గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము గోదల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ.11.32 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు, (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి. యూనిట్-I, నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 11.32 గు॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: మైలారం మండలం: బల్మూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నం./సబ్ డి. నం. | పట్టా/ప్రభుత్వ భూమి | భూమి స్వభావం | విస్తీర్ణం (ఎ-గు) | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణ ములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 80 | పట్టా | మెట్ట | 1.25 | బాలస్వామి జినుకుంట తండ్రి బాలయ్య (1.04) లాడెసాని సైదులు తండ్రి తిర్మలయ్య (0.21) తగిలి చెన్నయ్య తండ్రి ముసలయ్య తగిలి తిరుపతయ్య తండ్రి ముసలయ్య కలమండ్ల మణెమ్మ భర్త కె. పెద్ద నాగయ్య [illegible] | 82 | 79 | 90/7 | 81 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 89 | పట్టా | మెట్ట | 0.01 | [illegible] | 102 | 90/1 | 96 | 88 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 96 | పట్టా | మెట్ట | 0.20 | [illegible] | 97 | 90/1 | 90/5 | 89 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 90 | లావుణి పట్టా | మెట్ట | 5.08 | [illegible] | 90/7 | 78 | 90/1 | 80 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 90/2 | లావుణి పట్టా | మెట్ట | 0.22 | పల్లె కృష్ణ రెడ్డి తండ్రి బాల్ రాం గుడెల్లి నిరంజన్ తండ్రి చంద్రయ్య గద్దం చుక్కమ్మ భర్త బాలయ్య గుడెల్లి తిరుపతయ్య తండ్రి చంద్రయ్య గద్దం పెద్ద మల్లయ్య తండ్రి బాలయ్య [illegible] | 83 | 74 | 89 | 90/7 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 46 | పట్టా | మెట్ట | 0.13 | [illegible] | 43 | 47 | 42/3 | 45 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 47 | పట్టా | మెట్ట | 1.09 | [illegible] | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 42 | లావుణి పట్టా | మెట్ట | 0.06 | [illegible] | 43 | 49 | 42/2 | 46 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 49 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | 43 | 45 | 45 | 90/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 41 | పట్టా | మెట్ట | 1.26 | [illegible] | 40 | 49 | 442 | 42/2 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 40 | పట్టా | మెట్ట | 0.14 | [illegible] తండ్రి కృష్ణయ్య (0.03 1/2) లాడెసాని ఓంకారం తండ్రి (0.03 1/2) లాడెసాని అలివేల భర్త హర్షవర్ధన్ (0.03 1/2) లాడెసాని కుర్మయ్య తండ్రి భగవంతు (0.03 1/2) లాడేసాని శేఖర్ తండ్రి రామస్వామి | 37 | 41 | 459 | 39 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 11.32 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ - I, నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ - I**, నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్ - I, నాగర్కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.25 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహర భద్రత నుండి మినహాహింపును ఇవ్వడము జరిగినది.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్. | సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్. | సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్.

DIPR RO No. 875/LA-PP-ADVT/PUB/2025-26

# కామారెడ్డి డిక్లరేషన్ పచ్చి మోసం

- మహోద్యమానికి సిద్ధమవుతున్న బీసీలు
- జూలూరు గౌరీ శంకర్



హైదరాబాద్ (జనంసాక్షి) : కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫెళ పెళమని విరుచుకుపడేందుకు బీసీలు మహోద్యమానికి సన్నద్ధమవుతున్నారని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్ తెలిపారు. బీసీల ఆశలను వమ్ము చేసిన దగా కోరుతనంపై బీసీలు గొంతు విప్పి ప్రళయ గర్జనలు చేసే సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసగించిన తీరును నిరసిస్తూ మంగళవారం ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందుగల జ్యోతిబాపూలే సావిత్రి పూలే విగ్రహాల వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో జూలూరు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కామారెడ్డి డిక్లరేషన్ను అమలు జరుపుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పిందేమిటి, ఇప్పుడు ఆచరణలో చేస్తుంది ఏమిటని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. బీసీలలో గూడుగట్టుకున్న ఆవేదన ఇక ఉద్యమ రూపంలో ప్రజ్వరిల్లే సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ విడుదల చేసిన జీవో 9 ని వెనక్కు తీసుకొని తిరిగి 46 జీవోను విడుదల చేయటం దుర్మార్గమైందన్నారు. రాజ్యాంగ సవరణ చేయకుండా, షెడ్యూల్డ్ తొమ్మిదిలో చేర్చకుండా బీసీలకు రిజర్వేషన్లు రావని తెలిసి కూడా కాంగ్రెస్ బీసీలను మోసపుచ్చి గద్దెనెక్కిందని ధ్వజమెత్తారు. బీసీలు జో కొడితే ఊరుకుంటారని కాంగ్రెస్ పగటి కలలు కంటుందని బీసీల ఆగ్రహాన్ని చవిచూడక తప్పదు అన్నారు. ఎన్నికల్లో రాహుల్ గాంధీ చెప్పిందాన్ని రేవంత్ రెడ్డి అమలు జరపకుండా బీసీలను మోసగించారన్నారు. ఎన్నికల్లో గెలవడానికి కామారెడ్డి డిక్లరేషన్ విడుదల చేశారు కానీ వాళ్లకు బీసీల మీద ప్రేమ లేదన్నారు. రాజ్యాంగపరమైన సవరణలు జరగకుండా బీసీలకు రిజర్వేషన్లు రావన్నారు. బీసీలు తమ హక్కుగా రావాల్సిన వాటాను అడుగుతున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ వేసే భిక్ష బీసీలకు అక్కరలేదని చెప్పారు. బీసీలు ఇక మోసపోవడానికి సిద్ధంగా లేరన్న విషయాన్ని పాలకులు తెలుసుకోవాలని హెచ్చరించారు. రెండు కోట్లకు పైగా ఉన్న బీసీలను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి నైతికంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 12760 గ్రామపంచాయతీలో సగం పదవులు బీసీలకు వస్తాయని ఆశగా ఎదురు చూశారని కాంగ్రెస్ నమ్మించి గొంతు కోసిందని విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా కాంట్రాక్టు పనుల్లో 42 శాతం ఇస్తామని చెప్పి పైసా పని కూడా ఇవ్వలేదు అన్నారు. బీసీ సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ నాయకులు శ్రీ రామ్మూర్తి, బీసీ జిల్లా యువ నాయకులు, బత్తిని మధు గౌడ్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ కె వి కృష్ణారావు, ఖమ్మం జిల్లా టీఎన్జీవో మాజీ నాయకులు, బీసీ ఉద్యోగ నాయకులు రంగరాజు, నాయకులుమోదేపల్లి కృష్ణమాచారి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, లింగన్న బోయిన పుల్లారావు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మసనం శివరామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి, గద్దె వెంకటరామయ్య ఖమ్మం టౌన్ అధ్యక్షులు, అమృతపు మల్లికార్జున్ ఖమ్మం టౌన్ ప్రధాన కార్యదర్శి, గజ్జల శ్రీదేవి ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఖమ్మంపాటి బక్కయ్య, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కొత్త లేబర్ కోడ్‌తో జర్నలిస్టులకు మేలు

- అన్ని రంగాల జర్నలిస్టులకు ఇందులో చోటు
- వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సంజయ్

హైదరాబాద్, నవంబర్25 (జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల కారణంగా వర్కింగ్ జర్నలిస్టుల నిర్వచనం మారిపోయిందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు సంజయ్ కుమార్ ఉపాధ్యాయ అన్నారు. ఇప్పటి వరకు కేవలం ప్రింట్ మీడియా జర్నలిస్టులు మాత్రమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టం కింద ఉన్నారని, ఇప్పుడు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియాలో పని చేసే వారంతా జర్నలిస్టుల సంక్షేమ చట్టం పరిధిలోకి, కార్మిక భద్రతా వలయంలోకి వచ్చారన్నారు. ఈ బృహత్తర నిర్ణయంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా పాత్ర కూడా ఉండడం తమ యూనియన్‌కు గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ అధ్యక్షుడు రాణా ప్రతాప్ రజ్జాభయ్యా, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్‌తో కలిసి ఆయన సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ చట్టాలు అమలులోకి రావడానికి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తూ వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో డబ్ల్యూజేఐ దీర్ఘకాల పోరాటం ఫలించినట్లయిందన్నారు. ఈ నిర్ణయంతో ప్రింట్ జర్నలిస్టులతో పాటూ డిజిటల్ మీడియా, టెలివిజన్, రేడియో జర్నలిస్టులూ అనేక ప్రయోజనాలు పొందుతారని తెలిపారు.కొత్త కార్మిక చట్టాలను వర్కింగ్ జర్నలిస్టుల కోణంలో స్వాగతిస్తున్నప్పటికీ.. పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ప్రభుత్వం నెరవేర్చాల్సిన బాధ్యతను మాత్రం ఎత్తిచూపుతామని సంజయ్ కుమార్ ఉపాధ్యాయ అన్నారు. తెలంగాణలో నూతన అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి అర్హులైన అందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలనీ, రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులలో హెల్త్ కార్డులను ఆమోదించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# వడ్డీలేని రుణాలతో ఆడబిడ్డల ఆర్థిక అభివృద్ధి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి, నవంబర్ 25(జనంసాక్షి) : వడ్డీలేని రుణాలతో ఆడబిడ్డలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి కార్యాలయంలో డ్వాక్రా సంఘాలకు రూ.9.47 కోట్లు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల పక్షపాతి అని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కోట్లు వెచ్చిస్తూ వడ్డీ భారం లేకుండా వాటిని ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గాలంటే స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలతో పాటు, ప్రమాద భీమా లాంటి పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. డ్వాక్రా సంఘంలోని సభ్యులు మరణిస్తే ప్రమాద బీమా రూ, 10 లక్షలు వర్తిస్తుందని అన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు లాంటి పథకాలను సభ్యులు సద్వినియోగం చేసుకుంటే కోటీశ్వరులవుతారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే ఊపులో ప్రతి కార్యకర్త పని చేసి అత్యదిక స్థానాలను గెలిపించాలని అన్నారు. రూ.2 వేల కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లుకు వెయ్యి కోట్లు, కొడకండ్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్, దేవరుప్పుల విద్యుత్ సబ్‌స్టేషన్, రాయపర్తిలో గోదాం నిర్మాణాలు, పాలకుర్తిలో మినీ స్టేడియం, తొర్రూరులో 100 పడకలు, పాలకుర్తిలో 50 పడకలు ఆస్పత్రుల నిర్మాణాలకు వెచ్చించినట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఇందిరా మహిళా శక్తి వనిత టీ స్టాల్ ను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో పీడీ వసంత, ఏపీడీ నూరోద్దిన్, తహసీల్దార్ సరస్వతీ, ఎంపీడీవో వేదవతి, ఏపీఎం చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు. గునిగంటి భాగ్యలక్ష్మి. బేజాడి సుమలత. తదితరులు ఉన్నారు.

# డిజిపి కార్యాలయంలో ఐపిఎస్ ప్రొబేషనరీ ఆఫీసర్ల ఓరియంటేషన్ ప్రోగ్రాం



హైదరాబాద్, నవంబర్ 25 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారుల ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం మంగళవారం నాడు డీజీపీ కార్యాలయంలో జరిగింది. మందారే సోహం సునీల్(2023 బ్యాచ్) రాహుల్ కాంత్(2023), అయషా ఫాతిమా(2023 బ్యాచ్) , మనీషా నెహ్రా (2024 బ్యాచ్)లు డీజీపీ కార్యాలయంలో వివిధ విభాగాలను సందర్శించి అక్కడ పనితీరును తెలుసుకున్నారు. మొదటగా శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ను కలిసి శాంతి భద్రతల ను పర్యవేక్షించే విధానాన్ని, ఎదుర్కోవాల్సిన అంశాలు గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా, రాష్ట్రంలో ఆర్గనైజేషన్ సెటప్ గురించి శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్, పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగల గురించి టెక్నికల్ సర్వీసెస్ అడిషనల్ డిజిపి వి.వి.శ్రీనివాసరావు, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ గురించి ఐజిపి (పి అండ్ ఎల్) ఎం .రమేష్, ఆర్గనైజేషన్ కార్యకలాపాలపై అడిషన్ డిజిపి స్వాతి లక్రా, మహిళా భద్రతా విభాగం చర్యల గురించి అడిషనల్ డిజిపి చారుసిన్హా లను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ లో ఐదు వారాలపాటు శిక్షణ పూర్తి అయిన అనంతరం వీరు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జిల్లా స్థాయి శిక్షణ పొందనున్నారు. మహారాష్ట్ర కు చెందిన మందార సోహం సునీల్ కరీంనగర్ కమిషనరేట్ లోనూ, జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రాహుల్ కాంత్ అదిలాబాదు జిల్లాలోనూ, మధ్యప్రదేశ్ కు చెందిన ఆయాస ఫాతిమా సిద్దిపేట కమిషనరేట్ లోనూ, రాజస్థాన్ కు చెందిన మనీష్ నెహ్రా ములుగు జిల్లాలో శిక్షణ పొందనున్నారు.

# అడిషనల్ డీజీపీని కలిసిన మహిళా షూటర్ ఈషా సింగ్



హైదరాబాద్ (జనంసాక్షి) : నవంబర్ 25: మహిళా షూటర్ ఈషా సింగ్ మంగళవారం నాడు శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్‌ను డిజిపి కార్యాలయంలో కలిశారు. ఇటీవల ఈజిప్ట్ దేశ రాజధాని కైరో లో జరిగిన ప్రపంచ షూటింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడంతో పాటు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మిక్స్, బృందం పోటీలలో మరో రెండు సిల్వర్ మెడల్స్ ని గెలుచుకున్నారు. దాదాపు 70 దేశాల నుండి 700 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో 3 బహుమతులు గెలుచుకున్న ఈషా సింగ్ ని అడిషనల్ డీజీపీ శ్రీ మహేష్ ఎం భగవత్ అభినందించారు.

# నూతన అక్రిడిటేషన్లు ఏవీ?

- రెండేళ్లు పూర్తవుతున్నా ఇవ్వరా?
- ప్రభుత్వానికి టీయూడబ్ల్యూజె ప్రశ్న

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్లు జారీ చేసే విషయంలో ప్రభుత్వం, మీడియా అకాడమీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు అక్రెడిటేషన్‌లకు సంబంధించిన మార్గదర్శకాలు, జీవో జారీ చేయకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. మార్గదర్శకాల రూపకల్పన పేరుతో కమిటీలు వేసుకుంటూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ఈ విధంగా ముందుకు సాగితే మరో రెండు సంవత్సరాలు అయినా కొత్త అక్రెడిటేషన్‌లు జారీ అవుతాయా అనే అనుమానం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన కార్డులను మూడు నెలలకు ఒకసారి గత సంవత్సర కాలంగా పొడిగిస్తూ స్టిక్కర్లు అంటించుకుని తిరగడం జర్నలిస్టుల పరిస్థితి ఏ స్థాయికి చేరిందో స్పష్టమవుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 23 వేల అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయగా, ప్రస్తుతం వాటి సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తోందన్న అనుమానం జర్నలిస్టుల్లో నెలకొన్నదని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పంచేసే ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ ఉండాలని అప్పుడు ఇస్తే ఇప్పుడు వాటిని ఏ విధంగా కోతపెట్టాలనే ఆలోచన చేస్తుండటం వల్లే ఈ ఆలస్యం జరుగుతుందనే చర్చ జర్నలిస్టుల్లో నెలకొందని వారు ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ రానుండటం, ఒకదాని తర్వాత ఒకటి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్డుల జారీ ప్రక్రియపై ఎలాంటి స్పష్టత లేకపోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు.మరో నెల రోజులు గడిస్తే మరో స్టిక్కర్ వేసుకోవాల్సిన దుస్థితి జర్నలిస్టులకు వస్తుందన్నారు. చిన్న పత్రికల జర్నలిస్టులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎంపానెల్మెంట్, అప్‌గ్రేడేషన్‌లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై తక్షణమే సమాచార శాఖ మంత్రి, మీడియా అకాడమీ చైర్మన్, కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పరిష్కార చర్యలు చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కుల రాష్ట్ర నాయకులు

- రాష్ట్ర కమిటీని అభినందించిన మంత్రులు





హైదరాబాద్ (జనంసాక్షి) : ఇటీవల తెలంగాణ రాష్ట్ర పెరిక (పురగిరి క్షత్రియ) కుల రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన యర్రంశెట్టి ముత్తయ్య నాయకత్వంలో మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్డు రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య వారి రాష్ట్ర కమిటి నాయకులకు మంత్రులు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. నానాటికి మారుతున్న పరిస్థితుల్లో వివిధ రంగాల్లో పెరిక కులస్థుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా సహాయం అందించాలని, స్థానిక సంస్థల్లో పెరిక కులస్తులకు సముచిత స్థానం కల్పించాలని, ప్రభుత్వ పరంగా ఇచ్చే నామినేటెడ్ పదవుల్లో పెరిక కులస్తులకు అవకాశాలు కల్పించాలని వారు మంత్రులను విజ్ఞప్తి చేశారు. ఉత్పత్తి, శ్రమలో కీలకపాత్ర పోషించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో స్వయం కృషితో రాణిస్తున్న పెరిక కులస్తులు రాజకీయాల్లో కూడా చురుకుగా ఉన్నారని అలాంటి పెరిక కులస్థుల అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రభుత్వం తరపునుండి, పార్టీ నుండి సహకారం అందిస్తామని మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కోట మల్లికార్జున్, ఆక రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకత మల్లికార్జునరావు, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, అధికార ప్రతినిధి సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు అంకత ఉమామహేశ్వర్ రావు, బుయ్యాని శివకుమార్, శ్రీధర్ల జగదీశ్వర్, గంప నాగరాజు, యర్రంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# రజకులు రాజకీయంగా ఎదగాలి

- చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత పిలుపు



ఆత్మకూర్, నవంబర్ 25 (జనం సాక్షి): ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మ కుంట చెరువు కట్ట వద్ద రజకుల ఆరాధ్య దేవత మండేలయ్య-సీతాదేవి దేవాలయాన్ని గ్రామంలోని కుల పెద్దలు అందరి సహకరాలతో దేవాలయానీ నిర్మించారు. దేవాలయం లోని మంగళవారం రోజు మొదటి పూజ అయిన గణపతి పూజను ను వేద పండితులు అయినా ఉప్పునూతల బ్రహ్మాచారి ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఘనంగా పూజ ను చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత పూజను కుల సంఘ నాయకులతో కలిసి నిర్వహించారు. అనంతరం చిట్యాల శ్వేత మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని ఎక్కడ కూడా ఇలాంటి మడేలయ్య దేవాలయాన్ని నిర్మించలేదని ఇట్టి దేవాలయం చాలా అద్భుతంగా ఉందని ఆమె కొనియాడారు. కేవలం రజకులు వృత్తినే కాకుండా రజకులస్తులంటే బట్టలు ఉతకడమే కాదు రజకులు రాజకీయాలు రాణించి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివిపించి రజకులు అంటే సమాజానికి మార్గదర్శక నిలవాలని పిలుపునిచ్చారు. కుల సంఘాల సమస్య ఉంటే తమ దృష్టికి తెస్తే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ద్వారా సమస్యలు పరిష్కరిస్తానని ఆమె కుల పెద్దలకు తెలిపారు. గ్రామానికి వచ్చిన చిట్యాల శ్వేతను రజకుల సంఘాలు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు రాసమల్ల పోషాలు, కొత్తపెల్లి సారంగం, పరికరాల సారంగం, జల్లారపు రాజన్న,దురిశెట్టి రాంబాబు, శనిగరం వీరన్న, శరబంధం యూత్ నాయకులు దురుశెట్టి శ్రవణ్, దురిశెట్టి రామకృష్ణ , గ్రామ మాజీ సర్పంచ్ సంగీత- మహేందర్, మాజీ ఎంపీటీసీ ఆర్షం వరుణ్ గాంధీ, వర్కింగ్ ప్రెసిడెంట్ నీల రాజు, రజక కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



చిట్యాల, నవంబర్ 25( జనం సాక్షి): మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్స్ లో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల స్వయం సహాయక సంఘాల మహిళలకు జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాలు వడ్డీ రాయితీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలైన మహిళ క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక కార్యక్ర మాలు చేపట్టినట్లు తెలిపారు. మండలంలో మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని వివో సంఘాలకు అప్పగిస్తే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేస్తామని దాని ద్వారా మహిళలకు ఆదాయం సమకూరు తుందని తెలిపారు. నేడు ఆడబిడ్డలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు వస్తున్నాయని అభి నందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును ఆసరాగా చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 58 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, 4 లక్షల 70 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి నూనె తీసే పరిశ్రమ.. అలాగే, పారిశ్రామిక పార్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, డిసిసిబి చైర్మన్ నరసింహారావు, జిల్లా, మండల సమాఖ్యల చైర్మన్లు,కార్యదర్శులు, డిపిఎంలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో ఎన్నికల సందడి

మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 25 (జనం సాక్షి ): మెదక్ జిల్లాలోని 21 మండలాల పరిధిలో మొత్తం 493 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటి పరిధిలో 4,232 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 5,19,009 మంది ఉండగా వారిలో పురుషులు 2,49,925 మంది, మహిళలు 2,89,074 మంది, ట్రాన్స్ జెండర్లు మం ది ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 4,210 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. వ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగనుండగా మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకుగాను 2,430 బ్యాలెట్ బాక్సులను అందుబాటులో ఉంచారు. 12 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. డిసెంబర్ 11వ తేదీన మొదటి విడతలో మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్, హవేలీఘన్పూర్, పాపన్నపేట, శంకరంపేట (ఏ ) మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 14వ తేదీన రెండో విడతలో తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని తూప్రాన్, మనోహరాబాద్, చేగుంట, నార్సింగి, మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రామయంపేట, నిజాంపేట, శంకరంపేట (ఆర్), మెదక్ మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 17వ తేదీన మూడో విడతలో నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని నర్సాపూర్, శివంపేట, చిలిపిచేడ్, కౌడిపల్లి, కొల్చారం, వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో గ్రామపంచాయతీ పాలకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# మహిళలను అర్థికంగా బలోపేతమే లక్ష్యం

## పెగడపల్లిలో వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన మంత్రి

జగిత్యాల, నవంబర్25 (జనంసాక్షి) : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని మహిళా సంఘ సభ్యులకు రూ.2కోట్ల 19 లక్షల 95 వేల 800 వడ్డీ లేని రుణాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు గాను వారికి ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. దీనికి తోడు వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు కూడా అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూధన్ గౌడ్, డీఆర్డీవో రఘువరన్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, తహసీల్దార్ ఆనంద కుమార్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఆర్ఐ శ్రీనివాస్, ఏపీఎంలు రవివర్మ, రమాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులున్నారు.

ఐబీఎస్‌ఏ ఐక్యత

# విశ్వ సంస్కరణలకు కొత్త ఊపు



ప్రపంచ రాజకీయాల్లో దక్షిణాఫ్రికా జోహానెస్‌బర్గ్ సమ్మిట్ ఒక కొత్త మలుపని చెప్పాలి. ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధినేతలు కలిసి ఐబీఎస్‌ఏ (ఇండియా – బ్రెజిల్–సౌత్ ఆఫ్రికా) సదస్సు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిస్ ఇనాసియో లూలా డా సిల్వా పాల్గొన్నారు. ఈ సమ్మిట్ గ్లోబల్ సౌత్ దేశాల ఐక్యతకు చిహ్నంగా మారింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు అత్యవసర మని మోదీ స్పష్టం చేశారు. ఇది ఐచ్ఛికం కాదు. ఇది అవశ్యకత అని ఆయన ఒత్తిడి చేశారు. ప్రపంచంలో విభజనలు, అడ్డుగోడలు పెరుగుతున్నా యి. అలాం టి సమయంలో ఐబీఎస్‌ఏ ఐక్యత మానవతా విలువలను ప్రదర్శిస్తుంది. ఈ మూడు దేశాల మధ్య సహకారం మరింత బలపడాలని మోదీ పిలుపునిచ్చారు. జాతీయ భద్రతా సలహాదారుల సమ్మిట్‌ను నిర్వహించాలని ప్రతిపాదించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ద్వంద్వ ప్రమాణాలు లేవని ఆయన తీవ్రంగా విమర్శి ంచారు. ఈ సమ్మిట్ గ్లోబల్ గవర్నెన్స్‌లో మార్పులకు మార్గం సుగమం చేస్తుంది.

ఈ సమ్మిట్‌లో టెక్నాలజీ పాత్రపై చర్చ ఆకర్షణీయంగా ఉంది. మానవ కేంద్రిత అభివృద్ధిలో టెక్నాలజీ కీలకమని మోదీ చెప్పారు. భారతదేశంలోని యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్), కోవిన్ వంటి ఆరోగ్య ప్లాట్‌ఫారమ్‌లు ఉదాహరణలుగా పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ, మహిళల సాధికారతలో టెక్నాలజీ కార్యక్రమాలు పంచుకోవాలని ఆయన సూచించారు. 'ఐబీఎస్‌ఏ డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్' ఏర్పాటుకు పిలుపునిచ్చారు. ఇది మూడు దేశాల్లోని 40కి పైగా దేశాలకు విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, సోలార్ ఎనర్జీ వంటి కార్యక్రమాలకు నిధులు అందిస్తుంది. ఐబీఎస్‌ఏ ఇప్పటికే ఈ రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించింది. ఉదాహరణకు, ఐబీఎస్‌ఏ ఫండ్ ద్వారా 2023 నుండి 2025 వరకు 15 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాయి. ఇవి వాతావరణ మార్పులు, పంటల దిగుబడి, తృణధాన్యాలు, ప్రకృతి వ్యవసాయం వంటి రంగాల్లో ఉపయోగపడ్డాయి. విపత్తు నిర్వహణ, గ్రీన్ ఎనర్జీ, సంప్రదాయ ఔషధాలు, ఆరోగ్య భద్రతలో మరిన్ని అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. ప్రత్యేక నిధి ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. ఈ చర్చలు గ్లోబల్ సౌత్‌కు మార్గదర్శకాలుగా మారతాయి.

జీ–20 (గ్రూప్ ఆఫ్ ట్వంటీ) సందర్భంగా మోదీ–రమఫోసా సమావేశం మరింత ప్రాముఖ్యత పొందింది. వ్యాపారం, వాణిజ్యం, మైనింగ్, అరుదైన ఖనిజాలు, కృత్రిమ మేధస్సు, ఆహార భద్రతపై విస్తృత చర్చ జరిగింది. భారత్–దక్షిణాఫ్రికా సంబంధాల పురోగతిని సమీక్షించారు. జీ–20 సారథ్యంలో దక్షిణాఫ్రికాకు మోదీ అభినందనలు తెలిపారు. రమఫోసా మాటల్లో, భారత్ ఆతిథ్యాన్ని చూసి నేర్చుకు న్నామని చెప్పారు. ఆయన మిట్లు ఈ సమావేశంలో నవ్వులు పూయించాయి. ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. దక్షిణాఫ్రికా జీ–20 సారథ్యానికి భారత మద్దతుకు రమఫోసా కృతజ్ఞతలు చెప్పారు. ఈ బైలాటరల్ డైలాగ్‌లు ఐబీఎస్‌ఏని మరింత బలపరుస్తాయి.

మోదీ ఆదివారం కెనడా ప్రధాని, జపాన్ ప్రధాని, ఇటలీ ప్రధాని, జమైకా, నెదర్లా ండ్స్ అధినేతలతో సమావేశాలు జరిగాయి. వ్యాపారం, పెట్టుబడులు, కీలక రంగాల్లో సహకారంపై చర్చించారు. ఐఎమ్‌ఎఫ్ (ఇంటర్నేషనల్ మనీటరీ ఫండ్) ఎమ్డీ (మేనేజింగ్ డైరెక్టర్) క్రిస్టలీనా జార్జివాతో కూడా భేటీ అయ్యారు. ఈ సమావేశాలు ఐబీఎస్‌ఏని గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌గా మార్చాయి.

భారత మీడియాలో ఈ సమ్మిట్ కు స్వాగతం పలికాయి. టైమ్స్ ఆఫ్ ఇండియా, ఎకనామిక్ టైమ్స్‌లో మోదీ ప్రతిపాదనలు ప్రశంసలు అందుకున్నాయి. యూఎన్ ఎస్సీ (యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్) సంస్కరణలు అత్యవసరమని మోదీ చెప్పిన మాటలు హైలైట్ అయ్యాయి. టెక్నాలజీ అలయన్స్, ఉగ్రవాద వ్యతిరేక ఐక్యతపై ఫోకస్ చేశాయి. దక్షిణాఫ్రికా మీడియాలో మోదీకి ప్రశంసల వర్షం కురిసింది. ఐఓఎల్ న్యూస్, గల్లీ న్యూస్‌లో ఆయన ఆతిథ్యం, సహకార ఆలోచనలు పాజిటివ్‌గా చిత్రీకరించబడ్డాయి. సోషల్ మీడియాలో సౌత్ ఆఫ్రికన్లు మోదీని "ఇంప్రెస్" అని పోస్ట్ చేశారు. బ్రెజిల్ మీడియా, జీ న్యూస్‌లో లూలా–మోదీ సమావేశం ప్రశంసించబడింది. అంతర్జాతీయంగా, బ్లూంబర్గ్, చాతమ్ హౌస్‌లో ఐబీఎస్‌ఏని గ్లోబల్ సౌత్ ఐక్యతగా చూశారు. బీఆర్ఐసీఎస్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) విస్తరణతో పోల్చి, ఐబీఎస్‌ఏని మరింత డెమాక్రటిక్‌గా అభివర్ణించారు. యూట్యూబ్ చానెళ్ళు, డబ్ల్యూఐఓఎన్, జీ న్యూస్‌లో మోదీ మాటలు వైరల్ అయ్యాయి. ఈ ప్రతిస్పందనలు సమ్మిట్ ప్రభావాన్ని చూపిస్తాయి. అయితే, కొన్ని మీడియా సంస్థలు విమర్శలు కూడా చేశాయి. బెల్ఫర్ సెంటర్‌లో దక్షిణాఫ్రికా ప్రభావం పెరగడం పట్ల ఆందోళన వ్యక్తమైంది. జీ–20లో యూఎస్ (యునైటెడ్ స్టేట్స్) ఆపోజిషన్‌తో సమ్మిట్ బలహీనపడిందని చాతమ్ హౌస్ వ్యాఖ్యానించింది. ఈ విమర్శలు గ్లోబల్ కాంపిటీషన్‌ను హైలైట్ చేస్తాయి.

**ఈ సమ్మిట్‌కు అమెరికా నుండి**

మిశ్రమ స్పందన వచ్చింది. డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా తిరిగి రెండో సారి వచ్చిన తర్వాత, యూఎస్ టారిఫ్ పాలసీలు ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాను దగ్గర చేశాయి. బ్లూంబర్గ్ ప్రకారం, ట్రంప్ ఆటాక్స్ ఐబీఎస్‌ఏని ఎకనామిక్ ఇంటిగ్రేషన్ వైపు మళ్ళించాయి. ట్రంప్ యూఎన్‌ఎస్సీ సంస్కరణలపై స్పష్టమైన అభ్యంతరాలు చెప్పలేదు. కానీ, అతని పాలసీలు గ్లోబల్ సౌత్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. జీ–20 జోహానెస్‌బర్గ్ సమ్మిట్‌ను యూఎస్ బాయ్‌కాట్ చేసింది. ఈ చర్య ఆఫ్రికా ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. యూట్యూబ్ వీడియోల్లో బీఆర్ ఐసీఎస్ మెంబర్ విజయ్ సర్దానా ట్రంప్‌ను విమర్శించారు. యూఎస్ బాయ్ కాట్‌ను "అరొగెన్స్" అని వ్యాఖ్యానించారు. అయితే, యూఎస్ యూఎన్‌ఎస్సీ రిఫార్మ్స్‌కు తన మద్దతు ఇస్తోంది. యూఎస్ మిషన్ ప్రకారం, ఆఫ్రికాకు రెండు పర్మనెంట్ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇందుకు 54 ఆఫ్రికన్ దేశాలు మద్దతు ఇస్తున్నాయి. బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్‌లో యూఎస్, చైనా, రష్యా గ్లోబల్ సౌత్‌కు పోటీ పడుతున్నాయని చెప్పారు. విల్సన్ సెంటర్‌లో యూఎస్ ప్రతిపాదన లు వీటో పవర్ లేకుండా ఉన్నాయని విమర్శించారు. ఇది అసమానత్వాన్ని కొనసాగిస్తుందనే అభిప్రాయం వెల్లడైంది. ట్రంప్ హాయాంలో యూఎస్ మల్టీలా టరలిజంను వదులుకుంటోంది. ఐబీఎస్‌ఏ సమ్మిట్‌లో ఉగ్రవాద వ్యతిరేక ఐక్యత కు యూఎస్ మద్దతు ఇవ్వకపోవచ్చు. ఎందుకంటే, ట్రంప్ టెర్రర్ పాలసీలు ద్వంద్వ వైఖరిని కలిగి ఉన్నాయి. ఇండియాపై టారిఫ్‌లు, దక్షిణాఫ్రికా మైనింగ్ పై రిబ్యూక్‌లు ఐబీఎస్‌ఏని మరింత బలపరుస్తున్నాయి. ఈ అభిప్రాయాలు సమ్మిట్‌ను విమర్శనాత్మకంగా చూస్తున్నాయి. యూఎస్ గ్లోబల్ ఆర్డర్‌ను మార్చాల ంటే ఐబీఎస్‌ఏ వంటి ఫోరమ్‌లు అవసరమని అంగీకరిస్తున్నట్లు కనిపిస్తుంది.

ఐబీఎస్‌ఏ సమ్మిట్ గ్లోబల్ చాలెంజెస్‌కు సమాధానాలు సూచిస్తుంది. వాతావరణ మార్పులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంచి అడుగు. సీఓపీ28 (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ 28)లో ట్రిపుల్ అడాప్టేషన్ ఫైనాన్స్ కమిట్‌మె ంట్‌లా ఇది ప్రభావవంతమవుతుంది. డిజిటల్ అలయన్స్ భారత యూపీఐ వంటి మోడల్స్‌ను బ్రెజిల్, దక్షిణాఫ్రికాకు విస్తరిస్తుంది. 2025 నాటికి 40 దేశాల్లో 20 మిలియన్ల మందికి ప్రయోజనం చేకూరుతుందని అంచనా. ఉగ్రవాదంపై ద్వంద్వాలు లేకుండా ఐక్యత అవసరం. మధ్యప్రాచ్య, ఆఫ్రికాలో టెర్రర్ దాడులు 2024లో 30 శాతానికి పెరిగాయి. ఐబీఎస్‌ఏ ఈ విషయంలో లీడ్ చేయాలి. యూఎన్‌ఎస్సీ సంస్కరణలు ఆలస్యమవుతుంటే, గ్లోబల్ పీస్ ప్రభావితమవు తుంది. 193 యూఎన్ (యునైటెడ్ నేషన్స్) మెంబర్ దేశాల్లో 54 ఆఫ్రికన్ దేశాలు రిఫార్మ్స్‌కు తమ మద్దతును తెలిపాయి. ఇండియా, బ్రెజిల్ స్థిరపడిన సీట్లకు క్లెయిమ్ చేస్తున్నాయి. ఈ సమ్మిట్ జీ–20 ట్రెండ్‌ను కొనసాగిస్తుంది. భారత జీ–20 సారథ్యంలో ఆఫ్రికా యూనియన్‌ను చేర్చడం ఒక మంచి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. దక్షిణాఫ్రికా జీ–20లో డెవలపింగ్ ఎకనామీస్ ప్రయారిటీలు ముందుకు తీసుకువచ్చింది. డిసాస్టర్ రెసిలియెన్స్, డెబ్ట్ సస్టైనబిలిటీ, క్రిటికల్ మినరల్స్‌పై ఫోకస్ జరిగింది.


విమర్శనాత్మకంగా చూస్తే, ఐబీఎస్‌ఏ ప్రభావం ఇంకా పరిమితమనే చెప్పాలి. బీఆర్ఐసీఎస్ విస్తరణతో (2023లో 6 కొత్త మెంబర్లు) ఐబీఎస్‌ఏ షాడోలో పడవచ్చు. ట్రిపార్టైట్ ఫండ్ 2004లో 1 మిలియన్ డాలర్లతో మొదలైంది. కానీ, 2025 నాటికి 50 మిలియన్‌కు తగ్గింది. ఇది ఫైనాన్సింగ్ లోపాలను ఎత్తి చూపిస్తుంది. ఇంకా టెక్నాలజీ అలయన్స్ రూల్స్ క్లియర్ కావాలి. డేటా ప్రైవసీ, సైబర్ థ్రెట్స్‌పై గ్లోబల్ స్టాండర్డ్స్ అవసరం. యూఎస్ బాయ్‌కాట్‌తో జీ–20 ఫ్రాగ్మెంటేషన్ పెరిగింది. ట్రంప్ పాలసీలు డెవలపింగ్ వరల్డ్‌ను ఒంటరిని (ఐసోలేట్) చేయాలని చూస్తున్నాయి. ఇది మల్టీలాటరలిజానికి గెలవడం కష్టతరం చేస్తుంది. ఐబీఎస్‌ఏ ఈ చాలెంజ్‌లను అధిగమించాలి. మూడు దేశాల్లో జీడీపీ (గ్రాస్ డొమెస్టిక్ ప్రాడక్ట్) మొత్తం 2025లో 10 ట్రిలియన్ డాలర్లు. ఇది ఈయూ (యూరోపియన్ యూనియన్)తో పోటీ పడుతుంది. కానీ, ట్రేడ్ వాల్యూమ్ ఇంకా తక్కువ. 2024లో ఐబీఎస్‌ఏ ట్రేడ్ 100 బిలియన్ డాలర్లకు చేరలేదు. ఈ లోపాలను వీలున్నంత వరకు భవిష్యత్తులో సరిదిద్దాలి. ట్రంప్ టారిఫ్‌లు (ఇండియా మీద 25 శాతం) ఐబీఎస్‌ఏని ఆటోమేటిక్‌గా దగ్గర చేస్తున్నాయి. ఇది పాజిటివ్ ట్విస్ట్‌గా మనం చెప్పుకోవాలి. గ్లోబల్ సౌత్‌లో ఇలాంటి ఫోరమ్‌లు పెరగాల్సి ఉంది.

ఐబీఎస్‌ఏ సమ్మిట్ ఆశాదాయకంగా జరిగింది. యూఎన్‌ఎస్సీ రిఫార్మ్స్, టెక్నాలజీ, క్లైమేట్ సహకారాలు భవిష్యత్తుకు ఒక నూతన ఆకృతిని ఇస్తాయి. మొత్తానికి మీడియా ప్రతిస్పందనలు ఐక్యతను హైలైట్ చేశాయి. యూఎస్ అభ్యంతరాలు ఉన్నప్పటికీ, ట్రంప్ పాలసీలు ఐబీఎస్‌ఏని మరింత బలపరుస్తున్నాయి. గ్లోబల్ గవర్నెన్స్ లో మరి కొన్ని మార్పుల అవసరం ఉంది. ఐబీఎస్‌ఏ ఈ మార్పుకు ముందడుగు పడినట్టే. ఈ ఐక్యత ముందు, ముందు ప్రపంచాన్ని మార్చ గలదు.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# 21వ శతాబ్దంలో ఇంటర్నెట్ విప్లవం



ప్రపంచీకరణ అనే ప్రక్రియ 20వ శతాబ్దం చివర్లోనే పునరుద్ధరించబడినా, దాని ఆధునిక రూపం ప్రధానంగా 1980 దశకంలో ప్రారంభమైందని అంతర్జాతీయ ఆర్థిక పండితులు అంగీకరిస్తారు. ముఖ్యంగా 1980లో అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలు మార్కెట్ స్వేచ్ఛీకరణను ఆదర్శం గా తీసుకుని నియో లిబరల్ విధానాలను అమలు చేయడం ద్వారా పెట్టుబడిదారీ విధానాలకు ఒక కొత్త ప్రాణం పోశాయి. దీనికి తరువాత 1991లో సోవియట్ యూనియ న్ విభజన, శీతయుద్ధ ముగింపు, అలాగే భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను స్వేచ్ఛీకరించడం ప్రపంచీకరణకు భారీ గమనాన్ని ఇచ్చా యి. 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూటీవో) ఏర్పడటం, 2001లో చైనా డబ్ల్యూటీవోలో చేరటం, 2000–2010 మధ్య ఇంటర్నెట్ విప్లవం వేగంగా విస్తరించడం ఇవన్నీ కలిసి ప్రపంచీకరణను శిఖర స్థాయికి తీసుకెళ్లాయి. 21వ శతాబ్దం ప్రారంభానికల్లా ప్రపంచంలో ని దాదాపు 80 శాతం ఆర్థిక వ్యవస్థలు పరస్పరం శక్తివంతమైన మార్కెట్ సంబంధాలను ఏర్పరుచుకున్నాయి. ఈ ప్రక్రియలో పెట్టుబడిదారీ వ్యవస్థకు అప్రతిహతమైన శక్తి లభించింది. 1990 నాటికి ప్రపంచంలోని అగ్ర 100 ఆర్థిక వ్యవస్థలలో 55 దేశాలు, 45 బహుళజాతి సంస్థలుగా ఉండగా, 2020 నాటికి అదే లెక్కల్లో 70 బహుళజాతి సంస్థలు ఉండటం పెట్టుబడి శక్తి ఎంతగా పెరిగిందో సూచిస్తుంది. 1980–1990 మధ్య ప్రారంభమైన ప్రపంచీ కరణ మొదటి దశలో అంతర్జాతీయ వాణిజ్యం విస్తరించగా, 1991–2005 మధ్య రెండో దశలో సమాచార సాంకేతిక త, ఆర్థిక మార్కెట్లు, బ్యాంకింగ్ వ్యవస్థలు ప్రపంచవ్యాప్తంగా అనుసంధానమయ్యాయి. 2008 ప్రపంచ ఆర్థిక మాంద్యం తర్వాత కూడా బహుళజాతి సంస్థల ప్రభావం తగ్గకుండా మరింత పెరిగి, 2020 నాటికి అమెజాన్, గూగుల్, ఆపిల్ వంటి కంపెనీల మార్కెట్ విలువ అనేక దేశాల జీడీపీని మించిపోయింది. ఈ పరిస్థితులు పెట్టుబడిదారీ విధానం ప్రపంచ మార్కెట్ నిర్మాణాన్ని 60–70 శాతం వరకు నియంత్రిస్తున్నాయనే వాస్తవాన్ని ప్రతిబింబిస్తాయి.

ప్రపంచీకరణ ప్రభావంతో స్థానిక పద్ధతుల్లో నడుస్తున్న పరిశ్రమలు అంతర్జాతీయ పోటీ ఒత్తిడిని తట్టుకోలేక బలహీనపడ్డాయి. ముఖ్యంగా 1991 తర్వాత భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు విదేశీ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం ద్వారా తమ మార్కెట్లను బహిరంగం చేయగా, బహుళజాతి కంపెనీలు తక్కువ ఖర్చుతో ముడి సరుకు, చౌక కార్మిక శక్తి పొందేందుకు ఈ దేశాలను ప్రధాన కేంద్రాలుగా చేసుకున్నాయి. ఉత్పత్తుల ధర తగ్గినా, స్థానిక ఉత్పత్తుల మార్కెట్ క్షీణించడంతో చిన్న వ్యాపారులు, రైతులు, కార్మికులు పెద్దఎత్తున ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతర్జాతీయ నివేదికల ప్రకారం ప్రపంచీకరణ ప్రభావం ప్రపంచపు సామాన్య ప్రజలలో సుమారు 40–50 శాతం మందిలో ఆర్థిక ఒత్తిడి, జీవన వ్యయాల పెరుగుదల, ఉద్యో గ భద్రత తగ్గుదల వంటి ప్రతికూల మార్పులను తెచ్చిందని స్పష్టమవుతోంది.

పర్యావరణంపై ప్రపంచీకరణ ప్రభావం కూడా సంవత్సరాల వారీగా తీవ్రమవుతూ వచ్చింది. 1980 నుంచి 2020 వర కు ప్రపంచ కార్బన్ ఉద్గారాల పెరుగుదల సుమారు 30 శాతం నమోదైంది. 1997లో కియోటో ఒప్పందం, 2015లో పారిస్ ఒప్పందం వంటి అంతర్జాతీయ చర్చలు జరిగినా, బహుళజాతి సంస్థల లాభ దోరణి, పరిశ్రమల విస్తరణ, చైనా , భారత్ వంటి దేశాల్లో భారీ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు పర్యావరణ నష్టాన్ని ఆపలేకపోయాయి. ప్రపంచీకరణతో సహజ వనరుల వినియోగం 1980తో పోలిస్తే మూడు రెట్లు పెరిగింది. అడవుల నరికివేత, గ్రీన్‌హౌస్ వాయువుల పెరుగుదల, సముద్ర కాలుష్యం, కఠిన వాతావరణ మార్పులు తీవ్రమయ్యాయి.

జాతీయ రాజకీయ వ్యవస్థలు కూడా ఈ కాలంలో పూర్తిగా మారిపోయాయి. 2000 తర్వాత బహుళజాతి సంస్థలు ప్రపంచ ప్రభుత్వాలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే స్థాయికి ఎదిగాయి. ఎన్నికల ఖర్చులు పెరగడం, రాజకీయ ప్రకటనలపై అంతర్జాతీయ పెట్టుబడిదారుల ప్రభావం పెరగడం, డబ్ల్యూటీవో ప్రపంచ బ్యాంక్ విధానాలు ప్రభుత్వాలు కఠినంగా అనుసరించాల్సిన బాధ్యతలో ఉండ డం వంటి మార్పులు దేశాల స్వతంత్రతను బలహీనపరి చాయి. 1980లలో శక్తివంతమైన దేశాలు అంతర్జాతీయ విధానాలను నిర్ణయించగా, 2020 నాటికి ఆ పాత్రను బహుళజాతి కంపెనీలు సగం మేరకు స్వాధీనం చేసుకు న్నాయి. దాంతో పెట్టుబడిదారీ విధానం రాజకీయ వ్యవస్థ లను కూడా ప్రభావితం చేస్తూ ప్రపంచ శక్తి సమీకరణలను పూర్తిగా మార్చేసింది.

మొత్తంగా చూస్తే ప్రపంచీకరణ 1980 నుంచి ప్రారంభమై 1991 తర్వాత వేగం పెంచుకుని, 2000 తర్వాత అత్యున్నత స్థాయికి చేరి ప్రపంచంలోని 70–80 శాతం దేశాలను ఒకే మార్కెట్ గా అనుసంధానించింది. అయితే లాభపడుతున్న వారు కేవలం 10–15 శాతం ధనవంతు లు, నష్టపోతున్న వారు సుమారు 50 శాతం సామాన్య ప్రజలు, అధిక ఒత్తిడికి గురవుతున్న వారు మధ్యతరగతి వ్యాపారులు, రైతులు, కార్మికులు. పర్యావరణం నష్టపోయిన శాతం కూడా అదే స్థాయిలో ఉంది. ఈ నేపథ్యంలో ప్రపంచీకరణ పెట్టుబడిదారీ వ్యవస్థను శక్తివంతం చేసిన ప్రధాన కారకం అన్నది స్పష్టంగా అర్థమవుతుంది.

ప్రపంచీకరణను పూర్తిగా నిరాకరించలేము కానీ అది 21వ శతాబ్దపు మానవతా భవిష్యత్తుకు ఉపయోగపడాలంటే అంతర్జాతీయ వాణిజ్యం మానవ సంక్షేమం, పర్యావరణ రక్షణ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువల ఆధారంగా పునర్నిర్మించబడాల్సిన అవసరం ఉంది. అప్పుడే ప్రపంచీకరణ నిజమైన అర్థంలో ప్రపంచ సంక్షేమాన్ని అందిస్తుంది. ఇక ప్రపంచీకరణ భవిష్యత్తును పరిశీలించిన ప్పుడు ఒక విషయం మరింత స్పష్టమవుతుంది. మానవ సమాజ నిర్మాణం డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వైపు దూసుకుపో తుండగా సంప్రదాయ మార్కెట్లు క్రమంగా అప్రాధాన్యంగా మారుతున్నాయి. ఈ పరిణామం కొత్త అవకాశాలను సృష్టించినప్పటికీ అదేకాలంలో పాత జీవన విధానాలను పక్కన పెట్టే ఒక సైలెంట్ రివల్యూషన్‌లా పనిచేస్తోంది. ధనవంతుల చేతిలో ఉన్న సాంకేతిక ఆధిపత్యం అధికమవు తుండటంతో ప్రపంచ ఆర్థిక అసమానతలు మరింత విస్తరిస్తున్నాయి. ఒకప్పుడు దేశాలు నిర్ణయాలు తీసుకునే శక్తిగా ఉండగా ఇప్పుడు ఆ శక్తి మెల్లగా డేటా నియంత్రణ కలిగిన ప్రైవేట్ సంస్థల వైపు జారుతోంది. ప్రపంచీకరణ ప్రభావం పెరుగుతున్న కొద్దీ సామాన్య మానవుడు తన శ్రమకు తగిన విలువ కోల్పోతున్న భావన బలపడుతోంది. ఈ నేపథ్యంలో మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక సమానత్వం వంటి విలువలను రక్షించడం ప్రపంచ సమాజానికి ఒక ముఖ్యమైన పరీక్షగా నిలుస్తోంది. ప్రగతి పేరిట జరిగిన ఈ మార్పులు మానవ సంక్షేమానికి అనుగుణంగా మలచబడితేనే ప్రపంచీకరణ నిజమైన అర్థాన్ని పొందుతుంది. లేకపోతే ఇది కొద్దిమందికి మాత్రమే ప్రయోజనం చేకూర్చే ఆర్థిక నమూనాగా మిగిలిపోతుంది. అందువల్ల రానున్న దశాబ్దాలు ప్రపంచీకరణను మానవతా దిశగా మళ్లించడం కోసం అత్యంత కీలక సమయాలుగా భావించవచ్చు.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# నూతన సంస్కృతిని నిర్మించిన నక్సలైట్లు

ఎక్కడికి వెళితే అక్కడ నక్సలైట్లతో కుల మతాల కతీతమైన సంస్కృతి అనుబంధాలు వెల్లి విరిసాయి. అన్నలు అక్కలు అనే పదాలు బాగా పాపులర్ అయ్యాయి. అనిన అక్క అనే పిలుపులు మనుషుల మధ్య కుల మత అంతరాలు తొలగించాయి. కామ్రేడ్ అనే పదం కన్నా అన్నా అక్కా అనే పదాలు ఎంతో తీయనైనవి. ఆత్మీయమైనవి. ఆ ఆత్మీయ తలో అందరూ తడిసినముద్దయి పోవాల్సిందే. కుల మత ప్రసక్తి లేని, కట్న కానుకల ప్రసక్తి లేని వేల పెళ్లిల్లు జరిగాయి. ఏ ఖర్చు లేని స్టేజీ మ్యారేజీలు జరిగాయి.

మంచి విత్తనాలు తెచ్చి పంట దిగుమతి పెంచారు. మందుల కిట్ తో ఎప్పటికప్పుడు వైద్యం అందించారు. కొన్ని చోట్ల ఇద్దరు ముగ్గురిని పెండ్లి చేసి కొని భర్త రికామీగా వారిని పీడిస్తుంటే వారికి దండన విధించడంతో తండోప తండాలుగా మహిళలు అన్నలను అక్కలను ఆదరించారు. ఆరోగ్య సూత్రాలు చెప్పారు. మంచి వంటలు నేర్పారు. ; వారి ఆట పాటల్లో పాల్గొన్నారు. నెల సరి ముట్టు పట్లవుండే మూఢ విశ్వాసాలను తొలగించారు. ముట్టు అయినపుడు ఇంట్లో రాకుండా బయట వుంచడం వల్ల ఆరోగ్యం ఎలా దెబ్బ దింటుందో చెప్పారు. ముట్టు గుడ్డలను ఎంత పరిశుభ్రంగా వుంచుకోవాలో చెప్పారు. వ్యాపారుల మోసాలను అరికట్టారు. తూకంలో తేడాలను అరికట్టారు. మంచి ధర ఇప్పించారు. అలా జీవితంలో భాగమై పోయిన అన్నలను అక్కలను ప్రాణాలకు తెగించి కాపాడుకున్నారు. ఆది వాసులకు ప్రభుత్వమంటే తెలియదు. వారంతా పీడించే వారే. వారికి ప్రభుత్వం అంటే అన్నలు అక్కలు , దళాలు మాత్రమే! ఎక్కడో పుట్టి తమ బాగు కోసం వచ్చిన అన్నలను అక్కలను కడుపు లో దాచుకున్నారు. తమకున్న దాంట్లో ఇంత పెట్టారు. బీడీ ఆకు తెంపే కూలీలు, వెదురు నరికే కూలీలు పెంచే ఉద్యమాలు చేసి వారి జీవన ప్రమాణాలు చైతన్యం పెంచారు. అడవుల్లోకి వెల్లి ఆదివాసుల భాష సంస్కృతి నేర్చుకొని సాహు, మల్లోజుల వేణుగోపాల్ కథలు వవలలు వ్యాసాలు రాసారు।ఆ ఉద్యమ క్రమాన్ని చిత్రిస్తూ బి ఎస్ రాములు అడవిలో వెన్నెల1, అడవిలో వెన్నెల –2 తదితర కథలు రాసారు. . మల్లోజుల వేణు అడవులో అన్నలు( సరిహద్దు), రాగో నవలలు రాసారు. రాగో నవల కేంద్రంగా చాలా చర్చ జరిగింది.

### మావోయిస్టు పార్టీ ఏర్పాటు

కాల క్రమంలో ఉత్తరాదిలో ఎదిగి వస్తున్న విప్లవ పార్టీల తో కలిసి తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఒరిస్సా బస్తర్, యంపి బీ యుపి , బిహార్, జారండ్, బెంగాల్ , నేపాల్ సరిహద్దుల దాకా కారిడార్ నిర్మించాలనుకున్నారు. అందులో భాగంగా అనేక చర్చల అనంతరం పీపపుల్స్ వార్, యంసిసి , పార్టీ యునిటీ సెంటర్ పార్టీలు కలిసి 2004 లో మావోయిస్టు పార్టీగా మారాయి. అలా బెంగాల్ లో టాటా నానో కార్ల కోసం లాక్కున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెంగాల్ లో మల్లోజుల కోటేశ్వరరావు ఉద్యమాలు నడిపాడు. ఆ ఉద్యమాలకు మద్దతు ఇచ్చి మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక కిషన్ జీని( మల్లోజుల కోటేశ్వర రావు ను హత్య చేసింది.

### దండకారణ్యం

దేశమంతటా కేంద్రం, బిజేపీ ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాలు కొనసాగించాయి. దండకారణ్యం గెరిల్లా జోన్గా, విముక్త ప్రాంతంగా మార్చుకోవాలనుకున్నారు. అలా అబూజ్ మడ్, బస్తర్ , కర్రి గుట్టలువిముక్త ప్రాంతంగా పరిపాలించడాన్ని జనతన సర్కార్ అనే వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నారు. 16 వేల సైన్యం తయారైంది. క్రమంగా తగ్గి, చంపబడి, వందలకు కుదించుక పోయింది.

పార్టీలో అంతర్మదనంలో 1977 లో సాయుధ పోరాట విరమణ చేసి 1984 దాకా



అన్ని రంగాల్లో ఉద్యమాలు చేసినట్టు తిరిగి ప్రారంభించాలి అనే అవగాహనతో లొంగిపోవడం మొదలైంది. లొంగి పోవడానికి సంప్రదిస్తే మంతిదని నమ్మించి హింసించి చంపి ఎన్ కౌంటర్ కథనాలు అల్లారు. ప్రభుత్వ యంత్రాంగం పార్టీ నాయకుల మధ్య విభేదాలని తీవ్రంగా ప్రచారం చేసింది.

1981 ఎప్రిల్ 20 న ఇంద్ర వెల్లిలో వేలాది ఆదివాసులు సభ పెట్టుకున్నారు. దానిపై టంగుటూరు అంజయ్య ప్రభుత్వం కాల్పులు జరిపి13 మందిని (అనదుకారికంగా 60 మంది అని లెక్క) చంపారు. ఆ తరువాత సాత్నాల పోరాటం సాగింది. అదే కాలం లో సింగరేణి బెగ్గనుల్లో సికాస నాయకత్వంలో పెద్ద ఎత్తునసమ్మె 60 రోజుల ప్నా జరిగింది. వందల రైల్లు బొగ్గు విద్యుత్ అందక రద్దయ్యాయి.

### వెంట వెంట ఉద్యమ సాహిత్యం

సికాస ఉద్యమాలపై బొగ్గు పొరల్లో కథల సంపుటి 1983లో వెలువడింది. అడవిలో ఉద్యమాల గురించి 1984 లో అడవిలో వెన్నెల కథల సంపటి వెలువడింది. ఈ రెండు పుస్తకాలను బి ఎస్ రాములు కరీం నగర్ బుక్ ట్రస్టు పేరిట ప్రచురించారు. ఇతర మిత్రుల సహకారం ఎంతో వుంది.


### అఖిల భారత పర్యటనలో...

1985లో వరవరరావు గదిదర్ బిఎస్ రాములు సంజీవ్ తదితరులు కలిసి పలు సంస్థల తరఫున అఖిల భారత పర్యటన చేసారు. ఆ పర్యటనలో కలిగిన అనుభ వాలను, అడవిలో వెన్నెల ఫేరిట బిఎస్ రాములు సొంత కథల సంపుటి వెలువరిం చారు. అందులో 2011 లో 100 పేజీల ముందుమాటతో ఉద్యమాన్ని సమీక్షించారు. అఖిల భారత పర్యటన అనుభవాలను అనేక నక్సలైట్ పార్టీల అవగాహ నలను , చర్చలను పొందు పరిచారు. అధికారంలోకి రావడానికి గాని, పిరజలకు సేవ చేయడానికు గాని సాయుధ పోరాటాలు అక్కర లేదని భావించారు.

### సాయుధ పోరాటాలు అక్కర తీరింది

అలా సాయుధ పోరాటాలే అవసరమనుకుంటే సముద్ర తీరం వెంట ఉద్యమాలు నిర్మించాల్సి లుండిందని; అభిప్రాయ పడ్డారు. 1948 తెలంగా ఉద్య కాలంలో స్టాలిన్ ను కలిసి నపుడు మరో దేశం సరిహద్దులు గాని సముద్ర తీర ప్రాంతం గాని లేని బలమైన భారత ప్రభుత్వ మద్య భాగంలో ఉద్యమం ఎలా? ఏ రక్షణ లేదు. ఏ దేశమైనా సహకరించడానికి సముద్ర తీరం లేదు. వంటనే పోరాటం విరమించండి. లేకపోతే వేలాది మంది చచ్చి పాతారు అని హెచ్చరించి పంపారు. అపుడే పనికి రాని వ్యూహంలో కొండపలిలి సీతారామయ్య దండకారణ్యం పేరిట ఇరికించారు. మిలటరీ పరంగా చాలా పెద్ద పొరపాటు. సిద్దాంత పరంగా చూస్తే వేలాది మంది ఉద్యమ కారుల చావులకు చారు మజుందార్, కొండపల్లి సీతారామయ్య గారల అవగాహన లేని వ్యూహం ఎత్తుగడలే కారణం. బస్తర్ లో కాకతీయ చక్రవర్తి పిరతాప రుద్రుడి వారసులు ఆయన పట్టు బడిడాక బస్తర్ వెలిలి పరిపాలించారని ఆ రాజుల గురించి నమస్తే తెలంగాణా సీరియల్ గా ప్రచురించారు. ఈ సంక్షోభ సంఘర్షణ కాలంలో ఎక్కడ వున్నారో ఏం చేస్తున్నారో తెలియరావడం లేదు. అక్కడి ఎంపీలు, ఎమ్మెలేలు ఏం చేస్తున్నారో!!!

మావోయిస్టు పార్టీ లో విభేదాలకు కారణం వారికున్న అనుభవాలు, గడిచి వచ్చిన దశల పట్ల ఏర్పడిన అభిప్రాయాలే తప్ప అవి వ్యక్తిగత స్వార్థాలకు సంబంధించినవే! వారు ప్రజా పోరాటంలో చని పోయినందుకు కాదు... వారు ప్రజల కోసం సర్వం చేసి ముందుకు సాగిపుడే ఆదర్శనీయులు... త్యాగశీలురు. మహనీయులు. అభిప్రాయాలు ఏవైనా వారు నూత సమాజ నిర్మాణం కోసం బాట వేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేసిన మహోన్నత మానవులు. వారి కృషిని ; ఆరెసెస్ వలె ప్రలందరి మధ్య శాంతియుతంగా సంస్కృతి , భావ జాలం మార్చుకుంటూ వారి సమస్యల్లో తోడై సాగితే ఆరెసెస్ బీజేపీ తదితర శక్తులు గాలు తూర్పార బట్టినట్టు తప్పలు తుక్కంతా ఎగిరి పోయి వారు కూడా ద్వేష రహిత మానవీయ సంస్కృతి నిర్మాణానికి మలపు తిరుగుతారు.



- బి ఎస్ రాములు
సామాజిక తత్వ వేత్త
ఫో: 8331966987

### ఇంకేం కావాలి!

మనిషి పుట్టుక గుట్టు
శాస్త్రజ్ఞులకొదిలి పెట్టు!
ఏదో ఒకరోజు వాళ్ళు
ఆ గుట్టు రట్టు చేస్తారు!
కోతినుండి వచ్చామా?
నర వానరాలమా?
నర సింహాలమా?
వాళ్లుతప్పక తేల్చేస్తారు!
ఆ డార్విన్ మహాశయుని
పరిణామ సిద్ధాంతం
'తప్పు' అనిచెప్పటానికి
ఎందుకింత ఆరాటం!
ఎందుకోమనుపాలకులు
ఈ సృష్టి 'దేవుడి'దేనని
పునర్జన్మ పూర్వజన్మల్ని
'నిజం'చెయ్యాలనేమో!
ఎందుకంత ఉబలాటం?
దేవుడివ్యాపారం-దెబ్బ
తింటుదని భయమా?
అజ్ఞానమే ఆనందమా?
ఎలా 'పుట్టారు' అన్నది
పాలకుల సమస్య కాదు!
ఎలా జీవిస్తున్నారన్నది
పాలకులుచెయ్యాల్సింది
కులమత వివక్ష లేకుండా
దేశాన్ని పాలించాలి!
ఇది లౌకిక రాజ్యం!కాని
వీళ్ళదంతా అలౌకికం!
అజ్ఞానంలో ప్రజలుంటే
వీళ్ళకెంత ఆనందమో!
మాయలు మంత్రాలతో
అబద్ధాలే వీళ్లకు ఇష్టం!
ఐనా 'పైన' ఒకడుండి
పాలనా పగ్గాలు పట్టి
పార్వతీపరమేశ్వరులు
పాలిస్తే ఇంకేం కావాలి!
ప్రజాస్వామ్యమూవద్దు
మనుస్మృతీ వద్దు
చట్ట సభలూ వద్దు
దొంగ ఓట్లు అసలే వద్దు!
భక్తిసంకీర్తనలతో
ముక్కోటి దేవతలతో
నిత్యాన్నదానాలతో
నా దేశంవెలిగి పోవాలి!
పాలక ప్రతిపక్షాలు లేని
నాయకుల గోలే లేని-ఆ
విశ్వనాయకుడి పాలన
కంటే-ఇంకేంకావాలి!

హైదరాబాద్

# గ్రేటర్ రెండా, మూడా..?

- మరోసారి బోడుప్పల్‌కు దక్కనున్న మేయర్ పదవి
- తోటకూర అజయ్ వైపే అందరి చూపు

**బోడుప్పల్, నవంబర్ 25 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాదులో అవుటర్ రింగ్ రోడ్ లోపలి కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను విలీనం చేయడంతో మరో కొత్త చర్చకు దారితీసింది.ఇప్పుడున్న గ్రేటర్ హైదరాబాద్ 150 డివిజన్లతో పాలకవర్గం ఉంది అయితే విలీన కార్పొరేషన్లతో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉండడంతో ఆ డివిజన్ల సంఖ్య 250 నుండి 300 వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం మదిలో మరో ఆలోచన లేకపోలేదు గ్రేటర్ ను రెండు లేదా మూడు కార్పొరేషన్లుగా విభజించే ఆలోచన కూడా ఉన్నట్లు తెలుస్తుంది. అలా జరిగితే గ్రేటర్ ఈస్ట్, వెస్ట్, సెంట్రల్ ప్రాంతాలు గా వార్డుల విభజన ఉండవచ్చు అనేది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ.

### గ్రేటర్‌ను విడగొడితే ఎలా..?

గ్రేటర్‌ను రెండు లేదా మూడుగా చేస్తే మహా మేడ్చల్ ఏర్పాటు చేసే అవకాశం ఉందనేది పలువురు అభిప్రాయం. ఒకవేళ అలాగే అయితే మాత్రం మరోసారి బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్‌కు మరోసారి అవకాశం దక్కనుందని రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ.



అజయ్ యాదవ్ బోడుప్పల్ కార్పొరేషన్‌కు కేవలం ఆరు నెలలు మాత్రమే పదవీలో ఉన్న కూడా 100 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తోటకూర ఫ్యామిలీ చాలా దగ్గర ఉంది. అజయ్ తండ్రి ప్రస్తుతం మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఇవన్నీ చూస్తే అవకాశం వస్తే మాత్రం అజయ్ యాదవ్ మరోసారి మేయర్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది.

# ఫార్మా రంగంలో పరిశోధనలు జాతీయ అభివృద్ధికి కీలకం

- చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ రిజిస్టర్ యం. రవీందర్




**మొయినాబాద్, నవంబర్ 25 (జనంసాక్షి) :** ఫార్మరంగంలో పరిశోధనలు జాతీయ అభివృద్ధికి అత్యంత కీలకమని చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ రిజిస్టర్ యం. రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో ఫార్మసీ విభాగంలో స్రవంతి గండు "బయోఅనలిటికల్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఫర్ ద డిటెర్మినేషన్ అఫ్ సం సెలెక్టెడ్ అంటి హైప్టర్టన్సివ్ యాంటీ వైరల్ డ్రగ్స్ అండ్ ఇట్స్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్ బై యూపియల్ సీ అండ్ యల్ సీ-యంయస్, యంయస్"అనే అంశంపై చేసిన పరిశోధన సిద్ధాంతానికి స్రవంతి గండుకు పి.హెచ్.డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) లభించగా.. యూనివర్సిటీ చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ రిజిస్టర్ యం. రవీందర్ చేతుల మీదగా ప్రధానం చేశారు. ఈ పరిశోధన ఆచార్య డాక్టర్ కుమారస్వామి గండ్ల పర్యవేక్షణలో జరిగింది. దీంతో స్రవంతి గండును యూనివర్సిటీ ఛాన్సలర్, ఫౌండర్ డాక్టర్ సిహెచ్.వి.పురుషోత్తం రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్.సాత్విక రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్టర్ యం.రవీందర్ మాట్లాడుతూ.. ఫార్మసీ విభాగంలో పరిశోధనలు జాతీయ అభివృద్ధికి కీలకమైందని, ఇది యూనివర్సిటీ గొప్ప గర్వకారణమన్నారు. విద్యా పరిశోధన సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని, ప్రజల ఆరోగ్య అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని ఆయన పేర్కొన్నారు. చైతన్య యూనివర్సిటీ ఫార్మసి విభాగం సమాజానికి అవసరమైన సృజనాత్మకమైన పరిశోధనలను ప్రోత్సహిస్తూ.. ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ రీసెర్చ్ డెవలప్మెంట్ ఆచార్య క్రిస్టోఫర్, అడ్మినిస్ట్రేటివ్ ఆచార్య ఏ.రాజు, జి.కుమారస్వామి, బి.రాజేందర్ రెడ్డి, డాక్టర్ నీలవేణి, డాక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్టర్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి సహకరించండి



**శేరిలింగంపల్లి, నవంబర్ 25 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకోసం బల్దిగా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని శేర్లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం శేరిలింగంపల్లి లో ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో తాను పాల్గొనడం జరిగిందని, ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధి కోసం మేయర్ ను పలు విషయాలు అడగడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా డివిజన్ పరిధిలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టిని సారించాలని, వీధి దీపాలు, సిఆర్ఎంపీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిని సారించి సకాలంలో వాటిని పునరుద్ధరించవలసిన అవసరం ఉందని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులను కేటాయించడంతోపాటు పక్కా ప్రణాళిక ద్వారా ప్రాధాన్యతా క్రమంలో పనులను చేపట్టి సకాలంలో వాటిని పూర్తి చేయాలని మేయర్ ద్వారా కౌన్సిల్కు సూచించడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో శేరిలింగంపల్లి డివిజన్ ను ఒక ప్రత్యేక స్థానంలో నిలబెట్టాలని తాను కోరుకుంటున్నానని, ఆ దిశగానే వ్యూహాత్మక కార్యక్రమాలద్వారా ముందుకు సాగడం జరుగుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి

**చేవెళ్ల, నవంబరు 25 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి హజైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత పారిశ్రామిక రంగాన్ని దేశ విదేశి పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడీ శక్తులకు ఎదురులేకుండా చేయటానికి కేంద్ర ప్రభుత్వము 29 రకాల చట్టాలను తొలగించిందని అన్నారు. చట్ట స్వభావము లేని నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నాలుగు లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే 8 గంటల పని విధానం పోయి దాని స్థానంలో 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందన్నారు. కొత్త విధానం అమల్లోకి వస్తే కార్మికులకు అదనపు పని గంటల భారం పడుతుందని తెలిపారు. కార్మిక వర్గమంతా ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 29 రకాల లేబర్ కోడ్లను పునరుద్ధరించాలని, లేదంటే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, మండల పార్టీ కార్యదర్శి మల్గారి సత్తిరెడ్డి, మహిళా సంఘం నాయకురాలు లలిత, రామచంద్రయ్య పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి
- శుభం ఫంక్షన్ హాలులో వడ్డీ లేని రుణాల పంపిణీ



**శామీర్‌పేట్, నవంబర్ 25 (జనం సాక్షి) :** శామీర్ పేట్ పరిధిలోని అలియాబాద్ శుభం కన్వెన్షన్‌లో మేడ్చల్ నియోజకవర్గం చెందిన 3120 మహిళా సంఘాల సభ్యులకు రూ. 2 కోట్ల 33 లక్షలరూపాయలు వడ్డీ లేని రుణాలను ముఖ్య అతిధిగా మహేందర్ రెడ్డి విచ్చేయగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఆర్ టి ఏ మెంబర్ జైపాల్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజయ లక్ష్మిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..మేడ్చల్ నియోజక వర్గంలో గత 24 నెలలుగా రెండు కోట్ల 53 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేశారుని మహేందర్ రెడ్డి వివరించారు. మహిళలు విద్యావంతులైతే తమ పిల్లలను తీర్చి దిద్దుకుంటారు.అందుకోసం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం. ప్రపంచంలోనే దేశ అధ్యక్షులు, పలు కంపెనీల సీఈవోలుగా మహిళలు ఉన్నారు. మహిళలు తమ ఉత్పత్తులకు పదును పెట్టి ప్రపంచ మార్కెట్లతో పోటీపడాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.మహిళలు విద్యావంతులై అభివృద్ధి చెందుతూనే ఆ సమాజం ఆ దేశం ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు.ఇంటి పనులు వంట పనులు వీటికి తోడు అభివృద్ధి కోసం అయినా ఆర్థిక వ్యవహారాలలో మహిళలు ముందుకు రావాలని మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ గౌడ్, ముజీబుద్దీన్, ఆర్డీఓ, తహసీల్దార్ లు, ఎంపీడీఓలు, మహిళ సంఘాల గ్రూపు నాయకులు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మణికొండ ప్రభుత్వ భూమిలో అనుమానాస్పద ఎస్టీపీ పనులు

- బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహం



**రాజేంద్రనగర్, నవంబర్ 25 (జనంసాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నర్సంపల్లి సర్వే నం.71 ప్రాంతంలోని బుల్కాపూర్ నాలా-చిత్రపురి సొసైటీ మధ్య ఉన్న 11 ఎకరాల ప్రభుత్వ భూమిలో పర్యావరణ నిబంధనలు ఉల్లంఘిస్తూ చెట్లు నరికివేత, రహదారి నిర్మాణం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకులతో కలిసి మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్ల ఆధ్వర్యంలో మంగళవారం వారు ప్రదేశాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ స్థలంలో ఏ శాఖ పనులు చేస్తున్నట్లు బోర్డు లేకపోవడంపై నాయకులు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. ఆ సమయంలో అక్కడే ఉన్న వ్యక్తి తనను మెగా ఇంజనీరింగ్ జూనియర్ ఇంజనీర్‌గా పరిచయం చేసుకుని, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ తరఫున ఎస్టీపీ నిర్మాణం జరుగుతోందని తెలిపినట్లు నాయకులు తెలిపారు. చిత్రపురి సొసైటీ లేఅవుట్‌లో ఉన్న పాత ఎస్టీపీ పనిచేయకపోవడం, సొసైటీపై పలు ఆరోపణలు ఉన్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం. కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీపై ఇప్పటికీ అధికారిక సమాచారం లేకపోవడం. నెమళ్లు సహా పక్షులకు ఆశ్రయం కలిగించే చెట్లను నరికివేయడం పర్యావరణానికి హానికరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విజిలెన్స్, ఫారెస్ట్, హైడ్రా , ఇతర సంబంధిత శాఖలు వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్శనలో గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, కిరణ్, ఆరీఫ్, జైరాం, శ్రీధర్, బిందూ, దేవి, దస్తగిరి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

- 2 కోట్ల 35 లక్షల 72 వేల చెక్కులు పంపిణీ
- కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి


**తలకొండపల్లి, నవంబర్ 25 (జనంసాక్షి) :** స్వయం సహాయక సంఘాల మహిళలు పలు వ్యాపారాలు నిర్వహించి,ఆర్థిక సాధికారత సాధించేందుకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి గార్డెన్ లో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్, తలకొండపల్లి,ఆమనగల్,మాడ్గుల మండలాలకు సంబంధించిన మహిళా సంఘాలకు మంజూరైన వడ్డీ లేని రుణాలు 2 కోట్ల 35 లక్షల 72 వేల చెక్కును మహిళలకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్,ప్రతి ఇంటికి ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు,వడ్డీ లేని రుణాలను అందించి,మహిళలు ఆర్థికంగాఎదిగేందుకు ప్రభుత్వం దోహదపడుతుందన్నారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రుణ సహాయాన్ని పొంది,తిరిగి సకాలంలో చెల్లించి,వడ్డీ రాయితీ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ యాట గీతా నరసింహ,ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, జగన్,డిసిసి ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ శ్రీశైలం, రమాదేవి,తలకొండపల్లి తహసిల్దార్ కే.రమేష్, ఆమనగల్, కడ్తాల్,మాడ్గుల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, డిపిఎం యాదయ్య, తలకొండపల్లి ఏపీఎం రామస్వామి,ఏపీఎం నీరజ, సీసీలు మహేందర్, రామయ్య,రామచంద్రయ్య,నాయకులు రవికిరణ్ రెడ్డి, రాజేందర్ నాయక్,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- మహిళల సంక్షేమం కోసమే వడ్డీ లేని రుణాలు
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, నవంబర్ 25 (జనంసాక్షి) :** మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు...కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల అందజేస్తోందని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో మంగళవారం నియోజకవర్గం పరిధిలోని చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్, మొయినాబాద్ మండలాలకు చెందిన 3 వేల 2 వందల 45 మహిళా సంఘాల సభ్యులకు రూ.3 కోట్ల 69 లక్షల 21 వేల 7 వందల 62 రూపాయల వడ్డీ లేని రుణాలను ద్వాక్రా గ్రూపు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మన చేవెళ్ల నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి, మన ప్రజల ఆర్థిక ప్రగతి కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో వడ్డీ లేని రుణాలు ఒకటని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో చిన్న వ్యాపారాలు చేసే వారు, కూలి జీవనం సాగించే వారు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, ఇప్పటికి కూడా అధిక వడ్డీ రేట్లకు అప్పులు తీసుకుని ఇబ్బందులు పడుతున్న విషయం మనందరికీ తెలుసని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాన్ని పెద్దగా మార్చే శక్తి ఉన్నా, ఆర్థిక సాయం



లేనందువల్ల ఎంతో మంది ఆర్థికంగా వెనుకబడుపోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితులను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం వడ్డీ లేని రుణాలు ఒకటన్నారు. చిన్న వ్యాపారులకు, మహిళలకు, యువతకు పెద్ద అవకాశాలు లభించే ఆస్కార ముందన్నారు. వడ్డీ లేకుండా వ్యాపారాన్ని పెంచుకునే సౌలభ్యం కూడా దొరుకుతుందన్నారు. స్వయం ఉపాధికి ఉత్తమ అవకాశమన్నారు. అప్పుల బారి నుంచి విముక్తులయ్యి సొంతంగా వ్యాపారం చేసుకోవచ్చని తెలిపారు. ప్రతీ ఒక్కరికి ఈ ప్రభుత్వ పథకాలు చేరవేయడం మన కర్తవ్య మన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, ప్రతి సంఘానికి, ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా స్వయంగా పర్యవేక్షిస్తున్నానని ఆయన వెల్లడించారు. గ్రామాల్లో ఏ మహిళ, ఏ యువకుడు వ్యాపారం పెట్టాలనుకున్నా, అభివృద్ధి చెందాలనుకున్నా వారికి ఆర్థిక అడ్డంకి ఉండకూడదన్నారు. అదే భావంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాల అమలులో పారదర్శకత, వేగం, సహకారం అందిస్తోందన్నారు. మన ప్రాంతంలో చిన్న చిన్న వ్యాపారాల నుంచి పెద్ద పరిశ్రమల వరకు.. స్వయం ఉపాధి నుంచి కుటుంబ ఆదాయం పెరుగుదల వరకు%ౌ%ప్రతి రంగంలో ఓ కొత్త మార్పు తీసుకురాగల శక్తి ఈ వడ్డీ లేని రుణాల్లో ఉందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రజలు ముందుకు వచ్చి ప్రభుత్వం ఇచ్చే పథకాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేవెళ్ల ప్రాంతాన్ని ఆర్థికంగా బలంగా ఉండేలా...పేద ప్రజల కోసం, మధ్య తరగతి కోసం, మహిళల కోసం, యువత కోసం, వడ్డీ లేని రుణాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, తాహసీల్దార్ క్రిష్ణయ్య, నాయకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, మల్గారి జనార్ధన్ రెడ్డి, చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధయక్షుడు బండారి ఆగి రెడ్డి,మర్పల్లి క్రిష్ణారెడ్డి, చేవెళ్ల, సర్దానగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పెంటయ్య గౌడ్, పీసరి సురేందర్ రెడ్డి, బేగరి రాములు, రాంరెడ్డి, కేసారం శ్రీనివాస్, పడాల ప్రభాకర్, పల్గుట్ట శ్రీనివాస్ గౌడ్ అధికారులు, చేవెళ్ల నియోజక వర్గంలోని మహిళా సంఘాలు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, నవంబర్ 25 (జనం సాక్షి) :** మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మొత్తం 932 మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ మేరకు రూ.1,06,29,376 మహిళా సంఘాలకు కేటాయించారు. మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, ఈ రుణాలు మహిళా సాధికారతను మరింత బలపరుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్, నార్సింగ్ మార్కెట్ కమిటీల ఏఎంసీల చైర్మన్లు తలారి మల్లేష్ ముదిరాజ్, కోట వేణు గౌడ్, ఆర్డీవో వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో రవీందర్ దత్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ నార్సింగ్ ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు చంద్ర రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- ప్రశాంత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- అధికారులకు సెలవులు రద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 25 (జనం సాక్షి) :** పకడ్బందీగా ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

## మహిళా సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ



**మునిపల్లి, నవంబర్ 25 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారి తో కలిసి వడ్డీ లేని రుణాలను మహిళ సంఘాల సభ్యులకు అందజేశారు. మండలానికి 646 సంఘాలకు 82,08,881/-రూపాయలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, తహశీల్దారు, ఎంపీడీవో, ఏపీఎం, సిసిలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, సంఘాల సభ్యులు అకౌంటెంట్ పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**జడ్చర్ల, నవంబర్ 25 (జనంసాక్షి) :** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నతంగా చదువుకోవాలని జడ్చర్ల ఎస్సై మల్లేష్ సూచించారు. జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకట్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రజా భద్రత పోలీసు బాధ్యత సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కళాజాత బృందం సభ్యులు జగదీష్, బాల్ రాజ్‌లు విద్యార్థులకు క్రమశిక్షణ, ఫోక్సో చట్టం, బాల్యవివాహాలు, మద్యపానం, ధూమపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండుట మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై మల్లేష్ విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని ఇస్తూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని, లక్కీ డ్రాలు, తక్కువ ధరల ఆఫర్లు, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమని చెప్పే మోసాలకు చిక్కకుండా ఉంటూ సైబర్ మోసాలు జరిగితే 1930, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659360 హెల్ప్ లైన్ కు సమాచారం అందించి, సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు అరుంధతి, మాధవి, ఏహెచ్టియు రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు నాగరత్నం, కృష్ణ, మక్బూల్, ఆనంద్ కుమార్, ప్రమీల బాయి, వసంత, బుడియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు బాపూజీ విజ్ఞాన కేంద్రాలుగా మారాలి

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య

**రాయికోడ్, నవంబర్ 25 (జనంసాక్షి) :** గ్రంథాలయాలన్నీ బాపూజీ విజ్ఞాన కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సింగీతం, నాగ్వార్ గ్రామాలలో నూతనంగా మంజూరైన గ్రంథాలయ రీడింగ్ రూములను డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, పలువురు మండల నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులందరికీ గ్రామాలలోని ప్రజలందరికీ పుస్తకాలు, పేపర్లుచదవడం ద్వారా ఎంతగానో జ్ఞానోదయం కలుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని అందరు



సద్వినియోగపరచుకోవాలని వారు కోరారు.

**డ్వాక్రా మహిళలకు 57 లక్షల రుణాల పంపిణీ..**

మండల కేంద్రమైన రాయికోడ్ లో 518 డ్వాక్రా గ్రూప్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన 57 లక్షల 77 వేయిల 518 రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు. మహిళలందరికీ నూతనంగా ప్రభుత్వం అందజేస్తున్న చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రైకోడ్ మండలం అభివృద్ధికి యెనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు పట్టం కట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ని సీడీసీ మాజీ చైర్మన్ శశికాంత్ పాటిల్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్భన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, మహమ్మద్ సుల్తాన్, ఆర్ రాజు, ఎండి రఫీక్, ప్రవీణ్ కుమార్, మహంకాళి, ఎం శివకుమార్,చరణ్, ఒగ్గు శ్రీనివాస్, ఉప్పరి విట్టల్, సంగమేశ్వర్, పండరి తదితరులు పాల్గొన్నారు.

# ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు మౌళిక వసతులు కల్పించాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 25 (జనం సాక్షి) :** మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, మిషన్ భగీరథ, సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మలకుంట తండా, రేగడిపట్టి తండా, చిన్నగుట్ట తండా, శామగడ్డ తండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు కేటాయించే స్థలంలో వసతుల కల్పనలో భాగంగా నిర్మిస్తున్న పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి తగు సూచనలు ఇచ్చారు. నిర్మాణ పనులను త్వరితగతిన ఎటువంటి అలసత్వం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యుత్, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**చేర్యాల, నవంబర్ 25 (జనంసాక్షి) :** రజకుల కుల దైవం అయినటువంటి మడేలేశ్వర స్వామిని జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. రజక కుల సంఘం పెద్దలు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. అనంతరం గుడికి సహకరించిన దాతలందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక కుల సంఘం పెద్దలు తుమ్మలపల్లి అంజయ్య, శనిగారి మల్లేశం, బస్వరాజు యాదగిరి, రాచకొండ వెంకటేశం, తుమ్మలపల్లి కనకయ్య, ఎర్రోళ్ల పర్శరాములు, శనిగారి రాజు,రవి, రాచకొండ శ్రీనివాస్, శివగారి అంజయ్య, బస్వరాజు శ్రీశైలం, తుమ్మలపల్లి శ్రీనివాస్, కల్కి కనకయ్య, గుడ్ల చంద్రం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, అంకుగారి శ్రీధర్‌రెడ్డి, పుర్మ వెంకట్ రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, మంగోలు చంటి తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన లక్ష్యంగా అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, నవంబర్ 25 (జనంసాక్షి) :** పటాన్చెరు నియోజకవర్గంలో సుపరిపాలన లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాల చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువలు, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కిర్బీ పరిశ్రమ నుండి కేసారం మీదుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వరకు వెళ్లే రహదారిలో రెండు కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే జి ఎం ఆర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీలతో పాటు విలీన గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, పంచాయతీరాజ్ విభాగం డిఈ సురేష్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, గడ్డం శ్రీశైలం, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం

- భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది
- కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి

**మెదక్, నవంబర్ 25 (జనం సాక్షి) :** హార్వెస్టర్లతో కోసిన వరి కొయ్యలను నిప్పు పెడితే రైతులకు నష్టం వాటిల్లుతుందని... భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుందని కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు అంటూ వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన. మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి అప్పాజిపల్లి, రంగంపేట్ గ్రామలలో రైతులతో మాట్లాడుతూ గతంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముంది, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దు.

### కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది..

వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది.దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి ప్రమాదమూ ఉంది.

### పొలాన్ని కలియ దున్నితే కలిగే లాభాలు..

కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమిని చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుంది. ఇలా చేయడం వల్ల నీటి నిలువ చేసుకునే సామర్థ్యం పెరిగి, కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2శాతం నత్రజని(యూరియా) 4శాతం ఫాస్ఫరస్ అదనంగా అందిస్తుంది. నేలలో కరుగని మూలకాలనూ పంటకు అనుకూలంగా మార్చుతుంది.

### ఎనిమిది రోజులు ముందుగా దున్నాలి..

చాలామంది రైతులు వరినాటు వేసే సమయంలో మొదటిసారి దున్నుడుకు, రెండోసారి దున్నుడుకు మధ్య నాలుగు నుంచి ఐదురోజుల సమయం మాత్రమే తీసుకుంటారు. దీనివల్ల వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోవు. ఇలాంటి సమయంలో



పశువులను అందులో వదిలితే అటు, ఇటు తిరగడం, పొలంలో పేడ, మూత్ర విసర్జన చేయడం ద్వారా త్వరగా కుళ్లిపోయి భూసారంతోపాటు పంట దిగుబడి 5 శాతం పెరుగుతుంది. లేదంటే అందులోనే కలియదున్ని కనీసం ఎనిమిది రోజుల సమయం తీసుకుని రెండోసారి దున్నాలి. వీలైతే మొదటిసారి రోటోవేటర్‌తో దున్నితే గడ్డి, కొయ్యకాలు చిన్న, చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్నినప్పుడు ఎలాంటి సమస్య ఉండదు.దున్నే ముందు ఎకరానికి క్వింటాలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోతాయి. జీలుగ,పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

### వరి కొయ్యలను తగలబెడితే దిగుబడి తగ్గుతుంది

వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. దీంతో పంట దిగుబడి తగ్గుతుంది. వరి కొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి, రాజశేఖర్ గౌడ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు!

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- మహిళా అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి : స్టేషన్ ఘనుపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 25 ( జనం సాక్షి ) :** మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు బ్యాంక్ రుణాలపై వడ్డీ రాయితీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి,జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధి లోని 7 మండలాలకు సంబందించిన 8178 మహిళా సంఘాలకు 17 కోట్ల 36లక్షల బ్యాంక్ లింకేజి రుణాల వడ్డీ రాయితీ చెక్కులను ఆయా మండల సమాఖ్యలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో మహిళాసంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయిస్తున్న ఏకైకరాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. తెలంగాణరాష్ట్రంలోని ఆడపడుచులం దరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక అన్నలా ఆడ బిడ్డలఅభివృద్ధికి కృషిచేస్తున్నారని తెలిపారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడు తూ మహిళలు ఏ పని చేసినా చిత్తశుద్ధితో చేస్తారని అందుకే ఏ రంగంలో అయినా విజయం సాధిస్తారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ రిజ్వాన్ భాష, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రముఖపాత్ర పోషిస్తున్నారని కొనియా డారు. మహిళలు కుటుంబం గురించే ఎక్కువగా ఆలో చిస్తారని, ఓర్పుతో కుటుంబ బాధ్యతలు నేరేవేరుస్తార ని అన్నారు. మహిళల ఆశీర్వాదంతోనే కుటుంబాలు అయినా, ప్రభుత్వాలు అయినా నిలబడుతాయాని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధితోనే సమాజ అభి వృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డివో వసంత,ఆర్డివో వెంకన్న, తహసిల్దా ర్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ నర్సింగరావు, ఆర్ ఐ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ అఖిల, జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, లింగాల గణపురం కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి నరసింహులు (శివకుమార్), మండల సమైక్య అధ్యక్షురాలు బేతి మంజుల, డిపిఎంలు, ఎపిఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్య లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో పర్యటించి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఏరియా ఆఫీసర్ యాప్‌లో భాగంగా నర్సరీ, పల్లె ప్రకృతి వనం, పొన్నాల లక్ష్మీ వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కల పెంపకం పనులను కలెక్టర్ పరిశీలించారు. పొన్నాల లక్ష్మీ వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన 70 కొబ్బరి మొక్కల పెంపకాన్ని పరిశీలించి, మొక్కల పెరుగుదల, నీటి సదుపాయం, రక్షణ చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వహణకు ప్రతి నెల 900 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. నాటిన మొక్కలు చక్కగా పెరిగేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ బాలకృష్ణ, ఏపీఓ సునీత, టీసీ రాము, టిఏ తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించి, విద్యార్థులు ఏ సబ్జెక్టులు చదువుతున్నారు, ఉదయం నుండి ఏమేమి చదివారు? రాగి జావ తాగారా? అంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్ వాడి కేంద్రాన్ని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని 47 మంది మాత్రమే ఉండడంపై ఉపాధ్యాయులను కారణాలు అడిగి తెలుసుకుని, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. బోధన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గ్రంథాలయం నిర్వహించాలని విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ బాలకృష్ణ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిలతో నిరసన



**బెల్లంపల్లి, నవంబర్ 25 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్లకు నిరసనగా మంగళవారం బెల్లంపల్లి శాంతిఖని గనిపై సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలుగా చేసే ఈనల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మిక వర్గం అనుభవించిన చట్టాలు కార్మికులకు ప్రభుత్వ వేసిన బిక్ష కాదని, పోరాడి అనేక త్యాగాలు చేస్తే పోరాటాలకు లొంగి పాలకవర్గాలు తెచ్చిన చట్టాలు అన్నారు. వాటిలోనూ లోపాలు ఉన్నప్పటికీ కొద్దో గొప్పో కార్మిక వర్గానికి ఉపయోగపడే విధంగా ఉండేవని, కేంద్ర ప్రభుత్వం ఆదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని ఆరోపించారు. ఈచట్టాల్లో ఉద్యోగ భద్రత లేదని, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ పేరుతో వారి సర్వీస్ కాలాన్ని కుదిస్తారని అన్నారు. కార్మికుడు తప్పు చేస్తే మందలించి ఆ తప్పు ఎందుకు చేయాల్సి వచ్చిందనే సంజాయిషీ ఇచ్చే అవకాశం కూడా లేదన్నారు. నేరుగా ఉద్యోగం నుంచి తొలగించే చట్టాలను దీంట్లో పొందుపచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు జరుగుతున్న పోరాటాల్లో అగ్రభాగాన నిలబడి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఠాకూర్ మణి రామ్ సింగ్, నాయకులు ఎండి చాంద్ పాషా, అంబాల మహేందర్, ఎన్ఎం శంకర్, బొల్లు మల్లన్న, గైని తిరుపతి, కార్మికులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్




**బెల్లంపల్లి, నవంబర్ 25, (జనంసాక్షి) :** మహిళాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి మండలం కన్నాల రైతువేదికలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తికరణకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో రెండు కోట్ల ముప్పైఒక్క లక్షల పన్నెండు వేల రూపాయల వడ్డీ రహిత రుణాల చెక్కును అందించడమే నిదర్శనం అన్నారు. మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధికి సమగ్ర ప్రోత్సాహక కార్యక్రమాలను తీసుకొస్తోందన్నారు. వడ్డీ రహిత రుణాలే కాకుండా మహిళలకు పెట్రోల్ బంకుల కేటాయింపు, స్వయం సహాయక సంఘాలకు బస్సుల కేటాయింపు, చిన్న చిన్న వ్యాపారాలు, సేవా కేంద్రాలు, స్టార్టప్‌లకు ప్రత్యేక సబ్సిడీలు అందిస్తుందని అన్నారు. ఇవన్నీ మహిళలు ఆర్థికంగా ముందుకు సాగేందుకు, తమ కుటుంబాలకు ఆదాయ వనరులు పెంచుకునేందుకు ఉపయోగ పడుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మహిళా సంఘం ఎదగాలని, అభివృద్ధి చెందాలని, అందుకోసం ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం కింది స్థాయికి చేరేలా పని చేస్తా అన్నారు. మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డిఆర్డిఏ పీడీ కిషన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, ఎంపీడీఓ మహేందర్, బెల్లంపల్లి ఏపీఎం విజయలక్ష్మి, నెన్నెల ఏపీఎం త్రయంబకేశ్వర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# గనులను సందర్శించిన సింగరేణి అధికారులు

**బెల్లంపల్లి, నవంబర్ 25, (జనంసాక్షి) :** సింగరేణి చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధకృష్ణతో కలిసి పలు గనులను సందర్శించారు. ముందుగా మందమర్రి జిఎం కార్యాలయంలో ఏరియాలోని అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించారు. ఏరియా స్థితిగతులపై చర్చించారు. అనంతరం కేకే ఓసి వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలు పరిశీలించారు. అనంతరం కేకే-01 సైడింగ్ పనుల పురోగతి, గనిలోని వివిధ పని ప్రదేశాలను పరిశీలించి ఉత్పత్తి, ఉత్పాదకత రవాణా వ్యవస్థ భద్రత చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు మార్గదర్శకాలు అందించారు. అనంతరం శాంతిఖని గనిని సందర్శించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గనిలోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం రామకృష్ణాపూర్ సిహెచ్పిని సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్ఓటు జిఎం లలితేంద్రప్రసాద్, డిజిఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ ఈ%డ%ఎం బాలాజీ భగవతి, ఉన్నతాధికారులు ఉన్నారు.

# మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**లక్షెట్టిపేట, నవంబర్ 25 (జనం సాక్షి) :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీ భూ లూటీకి నిదర్శనం

- బీజేఎల్పీ నేత ఏలేటి మాహేశ్వరెడ్డి



**నిర్మల్ బ్యూరో, నవంబర్25 (జనంసాక్షి) :** హైదరాబాద్ పరిశ్రమల భూముల రూపాంతరణ కోసం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీ రాష్ట్రంలో భూ బకాసురుల రాజ్యం నడుస్తోందని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాత్రికి రాత్రే జీఓలు జారీ చేసి భూములను లూటీ చేయాలని చూస్తోందని ఆరోపించారు. జీఓ 27ను వెంటనే ఉపసంహరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా 'సేవ్ హైదరాబాద్ ఫ్రమ్ ల్యాండ్ లూటీ' ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ పాలసీ రూపకల్పనలో మొత్తం కేబినెట్‌కు వాటా ఉన్నట్లు ఆరోపిస్తూ, అసెంబ్లీ సమావేశం వెంటనే ఏర్పాటు చేసి చర్చించాలన్నారు. గత బిఆరెస్ ప్రభుత్వంలో వందల ఎకరాలు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో వేల ఎకరాల భూమి లూటీ చేసే యోచన ఉందని, సీఎం అనుచరులు 22 వాడల్లో ముందుగానే 9292 ఎకరాల భూములకు రెక్కీలు వేసి అగ్రిమెంట్లు చేసుకున్నారా లేదా ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని అన్నారు.




# మహిళలకు చీరలు, వడ్డీ లేని రుణాల పంపిణీ

**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 25(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం వడ్డీ లేని రుణాలు 48 కోట్ల 89 లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంపెల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చింతపల్లి, కందికొండ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలు అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారి వర్గాలకు సూచించారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, బస్తాలు, గోడౌన్ సౌకర్యాలు లాంటి అంశాలు పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ వెంకటేశ్వర్లు, కురవి,సీరోలు తహసిల్దార్ పున్నం చందర్, విజయ, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు బ్యూరో, నవంబర్ 25 (జనంసాక్షి) :** టాస్క్ ఆధ్వర్యంలో టెలి పర్ఫార్మెన్స్ కంపెనీ లో ఉద్యోగ అవకాశాలను ములుగు జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాస్క్ కేంద్రం ఆధ్వర్యంలో టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలను 2024 - 25 సంవత్సరం లో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువత అర్హులని తెలిపారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఆసక్తిగల యువత 9618449360 నెంబర్ ద్వారా లేదా పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు 01 డిసెంబర్ 2025 తేదీన ములుగు రీజినల్ సెంటర్ నందు సెలక్షన్ నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులకు తొమ్మిది రోజులపాటు శిక్షణ అందించబడుతుందని అనంతరం టెలి పర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 20వేల రూపాయల వరకు వేతనంతో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని, ములుగు జిల్లా యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలోని భీంఘన్పూర్ చెరువులో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా ఉచిత చేప పిల్లలను వదిలారు. గోరికొత్తపల్లి మండలం సుల్తాన్ పూర్ - జమ్ షెడ్ బేగ్ పేట గ్రామాల మధ్యలో రూ. 3కోట్లతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఉచిత చేపపిల్లల పథకం మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. చేపల పెంపకం వృత్తిగా ఉన్న ముదిరాజ్, బెస్త, గంగపుత్రులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని, వీరి ఆర్థికాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా గోరికొత్తపల్లి మండలంలో బ్రిడ్జి నిర్మాణంతో రాకపోకలు సులభతరం అయ్యాయని, ఈ ప్రాంత వాసులకు రవాణా సౌకర్యం మెరుగుపడిం దన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ లీడర్లు పాల్గొన్నారు.

# 29న కేటీఆర్ పర్యటన

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, నవంబర్ 25 (జనం సాక్షి):** మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు బుధవారం జరిపే వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ నెల 29 న జరిగే దీక్ష దివాస్, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశం లో పాల్గొంటారని తెలిపారు. పరకాల, నడికూడ, ఆత్మకూర్, దామెర, గీసుగొండ, సంగెం మండలాలు,పరకాల మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి 15,16,17 డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ,డివిజన్ అనుబంధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు,సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపిలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మార్కెట్ సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కమిటీ సభ్యులు,పార్టీ కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మిర్యాలగూడ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి

**మిర్యాలగూడ, నవంబర్ 25 (జనం సాక్షి) :** మిర్యాలగూడ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని,అభివృద్ధిలో మిర్యాలగూడ నియోజకవర్గం ను దిక్సూచిగా చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. పట్టణంలోని కళాభారతి (మినీ రవీంద్ర భారతి)లో స్వయం సహాయక మహిళా సంఘాలకు 10.10 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తూ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రత్యేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ, రైస్ మిల్లులో ఏర్పాటు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఐకెపి సెంటర్ల నిర్వహణ మహిళలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు నియోజకవర్గంలోని మహిళలకు ఇంటి పెద్దన్నగా నిరంతరం తాను అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా




త్రిపాఠి మాట్లాడుతూ మహిళను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిలో దూసుకుపోతున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రజలు అండగా నిలిచి స్థానిక ఎన్నికలలో సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి ఆర్డిఓ పి డి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, తహసిల్దార్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 25 (జనంసాక్షి) :** ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతలతో మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సన్నాహక సమావేశ నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అని అన్నారు.తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందన్నారు.రాష్ట్ర ఏర్పాటు సాధనలో ఆ రోజే కీలకమని తెలిపారు.ఆ దీక్ష తోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.ఉద్యమం ఉవ్వెత్తున లేచి అన్ని రంగాలు ఐక్యతతో కలిసి వచ్చాయని పేర్కొన్నారు.అందుకే ఆ రోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి దీక్షదివాస్ కు సిద్ధమవుతున్నారని తెలిపారు.రాష్టానికే ఆదర్శంగా సూర్యాపేటలో దీక్షదివాస్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. కేవలం డబ్బు సంపాదనే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందన్నారు. కోకాపేటలో ఎకరం కోట్ల రూపాయలు వేలంలో విక్రయించినట్లు చెబుతున్న ప్రభుత్వం,ఇప్పుడు అదే ప్రాంతంలో అతి తక్కువ ధరకు విక్రయించడంలో అర్థమేమిటని



ప్రశ్నించారు. మాజీ రాజ్యసభ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగులు లింగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,ఒంటెద్దు నర్సింహా రెడ్డి, గుజ్జ యుగంధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండి మహిళా శక్తిని చాటి చెప్పాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



**మాడ్గులపల్లి, నవంబర్ 25 (జనం సాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు అన్ని రంగాలలో ముందుండి మహిళా శక్తిని చాటి చెప్పాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం పోరెడ్డి గూడెం, వేములపల్లి మండలం అన్నపు రెడ్డిగూడెం, గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమంలోస్థానికఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద అందించిన చీరలను మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం మహిళలను ఉద్దేశించి కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్నటువంటి మహిళా మణులు కేవలం వంటింటికే పరిమితం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించి మహిళా శక్తిని చాటి చెప్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలంపాటి, తహశీల్దార్లు సరోజ పావని, హేమలత, ఎంపీడీఓ లు వంశీధర్, జితేందర్ రెడ్డి, నాయక్ తాసిల్దార్ కత్తుల సైదులు, ఏపీఎం మధుసూదన్, ఎంపీఓ సంగీత తోపాటు మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు



**మధిర, నవంబర్ 25 (జనంసాక్షి) :** మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదవారికి ప్రభుత్వం అండ

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- షెల్టర్ భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ

**మిర్యాలగూడ, నవంబర్ 25 (జనం సాక్షి) :** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తుందన్న పేరున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూర్యుడు ఉదయించక ముందే మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న నిరాశ్రయుల విశ్రాంతి భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరాశ్రయులతో ముఖాముఖి మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. షెల్టర్ హాల్ లో సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నిర్లక్ష్యానికి, విధి వక్రీకరించి నిరాశ్రయులుగా మారుతున్న వారి బాగోగులు చూసుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గుర్రప్ప గూడెంకు చెందిన సైదిరెడ్డి అనే నిరాశ్రయుని యోగక్షేమాలను ప్రత్యేకంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరాశ్రయుల భవనాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని, ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సదుపాయాలు కల్పించాలని



అధికారులను ఆదేశించారు. దాదాపు 6 గంటల పాటు మిర్యాలగూడ నియోజకవర్గం లో పర్యటిస్తూ పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాలుపంచుకొని తన ఉద్యోగ నిబద్ధతను మరోసారి చాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, ఆర్ ఐ రామకృష్ణ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**తుంగతుర్తి, నవంబర్ 25 (జనం సాక్షి) :** ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరు లను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన తుంగతుర్తి నియోజకవర్గ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ వడ్డీ లేని రుణాలు మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో గల 1724 మహిళా సంఘాలకు 1,24,77,978 రూపాయలు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారున. ఇట్టి కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నిక కాగానే తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, తొండలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి స్కూల్ మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఎ పి డి వి వి అప్పారావు, డి పి ఓ యాదగిరి, తిరుమలగిరి ఎంపీడీవో లాజర్, తాసిల్దార్ హరి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, దాసరి శ్రీను, డిపిఎం బెనర్జీ, మహిళా మహిళా గ్రూప్ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

- విధుల్లో అలసత్వం చేస్తే ఉపేక్షించేది లేదు
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 25 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిపిఓ వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ డి సి ఆర్ బి స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాద్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది



ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## మినీ ఫారం పాండ్‌తో బహుళ ప్రయోజనాలు



**చంద్రుగొండ, నవంబర్ 25 (జనం సాక్షి) :** పంట చేలల్లో మినీ ఫారం పాండులను నిర్మించుకోవడం ద్వారా బహు ప్రయోజనాలు ఉంటాయని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలియజేశారు. మంగళవారం చంద్రుగొండ మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో రైతు పొలంలో మినీ ఫారం పాండ్ ఏర్పాటును ఆయన స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు తమ చేలల్లో మినీ ఫారం పాండులను ఏర్పాటు చేయడం ద్వారా బోర్లలో నీరు సమృద్ధిగా చేరి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు బయో మినీ ఫారం పాండులను ఏర్పాటు చేయడం ద్వారా వాటిలో పంట పొలాలకు చెందిన చెత్త ఇతర మొక్కలను వేసి కాల్ చేయడం ద్వారా అవి సేంద్రియ ఎరువులుగా తయారవుతాయని ఇది ఒక రకంగా ఉపయోగపడుతుండగా మరొక విధంగా భూగర్భ జలాలు పెరగడానికి దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ ఎంపీఓ ఖాన్ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణాల భద్రతకు తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు వేయాలి

**చేవెళ్ల, నవంబరు 25 (జనంసాక్షి) :** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని గ్రామానికి వెళ్లే సీసీ రోడ్డుపై తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, బీజేపీ నాయకులు డా.మల్గారి వైభవ్ రెడ్డి లు డిమాండ్ చేశారు. ఇటీవల నిర్మించిన సిసి రోడ్డుపై స్పీడు బ్రేకర్లు వేయాలని కోరుతూ...చేవెళ్ల మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలోని సిబ్బంది రాఘవేందర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చేవెళ్ల గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న సీసీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు అత్యవసరమని పేర్కొన్నారు. ఎందుకంటే ఈ మార్గంలో మోడల్ స్కూల్, ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్, ఎస్సీ బాయ్స్ హాస్టల్ వంటి విద్యా సంస్థలకు వెళ్తున్న వందలాది మంది విద్యార్థులు ప్రతిరోజూ రాకపోకలు కొనసాగిస్తుంటారని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు మున్సిపల్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



నాయకులు భాజపా జిల్లా కౌన్సిల్ మెంబర్ శర్వ లింగం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి ఆరే పల్లి అశోక్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, స్వచ్ఛ భారత్ సెల్ జిల్లా కార్యదర్శి పీసరి శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి వడ్డే గణేష్, బిజెపి నాయకులు చాకలి శ్రీనివాస్, బీరప్ప, కరుణాకర్, రాజు, యాదయ్య, రమణమూర్తి, వెంకటేష్, జయసింహ రెడ్డి భాజపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పదివేల నిర్మాణం ఇండ్లు

**దేవరకొండ, నవంబర్ 25 (జనం సాక్షి) :** రాబోయే 3 సంవత్సరాలలో దేవరకొండ నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలకు పదివేల ఇండ్లు నిర్మించి ఇస్తామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.మంగళవారం ఆయన దేవరకొండ నియోజకవర్గ కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయంలో నేరేడుగోమ్ము, చందంపేట, చింతపల్లి మండలాలకు చెందిన 5 గ్రామాలలోని 115 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నదని తెలిపారు. ఇండ్లు అసంపూర్తిగా ఉన్న గ్రామాలలో ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పట్టాలు పంపిణీ చేస్తున్న 5 కాలనీలకు సంబంధించి మౌలిక సదుపాయాలకు అంచనాలు సమర్పించాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడారు. కాగా నేరేడు గోమ్ములో 20 మంది లబ్ధిదారులకు, ఇదే మండలం ఎనుగోతు తండాలో 25 మంది లబ్ధిదారులకు, చందంపేట మండలం, గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన



25 మంది లబ్ధిదారులకు, చింతపల్లి మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు, ఇదే మండలం నిలవలపల్లికి చెందిన 20 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను శాసనసభ్యులు పంపిణీ చేశారు. సంబంధిత మండలాల తహసిల్దారులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్ లు ,అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# గర్భిణీలకు 'అమ్మ'లా అండగా ఆరోగ్య రథం

- వారానికి రెండుసార్లు ఉచిత వైద్య రవాణా..!

**గుర్రంపోడు, నవంబర్ 25 (జనంసాక్షి) :** గుర్రంపోడు మండలంలోని గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక '102 అంబులెన్స్' సేవలు గొప్ప ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. సకాలంలో ఆసుపత్రికి చేరుకోలేక పడుతున్న ఇబ్బందులను ఈ వాహనం దూరం చేస్తూ, వారికి 'అమ్మ'లా అండగా నిలుస్తోంది.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక సేవల్లో భాగంగా, ప్రతి మంగళవారం మరియు శనివారం 102 అంబులెన్స్ మండలంలోని అన్ని గ్రామాల నుండి గర్భిణీలు, బాలింతలను గుర్రంపోడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తోంది. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, వారిని తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేర్చుతోంది. గ్రామీణ ప్రాంతాల నుండి ఆసుపత్రికి రాకపోకలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో, 102 అంబులెన్స్ సేవలు తమకు ఎంతో మేలు చేస్తున్నాయని, ఇది ప్రభుత్వ గొప్ప కార్యక్రమమని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న వారిలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ భవాని చక్రవర్తి, పి హెచ్ యన్ శారద,



సూపర్వైజర్లు విజయఅమ్మ, సైదులు గార్లు ఉన్నారు. అలాగే, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సలీం, జిల్లా మేనేజర్ మధు, హిమం పాషా, 102 పైలెట్ పి. ప్రవీణ్ కుమార్ మరియు ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు చురుకుగా పాల్గొని, ఈ సేవలు అందరికీ అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తున్నారు.

# విపణి

## బంగారం... ఎందుకీ హెచ్చుతగ్గులు?

**న్యూఢిల్లీ:**బంగారం ధరలు కొన్నిసార్లు విపరీతంగా పెరుగుతుంటాయి. కొన్ని సార్లు అమాంతం తగ్గిపోతుంటాయి. ఇలా పెరుగుతూ.. తగ్గుతూ తులం గోల్డ్ రేటు రూ. 1.20 లక్షలు దాటేసింది.ఇంతకీ గోల్డ్ రేటు పెరగడానికి కారణం ఏమిటి?, ధరలు తగ్గడానికి దోహదపడే అంశాలు ఏమిటనేది.. ఇక్కడ తెలుసుకుందాం.గోల్డ్ రేటు పెరగడానికి ప్రధాన కారణాలుద్రవ్యోల్బణం: ద్రవ్యోల్బణం పెరిగితే.. కరెన్సీ విలువ తగ్గుతుంది. ఈ సమయంలో ప్రజలు తమ డబ్బును కాపాడుకోవడానికి బంగారంపై పెట్టుబడి పెడతారు. దీనివల్ల గోల్డ్ కొనేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో పసిడి ధర అమాంతం పెరుగుతుంది. ప్రపంచ

**రాజకీయ ఉద్రిక్తతలు**

ఆర్థిక అస్థిరత: ప్రపంచ యుద్ధాలు, రాజకీయ పరిణామాలు, ఆర్థిక సంక్షోభాలు పెరిగినప్పుడు.. సురక్షితమైన పెట్టుబడి కోసం పెట్టుబడిదారులు బంగారం కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారు. ఇది కూడా బంగారం ధర పెంచడానికి కారణమవుతుంది.

**రూపాయి / డాలర్ విలువ:** రూపాయి విలువ లేదా డాలర్ విలువ తగ్గినప్పుడు కూడా ప్రజలు బంగారంపైన పెట్టుబడి పెడతారు. ఈ సమయంలో ఆయాదేశాలు దిగుమతి చేసుకునే బంగారం విలువ పెరుగుతుంది. దీంతో కొనుగోలుదారులు కూడా బంగారం కొనుగోలు చేయడానికి కొంత ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోంది.

**పండుగ సీజన్స్:** ముఖ్యంగా భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణం పండుగ సీజన్స్ అనే చెప్పాలి. ఎందుకంటే దీపావళి, ధనత్రయోదశి వంటి పండుగల సమయంలో బంగారం కొంటే మంచిదని భావించే చాలామంది ఫాల్స్ కొనుగోలు చేస్తుంటారు. పెళ్లిళ్ల సీజన్ కూడా పసిడి ధరల పెరుగుదలకు కారణమవుతుంది.

**సెంట్రల్ బ్యాంకుల కొనుగోలు:** ప్రపంచ బ్యాంకులు బంగారం నిల్వలు పెంచితే మార్కెట్లో.. గోల్డుకు డిమాండ్ పెరుగుతుంది. డిమాండ్ పెరిగితే.. ధరలు తప్పకుండా పెరుగుతాయి.

బంగారం ధరలు తగ్గడానికి కారణాలు

ఆర్థిక పరిస్థితులు: ప్రపంచ ఆర్థిక పరిస్థితి మెరుగుపడినప్పుడు పెట్టుబడిదారులు బంగారానికి ప్రత్యామ్నాయంగా.. స్టాక్ మార్కెట్, బాండ్స్ వంటి అధిక రిటర్న్ ఇచ్చే వాటిమీద పెట్టుబడి పెడతారు. దీనివల్ల గోల్డ్ కొనేవారి సంఖ్య తగ్గుతుంది. దీంతో ధరలు కూడా తగ్గుతాయి.డాలర్ విలువ: డాలర్ విలువ పెరిగినప్పుడు.. పెట్టుబడిదారులు బంగారంపై ఆసక్తి చూపరు. దీంతో గోల్డ్ రేటు తగ్గుతుంది. డాలర్ విలువ తగ్గినప్పుడు బంగారం ధర పెరుగుతుంది. ఇది తప్పకుండా గుర్తుంచుకోవాల్సిన విషయం.

**వడ్డీ రేట్లు:** యూఎస్ ఫెడరల్ రిజర్వ్ లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను పెంచితే.. డిపాజిట్లు, బాండ్స్ వైపు తిరుగుతారు. ఇది గోల్డ్ మీద ఆసక్తిని తగ్గిస్తుంది. ధరలు ఆటోమాటిక్‌గా తగ్గుతాయి.

**సెంట్రల్ బ్యాంకులు:** సెంట్రల్ బ్యాంకులు తమ వద్ద ఉన్న బంగారం నిల్వలను అమ్మినప్పుడు కూడా గోల్డ్ రేటు తగ్గుతుంది.

# టాటా సియారా





## ధర రూ.11.49 లక్షల నుంచి ప్రారంభం

**న్యూఢిల్లీ:**ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ ప్యాసింజర్స్ వెహికల్స్ తన ఐకానిక్ మోడల్ సియారాను మళ్లీ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. 1991 లో తొలిసారి విడుదలైన ఈ మోడల్‌ను.. 2003లో నిలిపివేశారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఇప్పటి అవసరాలు, హంగులతో కొత్త సియారాను మళ్లీ తీసుకొచ్చారు. అప్పటి రెట్రోలుక్‌ను కొనసాగించిన టాటా మోటార్స్.. దీన్ని 'రీబర్త్ ఆఫ్ ఎ లెజెండ్'గా అభివర్ణించింది. ఈ ఎస్‌యూవీ ధర రూ.11.49 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. డిసెంబర్ 16 నుంచి బుకింగ్స్ ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది. టాటా డీలర్‌షిప్‌ల వద్ద గానీ, ఆన్‌లైన్‌లో గానీ బుక్ చేసుకోవచ్చని పేర్కొంది. 2026 జనవరి 15 నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయని వెల్లడించింది. ఇంజిన్ విషయానికొస్తే.. కొత్త సియారా పెట్రోల్, డీజిల్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.5 లీటర్ నాచురల్లీ యాస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ టర్బోఛార్జ్‌డ్ డైరెక్ట్ ఇంజెక్షన్ పెట్రోల్, 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ ఆప్షన్లు ఇచ్చారు. 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 6 స్పీడ్ ఆటోమెటిక్, మాన్యువల్ ఆప్షన్‌తో వస్తోంది. ఇది 160 పీఎస్ పవర్‌ను 255 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 1.5 యాస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ కూడా 6 స్పీడ్ మాన్యువల్ అండ్ 7 స్పీడ్ డీసీఏతో వస్తోంది. ఇది 106 పీఎస్ పవర్, 145 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇక టర్బో డీజిల్ ఇంజిన్ 6 స్పీడ్ మాన్యువల్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌కు సపోర్ట్ చేస్తుంది. ఇది 118 పీఎస్ పవర్‌ను, మాన్యువల్‌లో 260 ఎన్ఎం, ఆటోమెటిక్‌లో 280 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఎలక్ట్రిక్ వెర్షన్ కూడా తేనున్నారు. ఇది మొత్తం ఆరు రంగుల్లో లభిస్తుంది.పనోరమిక్ సన్‌రూఫ్, పవర్డ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్స్, డ్యూయల్ జోన్ ఆటోమేటిక్ క్లయిమేట్ కంట్రోల్ వంటివి ఉన్నాయి. ఇందులో లెవల్-2 అడాస్ ప్యాకేజీ ఇచ్చారు. మొత్తం 20 కంటే ఎక్కువ భద్రతాపరమైన ఫీచర్లు ఉన్నాయి. స్టాండర్డ్‌గా ఆరు ఎయిర్‌బ్యాగులు ఉన్నాయి. సీటు బెల్టు, ఎయిర్‌బ్యాగులు మెరుగ్గా పనిచేసేందుకు సీట్‌బెల్ట్ యాంకర్ ప్రీ టెన్షనర్లు అమర్చారు. దీని భద్రతను పరీక్షించేందుకు టాటా సియారాను మరో సియారాతో రియల్ లైఫ్‌లో ఢీకొట్టించారు. ఇది 5 స్టార్ రేటింగ్ మించిన భద్రతను కలిగి ఉంటుందని కంపెనీ పేర్కొంది. డాల్బీ అట్మోస్ సౌండ్ సిస్టమ్, ఇన్‌బిల్ట్ 5జీ కనెక్టివిటీ వంటి ఫీచర్లతో దీన్ని తీసుకొచ్చారు. హ్యుందాయ్ క్రెటా, మారుతీ గ్రాండ్ విటారా, హోండా ఎలివేట్ వంటి మధ్య తరహా స్పోర్ట్ వినియోగ వాహనాలతో పోటీ పడబోతోంది.

## 25,900 దిగువకు నిఫ్టీ

### మూడో రోజూ నష్టాల్లో సూచీలు..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిశాయి. రోజంతా మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీలు.. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా నష్టాలు చవిచూశాయి. నిఫ్టీ నవంబర్ సిరీస్ ఎఫ్అండ్ఓ ఎక్స్‌పైరీ కూడా మరో కారణంగా నిలిచింది. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,900 దిగువకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 85,008.93 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,900.71) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,536.73 - 85,110.24 మధ్య కదలాడింది. చివరికి 313.70 పాయింట్ల నష్టంతో 84,587.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 74.70 పాయింట్ల నష్టంతో 25,884.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.20గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీఎంపీవీ, ట్రెంట్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, ఎస్‌బీఐ, టాటా స్టీల్, ఎటెర్నల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4135 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.50 | ₹ 6.52 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 1,16,450 (22 క్యారెట్లు) | ₹ 1,27,040 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్

₹ 1,74,000

## ఏఐ హైప్ కాదు.. ఎంతో సమయం ఆదా!




న్యూఢిల్లీ: కృత్రిమ మేథ (ఏఐ) అంటే ఏదో హైప్ కాదని, దీని వల్ల ఎంతో సమయం అవుతోందని లాజిస్టిక్స్ టెక్ సంస్థ షిప్‌రాకెట్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో సాహిల్ గోయల్ తెలిపారు.దాన్ని చెడుగా భావించకుండా, సద్వినియోగం చేసుకోవడం మంచిదని పేర్కొన్నారు.ప్రతి పరిశ్రమలో కీలక మార్పులు తెచ్చే సత్తా ఏఐకి ఉందనే విషయం గుర్తెరగాలని ఆయన చెప్పారు. ఏఐ కంపెనీల వేల్యుయేషన్లపై విమర్శలు, ఇది ఎప్పుడైనా పేలిపోయే బుడగలాంటిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో గోయల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఏఐ వేల్యుయేషన్స్ అనేవి మార్కెట్‌కి సంబంధించినవని, దీన్ని విస్తృత ఉపయోగాల గురించి వేరుగా చర్చించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. దీర్ఘకాలంలో ఏఐ సాధనాలు మనకు అనుకూలంగా పని చేస్తాయన్నారు. కృత్రిమ మేథతో రోబోటిక్స్‌లో కూడా విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని గోయల్ తెలిపారు.

## జీసీసీ దేశాల్లోకి విస్తరించనున్న ఆర్ఎన్ఐటీ

న్యూఢిల్లీ: ఏఐ ఆధారిత పరిపాలన, వాణిజ్య ఆటోమేషన్ సొల్యూషన్స్‌లో ప్రత్యేకత సాధించిన భారతీయ కంపెనీ అయిన ఆర్ఎన్ఐటీ ఏఐ సొల్యూషన్స్ లిమిటెడ్ సౌదీ అరేబియాకు చెందిన డిజిటల్ మార్పు పరిష్కారాల ప్రొవైడర్ అయిన అజ్నిహత్ అల్‌నజా గ్రూప్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది.3 మిలియన్ డాలర్ల విలువైన ఈ ఒప్పందంతో ఆర్ఎన్ఐటీ జీసీసీ రంగంలోకి అడుగుపెట్టినట్లయింది. ఏఐ ఆధారిత పాలనా ప్లాట్‌ఫాంలు, వాణిజ్య ఆటోమేషన్, ముఖ గుర్తింపు పరిజ్ఞానం, జెనరేటివ్ ఏఐ, కన్వర్సేషనల్ ఏఐ పరిష్కారాలు, ఐఓటీ ఆధారిత పారిశ్రామిక వ్యవస్థలు, ఓపెన్ సోర్స్ డిజిటల్ మార్పు ఫ్రేం వర్కులో తన అనుభవాన్ని ఆర్ఎన్ఐటీ అందిస్తుంది. అజ్నిహత్ అల్‌నజా గ్రూప్ స్థానిక మార్కెట్‌ను అర్థం చేసుకోవడం, కస్టమర్ ఎంగేజ్‌మెంట్ సపోర్ట్, ప్రాంతీయ వ్యాపారాభివృద్ధి సామర్థ్యాలను అందిస్తుంది.విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల కోసం ఫేసిఫై ఈఆర్‌పీ ఐడెంటిఫికేషన్ సూట్, ఆర్ఎన్ఐటీ-ఎన్ఐఏ ఏఐ ప్లాట్‌ఫాంలు, ఓపెన్ సోర్స్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సిస్టంలు, ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్ ఇంజిన్లు, ఏఐ ఆధారిత నిర్ణయాలకు మద్దతు తెలిపే టూల్స్ లాంటివాటిపై ఈ భాగస్వామ్యం ప్రధానంగా దృష్టిపెడుతుంది.

# త్రిముఖ వ్యూహం

- బెంగాల్‌పై బీజేపీ ఫోకస్!
- 5 జోన్లు, 12 మంది లీడర్స్..



**న్యూఢిల్లీ:**బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన కమలం పార్టీ పశ్చిమ బెంగాల్‌పై ఫోకస్ పెట్టింది. వచ్చే ఏడాది ప్రథమార్థంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కసరత్తు ప్రారంభించింది.బిహార్ ఎన్నికలు ముగిసిన వెంటనే బెంగాల్ ఎన్నికల ప్రచార కార్యాచరణ చేపట్టింది. ఎన్నికలకు 5 నెలలు ముందుగానే ప్రచార వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని ఐదు జోన్‌లుగా విభజించి, ఆరు రాష్ట్రాల నుంచి 12 మంది సీనియర్ నాయకులకు ప్రచార బాధ్యతలు అప్పగించింది.పశ్చిమ బెంగాల్‌లోనూ జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తామని బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బిహార్ విజయం బెంగాల్‌లో గెలుపునకు బాట వేసిందని వ్యాఖ్యానించారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కూడా ఇదేరకమైన వ్యాఖ్యలు చేశారు. తమ తదుపరి లక్ష్యం బెంగాల్‌లో కాషాయ జెండా ఎగురవేయడమేనని ఉద్ఘాటించారు. బెంగాల్‌లో అరాచక పాలనకు చరమగీతం పాడతామని ప్రతిన బూనారు. వీరి మాటలను బట్టి చూస్తేనే అర్థమవుతుంది.. బెంగాల్ ఎన్నికలను బీజేపీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో.బెంగాల్‌లో ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పదిహేనేళ్ల పాలనకు ముగింపు పలికి అధికారాన్ని దక్కించుకోవాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందుకోసం క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. పశ్చిమ బెంగాల్‌ను 5 అధిక ప్రాధాన్యత గల జోన్‌లుగా విభజించి.. ప్రతి జోన్‌కు ఒక మంత్రిని, ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని నియమించారు. వీరంతా ఎన్నికల వరకు బెంగాల్‌లోనే మకాం వేస్తారు. బీజేపీ క్షేత్రస్థాయి నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, బూత్-స్థాయి యంత్రాంగాన్ని ఏకీకృతం చేయడం, తృణమూల్ కాంగ్రెస్ బలమైన కోటల్లోకి ప్రవేశించడం వంటి లక్ష్యాలతో వీరు పనిచేస్తారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఏప్రిల్-మే నెలల్లో జరగనున్నాయి.

రాఢా-బంగా జోన్ (పురులియా-బర్ధమాన్)

పురులియా, బర్ధమాన్‌లో తమ పార్టీ ఉనికిని పెంచుకోవాలని బీజేపీ భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లోగా సంస్థాగతంగా బలపడాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. దీంతో ఈ జోన్‌కు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పార్టీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) పవన్ సాయిని పర్యవేక్షుడిగా బీజేపీ అధినాయకత్వం నియమించింది. ఉత్తరాఖండ్ మంత్రి ధన్ సింగ్ రావత్ సహా-పర్యవేక్షుడిగా బాధ్యతలు అప్పగించింది.

హౌరా-హూగ్లీ-మేదినీపూర్ జోన్

హౌరా-హూగ్లీ పర్యవేక్షణను ఢిల్లీ సంస్థాగత మంత్రి పవన్ రాణా చూసుకుంటారు. ఆయనకు హరియాణాకు చెందిన సీనియర్ సంజయ్ భాటియా సహకారం అందిస్తారు. మేదినీపూర్ బాధ్యతలు ఉత్తరప్రదేశ్ మంత్రి జేపీఎస్ రాథోడ్‌కు కట్టబెట్టారు. టీఎంసీ- బీజేపీ మధ్య ఘర్షణలతో రాజకీయంగా సున్నితమైన ప్రాంతంగా మేదినీపూర్‌ను పరిగణిస్తున్నారు. బీజేపీ నేత సువేందు అధికారి ప్రభావం ఇక్కడ ఎక్కువగా ఉందన్న ప్రచారం జరుగుతోంది.

కోల్‌కతా మెట్రోపాలిటన్ సౌత్ 24 పరగణాలు

బీజేపీ అత్యంత కఠినమైన ప్రాంతాలలో ఒకటైన ఈ బెల్ట్‌ను హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ కార్యదర్శి ఎం. సిద్ధార్థన్ పర్యవేక్షిస్తారు. మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సి.టి. రవి ఆయనతో కలిసి పని చేస్తారు. ఈ జిల్లాల్లో చాలా కాలంగా తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా ఇక్కడ పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.

నబద్వీప్ నార్త్ 24 పరగణాలు

ఆంధ్రప్రదేశ్ బీజేపీ కార్యదర్శి మధుకర్ నూకల ఈ ప్రాంతంలో కాషాయ పార్టీ ప్రచార బాధ్యతలు చూస్తారు. యూపీ మంత్రి సురేష్ రాణా సహ-ఇన్‌చార్జ్‌గా ఉంటారు. సరిహద్దు జిల్లా అయిన నార్త్ 24 పరగణాలను రాజకీయంగా వ్యూహాత్మక ప్రాంతంగా పరిగణిస్తారు. ఇక్కడ సంస్థాగతంగా బలపడాలని బీజేపీ భావిస్తోంది.

ఉత్తర బెంగాల్ (మాల్డా-సిలిగురి డివిజన్)

అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ కార్యదర్శి అనంత్ నారాయణ్ మిశ్రాకు మాల్డా ప్రాంత పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. కర్ణాటకకు చెందిన అరుణ్ బిన్నాడి.. సిలిగురి ప్రాంతం బాధ్యతలు నిర్వహిస్తారు. బీజేపీ సాంప్రదాయ మద్దతు స్థావరాలలో ఒకటిగా పరిగణించబడే ఉత్తర బెంగాల్ ప్రాంతం అంతటా మాజీ కేంద్ర మంత్రి కైలాష్ చౌదరి చురుకైన పర్యవేక్షక పాత్రను పోషించనున్నారు.

## మహిళపై వేధింపులు అవాస్తవం

### షాంఘై ఎయిర్‌పోర్ట్‌లో ఘటనపై స్పందించిన చైనా



**బీజింగ్:**అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన మహిళను చైనా అధికారులు షాంఘై విమానాశ్రయంలో 18 గంటల పాటు అక్రమంగా నిర్బంధించిన ఘటనలో చైనా స్పందించింది. షాంఘై విమానాశ్రయంలో భారతీయ మహిళను వేధించారనే ఆరోపణలను చైనా ఖండించింది.థాంగ్డోక్‌కు ఎదురైన అనుభవంపై స్పందన కోరగా, చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ ఆ మహిళ ఆరోపించినట్లుగా ఎటువంటి తప్పనిసరి చర్యలు, నిర్బంధం లేదా వేధింపులకు లేవని పేర్కొన్నారు.లండన్ నుంచి జపాన్‌కు ప్రయాణిస్తున్నకి షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో భారతీయ మహిళలను అడ్డుకున్న దుమారం రేగిన ఒక రోజు తరువాత డ్రాగన్ కంట్రీ దీనిపై వివరణ ఇచ్చింది. నవంబర్ 21న లండన్ నుండి జపాన్‌కు ప్రయాణిస్తున్న యూకేకి చెందిన భారతీయ పౌరురాలు పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డాక్, పాస్‌పోర్ట్‌లో జన్మస్థలం అరుణాచల్ ప్రదేశ్ అని పేర్కొనడంపై ఎయిర్‌పోర్ట్ ఇమ్మిగ్రేషన్ సిబ్బంది తనను ఆపారని తెలిపింది. చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు తీసుకున్న చర్యలు చట్టాలు , నిబంధనల ప్రకారం ఉన్నాయని పేర్కొంటూ ఈ సందర్భంగా వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చింది.కాగా అరుణాచల్ చైనా భూభాగం అంటూ షాంఘైలో విమానంలో దిగిన థాంగ్లో పాస్‌పోర్ట్‌ను చూసిన చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు అమె పట్ల దురుసుగా ప్రవర్తించారు. జన్మస్థలం అరుణాచల్ ప్రదేశ్ అని గుర్తించిన వెంటనే అరుణాచల్ ప్రదేశ్ చైనాలో భాగం, కనుక ఇండియన్ పాస్‌పోర్ట్ చెల్లదని వాదించి అవమానించి వేధింపులకు గురిచేశారు. తదుపరి విమానం ఎక్కకుండా, కనీసం ఆహారం ఇవ్వకుండా అడ్డుకున్నారు. దీంతో ఆమె కొత్త టికెట్ కొనుగోలు చేయాల్సి వచ్చింది. దీంతో ఆమె థాంగ్‌డోక్ తన స్నేహితుడి ద్వారా షాంఘైలోని భారతీయ కాన్సులేట్‌కు సమాచారం అందించింది. భారతీయ అధికారుల జోక్యం తర్వాత ఆమెను రాత్రి ఆలస్యంగా విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన సంగతి తెలిసిందే.

## నన్ను చాలెంజ్ చేస్తే.. బీజేపీ పునాదులు కదులుతాయ్..

గుప్పించారు."అక్రమ బంగ్లాదేశీయులను" తొలగించడమే లక్ష్యమైతే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు నిర్వహిస్తున్నారని మమత ప్రశ్నించారు. అంటే పార్టీ "డబుల్ ఇంజిన్ పాలిత రాష్ట్రాల్లో కూడా చొరబాటుదారులు ఉన్నారని అంగీకరిస్తుందా అని ఆమె ఎద్దేవా చేశారు. తానుఒక దేశంగా బంగ్లాదేశ్‌ను ప్రేమిస్తున్నాననీ తమ భాషా ఒకటేనని చెప్పారు. ఏదో ఒకరోజు తనను కూడా బంగ్లాదేశీ అని పిలుస్తారని విమర్శించారు. ఈ రాష్ట్రం నుంచి ఈ జాబితా ప్రకారమే 2024లో ప్రధాని మోదీ ఓట్లు గెల్చుకున్నారు. మరి ఆ ఓట్లు తీసేస్తే కేంద్ర ప్రభుత్వం కూడా తొలగించాలా కదా అన్నారు. అసలు సర్ నిర్వహణకు ఎందుకు ఇంత తొందర పడుతున్నారని సీఎం మమత ప్రశ్నించారు."నేను ఇక్కడ ఉన్నంత వరకు, వారు మిమ్మల్ని వెళ్లగొట్టడానికి నేను అనుమతించను. ఎవరూ మిమ్మల్ని వెళ్లగొట్టలేరు" అంటూ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇక్కడ బంగ్లాదేశీయులే సమస్య అయితే, మధ్యప్రదేశ్ , యుపీలో ఎందుకు నిర్వహిస్తున్నారు? అని మమతా అటు ఈసీపైనా, ఇటు బీజేపీపైనా నిప్పులు చెరిగారు.కాగా ఇటీవలి బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం తరువాత బిహార్ గెలిచేశాం. ఇక పశ్చిమ బెంగాల్ వంతు అని బీజేపీ నేత గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# సింగర్ జుబిన్ గర్గ్‌ది హత్యే

- ప్రమాదవశాత్తు మరణం కాదు
- సింగర్ కేసులో సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ:**అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సంచలన ప్రకటన చేశారు. సింగర్ జుబిన్ గర్గ్ ప్రమాదవశాత్తు మరణం కాదని.. అదొక హత్య అని మంగళవారం అసెంబ్లీలో ప్రకటించారు.అయితే ఈ హత్యకు గల కారణం కచ్చితంగా రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తుందని పేర్కొన్నారు.అస్సామీస్‌తో పాటు బాలీవుడ్‌లోనూ పలు చిత్రాల్లో పాటలు పాడిన జుబీన్ సెప్టెంబర్ 19వ తేదీన సింగపూర్‌లో అనుమానాస్పద రీతిలో మృతి చెందిన విషయం తెలిసిందే. తమ కల్చర్‌ను ఖండాంతరాలు దాటించిన గాయకుడి మరణాన్ని అస్సాం ప్రజలు ఏమాత్రం తట్టుకోలేకపోయారు. అయితే ఈ కేసులో కుటుంబ సభ్యుల అభ్యంతరాల నేపథ్యంలో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయించింది హిమంత ప్రభుత్వం.జుబిన్ గర్గ్ హత్య కేసు అంశంపై చర్చించాలని అసెంబ్లీలో ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో ఈ కేసు పురోగతిపై అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. జుబిన్ అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మరణించలేదని.. ఆయనను కుట్రపూరితంగా హత్య చేశారన్నారు. ప్రాథమిక దర్యాప్తులో ఇది వెల్లడైందని.. నేరం వెనక ఉన్న ఉద్దేశం ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేస్తుందని హిమంత తెలిపారు. నిందితులలో ఒకరు ఆయనను హత్య చేయగా.. మిగిలినవారు అతడికి సహకరించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఈ హత్యతో సంబంధమున్న ఐదుగురు వ్యక్తులపైనా పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. డిసెంబర్‌లో హత్య కేసులో ఛార్జ్‌షీట్ సమర్పించిన తర్వాత ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడిస్తారన్నారు.ప్రత్యేక దర్యాప్తు బృందం మొదటి మూడు రోజుల్లోనే హత్య కేసు నమోదు చేసింది. మరోవైపు జుబిన్ మరణంపై దర్యాప్తు చేస్తున్న ఏకసభ్య కమిషన్ వాంగ్మూలాలు నమోదు చేయడానికి, మరిన్ని సాక్ష్యాలను సమర్పించడానికి దర్యాప్తును డిసెంబర్ 12 వరకు పొడిగిస్తున్నట్లు సోమవారం వెల్లడించింది. ఈ కేసుపై సింగపూర్ పోలీసులు కూడా దర్యాప్తు చేస్తున్నారు. అయితే అక్కడి పోలీసులు మాత్రం మృతిలో ఎలాంటి అనుమానాలు లేవనే అంటున్నారు. ఈ నెల మొదట్లో జుబిన్‌కు సంబంధించిన పోస్ట్‌మార్టం, టాక్సాలజీ నివేదికలను అస్సాం పోలీసులకు పంపించారు కూడా .సింగపూర్‌లో స్కూబా డైవింగ్ చేస్తూ అనూహ్య రీతిలో ప్రాణాలు కోల్పోయినట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే ప్రమాదానికి గురైన జుబిన్‌ను సింగపూర్ ఆసుపత్రికి తరలించారని, అక్కడే ఆయన మృతి చెందినట్లు తర్వాత వార్తలు వచ్చాయి. మరోవైపు.. జుబిన్ బ్యాండ్‌మేట్ శేఖర్‌జ్యోతి గోస్వామి తన వాంగ్మూలంలో సంచలన ఆరోపణలు చేశారు. గాయకుడికి ఆయన మేనేజర్, ఫెస్టివల్ ఆర్గనైజేషనర్ విష మిచ్చి దాన్ని ప్రమాదకరంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి ఉండొచ్చని అనుమానాలు వయక్తం చేశారు. జుబిన్ నోరు, ముక్కు నుంచి నురగ గమనించానని.. అయినా కూడా మేనేజర్ ఏమాత్రం కంగారు పడలేదని.. తీరికగా వైద్యం అందించారని ఆరోపించారు. ఈ వాంగ్మూలంపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## నా భర్తొక నార్సిసిస్ట్, తీవ్ర హింస

: మాజీ మిస్ ఇండియా

ముంబై: ప్రముఖ బాలీవుడ్ నటి, మాజీ మిస్ ఇండియా, మిస్ యూనివర్స్ రన్నరప్ సెలీనా జైట్లీ విడాకులకు సిద్దమైంది. భర్త పీటర్ హాగ్‌పై గృహ హింస కేసు దాఖలు చేసి, అతని వల్ల కోల్పోయిన ఆదాయం రూ.50 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు నవంబర్ 21న ముంబై కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఆస్ట్రియన్ వ్యాపారవేత్త అయిన హాగ్‌కు నోటీసు జారీ అయినట్టు తెలుస్తోంది.తన భర్త తనను తాను గొప్పగా ఊహించుకుంటాడని (నార్సిసిస్ట్), స్వార్థపరుడని సెలీనా ఆరోపించారు. పిల్లల పట్ల ప్రేమలేదని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తనను తీవ్ర భావోద్వేగ, శారీరక, లైంగికంగా వేధింపులకు గురిచేశాడని తెలిపారు. అంతేకాదు ఆస్ట్రియాలో విడాకుల కోసం దాఖలు చేశాడని కూడా ఆమె ఆరోపించింది. ఈ కారణంగానే తాను ఇంట్లోనుంచి పారిపోయి భారతదేశానికి తిరిగి రావాల్సి వచ్చిందని ఆమె వెల్లడించారు.ఈ నేపథ్యంలోనే సెలీనా తనకు నెలకు రూ. 10 లక్షల భరణం కోరింది. ముంబైలోని తన నివాసంలోకి ప్రవేశించకుండా అతడిని నిరోధించాలని కోర్టును అభ్యర్థించింది. ప్రస్తుతం ఆస్ట్రియాలో హాగ్‌తో నివసిస్తున్న వారి ముగ్గురు పిల్లల కస్టడీ కూడా తనకు రావాలని పిటిషన్‌లో కోరింది. పిల్లలు పుట్టిన తరువాత ఏదో ఒక సాకుతో తనను పనిచేసుకోనీయకుండా అడ్డుపడ్డాడని.. తన ఆర్థిక స్వేచ్ఛను, గౌరవాన్ని హరించాడని ఆరోపించింది. అప్పుడప్పుడు చిన్న, చిన్న ప్రాజెక్టులను మాత్రమే చేయగలిగానని వెల్లడించింది.కాగా, 2010లో నటి సెలినా జైట్లీ హాగ్‌ను పెళ్లాడింది. వీరికి విన్‌స్టన్, విరాజ్, ఆర్థర్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. మార్చి 2012లో మగపిల్లలు (ట్విన్స్) పుట్టారు. తిరిగి ఏదేళ్ల తరువాత మళ్లీ ఇద్దరు కవల అబ్బాయిలకు జన్మనిచ్చింది, వారిలో ఒకరు హైపోప్లాస్టిక్ గుండె కారణంగా మరణించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి

- **పోలీస్ శాఖ నుంచి రక్షణ చర్యలు .. రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 25 (జనంసాక్షి):**
రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఇందులో పోలీస్ కమిషనర్ సిపి గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ .. భద్రత చర్యలు అనే అంశంపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పవర్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలు అధికంగా అవుతున్న ప్రాంతాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, సిపి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పోలీస్, మున్సిపల్, నేషనల్ హైవే ఆర్అండ్బి ఆర్టిసి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇందులో ప్రజలు కూడా సహకరించాలన్నారు. వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో వాటి నియంత్రణకు భద్రత చర్యలు చేపడతామన్నారు. ఇందుకు అవసరమైన చోట ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలనీ, అందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు అనుమతిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తానికి రోడ్డు ప్రమాదాలు లేని జిల్లాగా కరీంనగర్ జిల్లాను అధికారులంతా సమిష్టిగా తీర్చిదిద్దాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు బహుముఖవ్యూహం.. కరీంనగర్ సిపి గౌష్ ఆలం.**

జిల్లాలో ఆయా రహదారులపై రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ తరఫున బహుముఖ వ్యూహం అమలు చేస్తున్నామని, ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ సిపి గౌష్ ఆలం పేర్కొన్నారు. కరీంనగర్ టు హైదరాబాద్, వరంగల్ రూటు జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి రూట్లో రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ఆయా రహదారుల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించామని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలీస్ శాఖ నుంచి పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని దీనివల్ల కొంత వరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేశామని చెప్పారు. ఈ ప్రమాదాలకు ముఖ్య కారణం అతివేగం, నిర్లక్ష్యంగా మద్యం తాగి డ్రైవింగ్ చేయడమేనని తెలిపారు. కరీంనగర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ అన్ని పని చేసేలా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎక్కడ ఏం అవసరం ఉన్నా అధికారులు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. కళాశాల విద్యార్థులు, స్కూల్ పిల్లలు ఎవరైనా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా అనుమతించబడిన వేగం వరకే వాహనాలు నడపాలని అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి ఫైన్ విధిస్తున్నామని తెలిపారు. అదే విధంగా రోడ్డుపైన వాహనాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం ఉండదని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలు నివారణకే డిజిపి శివదర్ రెడ్డి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా చేపడుతున్నామని సిపి తెలిపారు. జాతీయ రహదారిపై పరిమితికి లోబడి వాహనం వేగం ఉండాలని పరిమితికి మించి వాహనాన్ని నడిపినట్లయితే స్పీడ్ గన్ ద్వారా గుర్తించి సిబ్బంది జరిమానా వేస్తామని చెప్పారు. వాహన దారులు కచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఏసీపీలు విజయ కుమార్, వెంకటస్వామి, శ్రీనివాస్ జి, యాదగిరి స్వామి, పలువురు సిఐలు, ఎస్సైలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ముత్తారం నవంబర్ 25(జనంసాక్షి) :** ముత్తారం మండలం పారుపల్లి,ముత్తారం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు మంగళవారం పరిశీలించి.రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రైస్ మిల్లులకు తరలించాలని,కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు విక్రయించిన వరి ధాన్యం సంబందించిన చెల్లింపులు త్వరగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు.సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు.హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం తహశీల్దార్ మసుధన్ రెడ్డి,కలెక్టర్ సీసీ రాజేంద్రప్రసాద్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు

## మేడిపల్లి సత్యానికి సిరాజ్ హుస్సేన్ ఘన సన్మానం

**రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతుందని ధీమా**



**కరీంనగర్, నవంబర్ 25(జనంసాక్షి) :**
నూతనంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడి పల్లి సత్యాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ సోమవారం రాత్రి కరీంనగర్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. డీసీసీ అధ్యక్షుడి చేతికి దట్టి కట్టి, శాలు వా కప్పి, మేడిపల్లి సత్యం చిత్రపటాన్ని బహూకరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ మాట్లాడుతూ, మేడి పల్లి సత్యం నాయకత్వంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని, రాబోయే స్థానిక సంస్థలు, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ జెండా గెలుపు జెండాగా రెపరెపలాడు తుందని ధీమా వ్యక్తం చేశారు. యువత, విద్యావంతుడు, సమర్థుడైన నాయకుడికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కడం పార్టీలో సమన్యాయం పాటించిన నిదర్శనమని కొనియాడారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న మేడిపల్లి సత్యం.. డీసీసీ అధ్యక్షుడిగా కూడా సమర్థవంతంగా పనిచేసి పార్టీని ఆదర్శవంతంగా ముందుకు తీసుకెళ్తారని నమ్మకం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లాలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలను సన్నద్ధం చేస్తారని, పార్టీ జెండా గెలుపు జెండాగా ఎగరడం ఖాయమని సిరాజ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆయిల్ పాం సాగుపై దృష్టి పెట్టండి: అదనపు కలెక్టర్

**బోయినపల్లి:** రైతులు ఆయిల్ పాం సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. మంగళవారం బోయినపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించి, భూ భారతి కింద వచ్చిన దరఖాస్తుల వివరాలు ఆరా తీశారు. అనంతరం స్తంభంపల్లి, అనంతపల్లి, కోరెం, తడగొండ, బోయినపల్లి, కొదురుపాక, మాన్వాడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్, నిర్వాహకులతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ పాం సాగు రైతులకు ఎంతో లాభదాయకమని, దీర్ఘకాలిక ఆదాయం అందిస్తుందని తెలిపారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు

- **కరీంనగర్ నియోజక వర్గంలోని మహిళా సంఘు సభ్యులకు మంజూరైన కోటి 26 లక్షల చెక్కు అందజేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే**



**కరీంనగర్, నవంబర్ 25 (జనంసాక్షి) :**
మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఏంపిడివో కార్యాలయంలో కరీంనగర్ నియోజక వర్గంలోని మహిళా సంఘ సభ్యులకు మంజూరైన వడ్డీలేని ఋణం 1.26 లక్షల చెక్కును సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని వడ్డీలేని ఋణాలు మంజూరు చేసి ఆదుకుంటుందని ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని, మహిళా సంఘాల తరఫున ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరుగుతుందని ఈ విధంగా అనేక రకాలుగా మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే మాట్లాడుతూ... బ్యాంక్ లింకేజీ లో కరీంనగర్ జిల్లాను రాష్ట్రంలోనే ముందుండేలా కృషి చేస్తున్నామని ఈ రుణాలు సక్రమంగా వినియోగించి మహిళలు ఆర్థికంగా ఎదిగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో మహేశ్వర్, డిపిఎం తిరుపతి, ఎంపిడివో సంజీవ రావు, ఏపిఎంలు, సిసి లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలకు రూ.8.12 కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ





- **ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని విప్ ఆది శ్రీనివాస్ పిలుపు**
- **కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం లక్ష్యం**
- **రూ.150 కోట్లతో వేగంగా రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు**
- **భీమేశ్వర ఆలయంలో విప్, కలెక్టర్ ప్రత్యేక పూజలు**

**వేములవాడ, నవంబర్ 25 (జనంసాక్షి) :**
మహిళలు ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద జిల్లాలోని 8,871 స్వయం సహాయక సంఘాలకు రూ.8.12 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కులను మంగళవారం వేములవాడ పట్టణంలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు మూడు విడతల్లో జిల్లాలో 7,802, 8,552, 8,871 సంఘాలకు మొత్తం రూ.27 కోట్లకుపైగా వడ్డీలేని రుణాలు అందించామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కింద జిల్లాకు రూ.100.10 కోట్లు చెల్లించామని, ఇప్పటిదాకా 1.14 లక్షల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని, మిగతావారికి త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజే మహాలక్ష్మి పథకం ప్రారంభించి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిందని, జిల్లాలో 3.42 కోట్ల జీరో టికెట్లపై రూ.131.83 కోట్లు మహిళలు ఆదా చేసుకున్నారని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కింద 20.59 లక్షల బిల్లులకు రూ.84.80 కోట్లు మాఫీ చేశామని, ఏప్రిల్ నుంచి 1.94 లక్షల మంది పేదలకు నెలకు 3,696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. రూ.150 కోట్లతో వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, జిల్లాలో రూ.700 కోట్లకుపైగా పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారని తెలిపారు. మూలవాగు బ్రిడ్జి, ఆలయం నుంచి రోడ్డు విస్తరణ పనులు కూడా త్వరగా పూర్తవుతాయని హామీ ఇచ్చారు.
ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక ఉన్నతితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశంతో ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తులు, ఇందిరమ్మ ఇళ్లు, కొనుగోలు కేంద్రాలు మహిళల పేరిటే ఇస్తున్నామని, ఇప్పుడు 15-18 ఏళ్ల కిశోరీలు, 60 ఏళ్లు పైబడిన వారు కూడా ఎస్హెచ్జీల్లో చేరే అవకాశం కల్పించామని వివరించారు. రుణ బీమా, ప్రమాద బీమా కింద ఇప్పటివరకు 112 మందికి రూ.2 లక్షల వరకు, ఐదుగురికి రూ.10 లక్షల చొప్పున చెల్లించామని తెలిపారు.
అనంతరం విప్ ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూపారెడ్డి, ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మానేరు వాగు చెక్ డ్యామ్ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

- **చెక్ డ్యామ్ ను పెల్చివేసిన ఇసుక మాఫియా: మాజీ మంత్రి హరీష్ రావు**
- **పాల్గొన్న మాజీ మంత్రి గంగుల, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**



**జమ్మికుంట, నవంబర్ 25 (జనంసాక్షి):**
జమ్మికుంట మండలం కేంద్ర లోని తనుగుల గ్రామ శివారులోని మానేరు నదిపైన ఇటీవల కూలిపోయిన చెక్ డ్యాంను మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు, పలువురు ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... 24 కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్ డ్యామ్ ను ఇసుక మాఫియా చెందిన కొందరూ చెక్ డ్యామ్ ను ఉద్దేశ్యపూర్వకంగా కూల్చివేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్ల కూల్చి వేతలు పరిపాటిగా మారిందాన్నారు. గతంలో హుస్సేన్మియా వాగు, పై అదే విధంగా నిర్మల్ జిల్లా స్వర్ణ వాగుపై పెల్చివేశారు. ప్రస్తుతం మానేరునదిపై చెక్ డ్యామ్ పెల్చివేశారన్నారు. ఆనాడు రైతు సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 24 కోట్ల తో ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్ ను రాత్రికి రాత్రే ఇసుక మాఫియా ముసుగులో పెల్చివేశారాన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒక చెక్ డ్యామ్ కూడా కట్టలేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో 12వేల, చెక్ డ్యామ్ లు, 44వేల చెరువులు, కుంటలకు మరమ్మతు పనులు చేశామన్నారు. హైదరాబాద్ లో హైడ్రా పేరుతో పేద రైతుల ఇండ్లను కూల్చి వేస్తున్నారని ఆరోపణలు చేశారు. మానేరుపై చెక్ డ్యామ్ కూల్చి మూడు రోజులైనా ఇప్పటి వరకూ కూల్చిన వారిని పట్టుకోలేదన్నారు. చెక్ డ్యామ్ ను కట్టిన రాఘవ కన్ స్ట్రక్షన్ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో డ్రామా కంపనిగా మారిందాన్నారు. రెండేళ్ల పాలనలో 12 లక్షల ఎకరాలు కాదు, ఒక్కలక్ష ఎకరాలకు సాగు ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే ఆనాడు కాంగ్రెస్నే కుట్రలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చి వేయవచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. గతంలో హుస్సేన్ మియా పై చెక్ డ్యామ్ లు పేల్చి నప్పుడు చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితులు వచ్చేవి కావని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందిన రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్లో ఘనంగా థాంక్స్ గివింగ్ మహోత్సవం

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్రెడ్డి**




**కరీంనగర్, నవంబర్ 25 (జనంసాక్షి) :**
విద్యార్థులకు నైతిక విలువలను నేర్పడం చాలా విశిష్టమైనదని, నైతిక విలువలు నేర్పడం ద్వారా వారికి ఈ సమాజంలో పలు అంశాల పట్ల నిర్ణయం తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్ (ఎస్6క్యాంపస్) లో ఏర్పాటు చేసినటువంటి థాంక్స్ గివింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు పలు అంశాలను నైతికంగా బోధించాలని, ఏం చేయాలి .. ఏం చేయవద్దు అని విషయాలను మనకు చాలా జాగ్రత్తగా సంక్షిప్తంగా తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందని వారు చెప్పారు. నేటి కాలంలో చాలామంది విద్యార్థులు అనేక వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అద్భుతమైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తకం పఠనం ద్వారా విద్యార్థులకు అనేక నామాలతో పాటు జ్ఞాపక శక్తి సైతం పెరుగుతుందని గుర్తు చేస్తూ విద్యార్థులు ఎటువంటి ఆటంకం లేకుండా చదువులోని విషయాలను చాలా చక్కగా ప్రయోగాత్మకంగా నేర్చుకొని ఎరుగుదలకు సహకరిస్తున్నటువంటి వారందరికీ కృతజ్ఞతలు తెలియపరచాలని చెప్పారు. ప్రధానంగా పాఠశాలలో ఉపాధ్యాయులకు యజమాన్యానికి ఇంటిలో తల్లిదండ్రులకు సోదరులకు పరిశ్రమలో కార్మికులకు సమాజంలో సాయం చేసే వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయాలని కృతజ్ఞతలు తెలియజేయడం ద్వారా బంధుత్వంతో పాటు ఆప్యాయత పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు వేడుకలలో భాగంగా ప్రాంగణంలో అద్భుతంగా వివిధ అంశాలను ప్రదర్శించి కృతజ్ఞత భావం ప్రాముఖ్యతను రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు అంశాలు, తెలిపినటువంటి విషయాలు ఆసక్తిని పెంచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సత్యంకు ఘనంగా సన్మానం

- **విద్య వైద్యం మౌలిక వసతులకు ఎమ్మెల్యే సత్యం చేస్తున్న కృషి మరువలేనిది**
- **కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్.డి.అంజిరెడ్డి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 25 (జనంసాక్షి):**
ఇటీవల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మంగళవారం రోజు కరీంనగర్ సాయి బాలాజీ నగర్లో కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి ఘనంగా సన్మానించారు. పూలదండ వేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోటా రెసొనెన్స్ జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ... మేడిపల్లి సత్యం రాజకీయాల్లో ప్రజాకర్షక నాయకుడిగా, అభివృద్ధి పట్ల కట్టుబాటుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఆయనకు రావడం ఆనందకరమని, ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి జిల్లాలో పార్టీ శక్తిని పెంచుతారనే నమ్మకం ఉందన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధి కోసం సత్యం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించిన అంజి రెడ్డి ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు చూపే నేతగా సత్యం పేరు పొందారని అన్నారు. ఆయన నాయకత్వం జిల్లాకు మరింత సానుకూల మార్పులు తీసుకు వస్తుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పునరుద్ధ రణ దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా జిల్లా లో సమన్వయాన్ని బలోపేతం చేయడంలో సత్యం కీలక పాత్ర పోషిస్తారని అంజిరెడ్డి పేర్కొన్నారు. యువతకు ప్రోత్సాహం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్న సత్యం వంటి నాయకులు ముందుండటం పార్టీకి బలం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అజయ్ రెడ్డి, స్థానిక నాయకులు, విద్యావేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను తనిఖీ చేసిన డిఆర్డిఓ



**ముత్తారం నవంబర్ 25(జనంసాక్షి) :**
ముత్తారం మండలం మచ్చుపేట గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని డిఆర్డిఓ కాళిందిని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐ.కే.పీ సిబ్బంది క్షేత్రస్థాయిలో గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి పారదర్శకంగా,సజావుగా జరగాలని అన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలంగాణ సంప్రదాయాన్ని అనుసరిస్తూ గౌరవ ప్రదమైన రీతిలో ప్రభుత్వం తరఫున మహిళలకు చీరను అందించాలని సూచించారు.ఎలాంటి విమర్శలు,వివాదాలకు తావు లేకుండా,అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.పంపిణీ ప్రక్రియను వేగంగా చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం స్వరూప,సీసీ మెట్టు తిరుపతి ఐకేపి సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తోపాటు తదితరులు ఉన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన డిఆర్డిఓ**

ముత్తారం మండలం హరిపురం గ్రామలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపెల్లి జిల్లా డిఆర్డిఓ కాళిందిని మంగళవారం పరిశీలించి కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి విక్రయించేందుకు తెచ్చిన వరి ధాన్యంను వెంట వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు. లారీల కొరత లేకుండా చూడాలని, వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని,వరి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం స్వరూప,సీసీ మెట్టు తిరుపతి సిబ్బంది, రైతులు ఉన్నారు.



## గ్రామాలను కమ్మేసిన మంచు

**మొయినాబాద్ నవంబర్ 25 జనం సాక్షి :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంచు కమ్మేసింది మంగళవారం ఉదయం4 గంటల నుంచే మంచు కమ్ముకోవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. పొగమంచుతో కమ్ముకొని ఉండడంతో వాహనాదారులు రోడ్లపై వెళ్లేందుకు లైట్లు వేసుకోని వెళ్తున్న మంచుపొగతో రోడ్లన్ని చీకటిగా కమ్మేసింది. దీంతో వాహనాదారులకు ఇబ్బందులు తప్పలేదు. ఇళ్లల్లోంచి ప్రజలు ఆలస్యంగా బయటకు వెళ్లారు. ఉద్యోగులు, వ్యాపారులు విధులకు వెళ్లడానికి ఎంతో ఇబ్బందులు పడ్డారు. ఉదయం 8.30 గంటల వరకు సూర్యకిరణాలతో సూర్యడు ఉదయిస్తుండ దంతో సూర్య కిరణాలు పొగ మంచును తగ్గించడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు.



### వాడిగా వేడిగా జీహెచ్ఎంసీ

# సర్వసభ్య సమావేశం





- ప్రతి డివిజన్‌కు రూ.2 కోట్ల అభివృద్ధి నిధులు కేటాయింపు
- ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనానికి ఆమోదం
- 5 ఏళ్లలో రోడ్లు, డ్రైనేజీ, పచ్చదనం.. హైదరాబాద్‌కు సరికొత్త రూపు: మేయర్

**హైదరాబాద్, నవంబర్ 25 (జనం సాక్షి) :** జీహెచ్ఎంసీ 12వ సర్వసభ్య సమావేశం మంగళవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన ఉదయం 11.04 గంటలకు ప్రారంభమై వాడివేడిగా సాగింది. 46 అజెండా ఐటెమ్‌లు, రెండు టేబుల్ ఐటెమ్‌లకు సర్వసమ్మతిగా ఆమోదం లభించింది. సమావేశం ప్రారంభంలో జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ ముజఫర్ హుస్సేన్, రాష్ట్ర గీత రచయిత అందెశ్రీలకు సభ నివాళులర్పించింది. వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తి సందర్భంగా సభ్యులు సామూహికంగా వందేమాతరం, జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుత పాలక వర్గం పదవీకాలం ముగింపు దశలో ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌కు సరికొత్త దిశానిర్దేశం చేశామని గుర్తుచేసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, ఫ్లైఓవర్లు, జంక్షన్ల అభివృద్ధి, స్వచ్ఛ హైదరాబాద్, థీమ్ పార్కులు, అర్బన్ ఫారెస్ట్‌లు, డిజిటల్ సేవలు, ఫేస్ రికగ్నిషన్, ఈ-ఆఫీస్ వంటి అనేక కార్యక్రమాలతో నగర పాలనలో పారదర్శకత పెంచామని, ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ.5కే భోజనం, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాజకీయ భేదాలు లేకుండా అందరూ కలిసి పనిచేశారని కొనియాడారు. ప్రతి డివిజన్‌కు రూ.2 కోట్లు కేటాయించే తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. ఇందులో రూ.1 కోటి కార్పొరేటర్ ప్రత్యక్షంగా ప్రతిపాదించే పనులకు, మరో రూ.1 కోటి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమన్వయంతో పనులకు కేటాయిస్తారు. రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి అత్యవసర పౌర సదుపాయాలకు ఈ నిధులు వినియోగిస్తారు.ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రభుత్వ ప్రతిపాదనకు కూడా సర్వసభ్య సమావేశం ఆమోదం తెలిపింది.

పెరిఫెరల్ ప్రాంతాల్లో ఏకరీతి అభివృద్ధి, మెరుగైన పౌర సేవల కోసం ఈ విలీనం అవసరమని ప్రభుత్వం పేర్కొంది. సమావేశంలో శానిటేషన్, జీవీపీ పాయింట్లు, సిబ్బంది కొరత, స్వచ్ఛ ఆటోల కొరత, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లలో కోచ్‌ల భర్తీ వంటి అంశాలపై సభ్యులు తీవ్ర చర్చ జరిపారు. కొందరు కార్పొరేటర్లు టేబుల్స్ పైకి ఎక్కడంతో మేయర్ మందలించారు. మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్ "సీఎంతో సహా ఎన్నిసార్లు మెమోరాండం ఇచ్చినా ప్రజా సమస్యలు తీరడం లేదు.. దున్నపోతుకు మెమోరాండం ఇస్తున్నట్టయింది" అంటూ విమర్శించారు.టీ బ్రేక్ సమయంలో మేయర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో గ్రూప్ ఫొటో తీసుకున్నారు. ఈ ఫొటోను కౌన్సిల్ హాల్‌లో ఉంచనున్నారు. సమావేశంలో కమిషనర్ ఆర్‌వి కర్ణన్, అధికారులు పాల్గొన్నారు.

### గ్రామీణా ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల

## బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**




**చేవెళ్ల, నవంబరు 25 (జనంసాక్షి) :** గ్రామీణా ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనుబంధ గ్రామంలోని మడికట్టులోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తంగడపల్లి గ్రామానికి చెందిన పామెన రాములు విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...గ్రామీణా ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల ని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం అందజేసిన పామెన రాములును అభినందించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య అభినందించారు. గ్రామాభివృద్ధిలో ఇలాంటి వ్యక్తులు ముందుండాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందజేసిన పామె న రాములు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి విద్యార్థి విద్యలో ముందుకు సాగాలని సూచించారు. పిల్లలు సంతోషంగా చదువుకోవాలన్నదే నా అభిలాష అని అన్నారు. నా స్వంత నిధులతో ఈ విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లు అందజేసానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరుపట్ల

## సిఎం రేవంత్‌కు అరికెపూడి కృతజ్ఞతలు



**శేరిలింగంపల్లి, నవంబర్ 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో నిజమైన ప్రజాపాలన కొనసాగు తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి నియోజకవర్గం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందని రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు అయిన సందర్భంగా ఆరెకపూడి గాంధీని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సిఐ లక్ష్మణ్ గౌడ్ తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరకపూడి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు వల్ల మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, ఐటి కారిడార్ ప్రాంతాలలో మాదకద్రవ్యాల నియంత్రణకు నిర్మాణాత్మకమైన చర్యలు ఉంటాయని, కొత్త పదార్థాల సరఫరాను అడ్డుకొని నిరోధించడానికి ఒక మంచి అవకాశంగా ఆయన అభివర్ణించారు. మాధకద్రవ్యాలను అరికట్టడి చేసే దిశగా ఎక్సైజ్ శాఖ ను మరింత బలోపేతం చేస్తున్నామని, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది రిక్రూట్మెంట్ తో పాటుగా అవసరమైన ప్రతి చోట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గాంధీ తెలియచేశారు. మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి లభించే ఆదాయం అంత ప్రాధాన్యం కాదని, ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ విప్లవాత్మకమైన చర్యలు చేపడుతుందన్నారు. డ్రగ్స్ ను అరికట్టాలని, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజల బాగు కోసం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**రాయికల్ నవంబర్ (జనం సాక్షి):** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో డా.బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం గ్రామంలోని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున ఎంపీడీవో చిరంజీవి సెక్రటరీ శేఖర్ కారోబార్ రాజేందర్ చైర్మన్ ప్యాక్స్ చైర్మెన్ రాజలింగం నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు మోఖీద్ వేణు సతీష్ శివ జగదీష్ ప్రశాంత్ రాజేందర్ గణపతి గంగారం హరీష్ గోపాల్ జహంగీర్ నరేష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో 3120 మహిళా సంఘాలకు

## రూ.2.33 కోట్లు వడ్డీ లేని రుణాల పంపిణీ






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి - నవంబర్ 25 (జనం సాక్షి) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు, మంగళవారం శామీర్‌పేట్ మండలం ఆదిలాబాద్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన 3120 మహిళా సంఘాల సభ్యులకు రూ.2 కోట్ల 33 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఐ కమిషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజేయ లక్ష్మి హాజరయ్యారు, ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలను భాగస్వామ్యులను చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేయూతనిస్తోంద న్నారు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా విద్యా సంస్థల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేశామని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం అవసరమైన సహాయం అందిస్తున్నదని పేర్కొన్నారు, మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాజకీయంగా కూడా ఎదగాలని సూచించారు, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళలు విద్యా వంతులై అభివృద్ధి చెందితేనే సమాజం దేశం రాష్ట్రం అభివృద్ధి చెందుతుంద ని, ఇంటి పనులతో పాటు ఆర్థిక రంగంలో ముందుకు రావాలని అన్నారు, మహిళలు సైనికుల్లా కష్టపడి పనిచేస్తారని అభినందిం చారు, జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి ప్రణాళికలో మహిళలను కేంద్రబిందువుగా చేసుకుంటుందని, మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని అన్నారు.

మహిళా సంఘాలకు ఉండే శ్రద్ధ, నిబద్ధత వారికి ఉన్న ధైర్యాన్ని చూపుతుందన్నారు, కష్టాలు వచ్చినా నిరుత్సాహం చెందకుండా ఎదుర్కోవాల ని సూచించారు, ప్రపంచవ్యాప్తంగా దేశాధ్యక్షులు, కంపెనీల సీఈఓలుగా మహిళలు ఉన్నారని, మహిళలతోనే కుటుంబాలు, సమాజాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు, మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు పదును పెట్టి ప్రపంచ మార్కెట్లతో పోటీపడాలని సూచించారు, కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్‌పేట్ మండల తహసీల్దా రు, డిఆర్డిఓ సాంబశివరావు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు, ప్రారంభంలో తెలంగాణ సాంస్కృతిక సారధులు పాడిన పాటలు కార్యక్రమాన్ని అలరించాయి.

## లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల తనిఖీలు జోరు

- గ్రామాల్లో రౌండ్ ది క్లాక్ పర్యవేక్షణ
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు

**జిల్లెడుచౌదరిగూడ, నవంబర్ 25(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసులు తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. గ్రామీణ ప్రాంతా ల్లో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రౌండ్ ది క్లాక్ పర్యవేక్షణ చేపట్టారు. షాద్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసు బృందం మంగళవారం తుమ్మలపల్లి, జిల్లెడు చౌదరి గూడ సహా పలు గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేసింది. అను మానిత స్థలాల్లో వాహన తనిఖీలు, రౌడీ షీటర్ల ఇళ్ల సందర్శనలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలు, ఆయుధాలు, మద్యం రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సంద ర్భంగా ఎస్సై విజయ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని తెలిపారు. గ్రామాల్లో రాత్రించు పెట్రోలింగ్, సీసీటీవీ పర్యవేక్షణను కూడా పెంచినట్లు వివరించారు.





# నలువైపులా.. ఐటీ విస్తరణ

### తూర్పు దిశలో పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా సర్కారు ఫోకస్

**ప్రపంచ స్థాయి ప్రమాణాలతో..**

మేడ్చల్ జిల్లాలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు కోసం జాతీ య రహదారులకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించటంతోపాటు ప్రపంచ స్థాయి ప్రమా ణాలతో మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వే సౌకర్యం, నీటి సరఫరా, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలను పరిగణ నలోకి తీసుకో వాలని ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఆదే శించింది. కొండలు, గుట్టలు, అటవీ భూములు కాకుండా ఇతర భూములను ఎంపిక చేయాలని సూచించి ంది. ప్రభుత్వ భూములు అందుబాటులో లేకుంటే ప్రైవేట్ భూములను కూడా గుర్తిం చాలని, వాటి బహిరంగ మార్కెట్ ధరలు, ప్రభుత్వ ధరలను తెలపాలని పేర్కొంది. స్థానికంగా ఉన్న వనరుల వివరాలతోపాటు ఏఏ పరిశ్రమలకు భూము లు, ప్రాంతాలు అనువుగా ఉంటా యన్న విషయాలతో అధికారులు నివేదికను సిద్ధం చేస్తున్నారు. భూములను గుర్తించిన తర్వాత ఆయా ప్రాంత చిత్రాలు (లొకేషన్ మ్యాప్లు) తయారు చేసి రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపా యాల సంస్థ (టీఎస్ఐఐసీ) కి పంపించాలని నిర్దేశించటంతో అందుకు అనుగుణంగా కార్యాచరణకు వ్యూహ రచన చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మేడ్చ ల్-మల్కాజిగిరి జిల్లాల్లో ప్రభుత్వ భూముల సమగ్ర సర్వేలో రెవెన్యూ యంత్రాంగం తలములకలైనట్లు తెలుస్తోంది.



- 8 నెలల్లో 217 పరిశ్రమల స్థాపన.
- మేడ్చల్ జిల్లాలో పదేళ్లలో 6019 పరిశ్రమల ఏర్పాటు.
- నగర శివారుల్లో సమాంతర అభివృద్ధిపై ప్రణాళిక.
- భూముల గుర్తింపుకు అధికారుల కసరత్తు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి - నవంబర్ 25 (జనం సాక్షి)**

నగర శివారుల్లో పారిశ్రామిక రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చింది. కొత్త పరిశ్రమలతో వందలాది మంది నిరు ద్యోగులకు ప్రత్యక్షంగా, వేలాది కుటుంబాలకు పరోక్షంగా ఉపాధి అవకాశాలను కల్పించటమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తోంది. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్ తోపాటు హైదరాబా ద్ మహానగరం నలువైపులా పారి శ్రామిక పార్కుల విస్తరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాటు ఐటీ శాఖ మంత్రి కావటంతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెడుతునారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప్పల్ జెన్ ప్యాక్ వద్ద 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐటీ పార్కు, నగరానికి ఉత్తరాన కండ్లకోయలో గేట్వే ఐటీ పార్కుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. వీటిని వేగవంతం చేయటంతోపాటు నగరానికి తూర్పు దిశలో ఉన్న ఘట్కేసర్ మండలం మాదారంలో ఇండస్ట్రియల్ పార్కు స్థాపనకు కాంగ్రెస్ సర్కారు చర్యలు తీసుకుంటోంది. ఇదే మండలంలోని పోచారంలో దాదాపు 450 ఎకరాల విస్తీర్ణంలో కొనసాగుతున్న ఇన్ఫోసిస్ ను మరో రూ.750 కోట్ల పెట్టుబడులతో మరింత విస్తరింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ముఖ్యమంతి రేవంత్రెడ్డి మూడు నెలల కిందట దావోస్ పర్యటనలో భాగంగా తెలం గాణ ప్రభుత్వం ఇన్ఫోసిస్ విస్తరణపై ఇటీవల వారితో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే పోచారంలో ఇన్ఫోసిస్ వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తోంది. మరింత విస్త రింపజేయటం ద్వారా త్వరలో కొత్తగా వందలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశముంది. నరానికి తూర్పు వైపు ఐటీ విస్తర ణలో భాగంగా ప్రభుత్వ భూముల వివరాల సేకర ణకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

**8నెలల్లో 5,052 మందికి ఉద్యోగాలు....**

నగర శివారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 2025 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు అంటే.. 8 నెలల కాలంలో రూ.1376.65 కోట్ల పెట్టుబ డులతో పారిశ్రామిక అధిపతులు 217 కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా 5,052 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి.మేడ్చల్ జిల్లా పరిశ్రమలశాఖ నూతన పారిశ్రామిక విధానానికి అనుగుణంగా సకాలంలో అవసరమైన అనుమతులను మంజూరు చేయడం వల్ల విజయవంతమై నట్లు జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్ తెలిపారు. జిల్లాలో కొత్తగా మరో 783 భారీ, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను రూ.12,523 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది .ఈ కొత్త పరిశ్రమల ఏర్పాటుతో జిల్లాలో మరో 46,356 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు అంచనా వేస్తున్నారు. పారిశ్రామిక నవకల్పనతో మేడ్చల్-మల్కా జిగిరి జిల్లా మరో పారిశ్రామిక విప్లవానికి మార్గం సుగమం చేసేందుకు చర్యలు తీసు కుంటోంది.కొత్త పరిశ్రమల స్థాపనతో నగర శివారు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఐటీ హబ్ మారనుంది. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలకు తోడుగా మేడ్చల్లో హాస్పిటల్ అండ్ హెల్త్ ఇండస్ట్రీ. శామీర్పేట్లో అమ్యూజ్మెంట్ అండ్ ఎగ్జిబి షన్ ఇండస్ట్రీ, కీసరలో నాలెడ్జ్ అండ్ సైన్స్ ఇం డస్ట్రీ. ఘట్కేసర్ లో ఐటీ అండ్ ట్రాన్స్పోర్టు ఇండస్ట్రీ, గుండ్ల పోచారంలో ఫార్మా అండ్ బల్క్ డ్రగ్స్ ఇండస్ట్రీ రానున్నాయి.

**పదేళ్లో పరిశ్రమలు ఇలా..**

శివారు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 2015 జనవరి నుంచి 2025 నవంబర్ 15 వరకు పదేళ్లలో రూ.26,014.06 కోట్లతో 6,019 కొత్త పరిశ్రమలను పారిశ్రామిక అధిపతులు నెలకొల్పగా.. ఇందులో 1,71,109 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కాయి. ఈ పరిశ్రమల్లో 4,083 మైక్రో, 1519 చిన్న, 199 మధ్య తరహా పరిశ్రమ లతో పాటు 57 మెగా, 161 భారీ పరిశ్రమలు ఉన్నాయి.

## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నేను ఎన్. ప్రసాద్, తండ్రి: రామయ్య, కరీంనగర్ నివాసిని, నేను తేది 17-11-2025 రోజున సుమారు ఉదయం 11 గంటల సమయంలో గీతా భవన్ చౌరస్తాలో కొన్ని డాక్యుమెంట్స్ జిరాక్స్ షాప్ లో జిరాక్స్ తీసుకొని గీతా భవన్ చౌరస్తా నుండి కోర్టు వరకు వెళ్లె రోడ్డులో బైక్ పై వెల్తున్నప్పుడు బైకు ముందు ట్యాంక్ కవర్ లో ఉన్న డాక్యుమెంట్స్ కవర్ వెళ్లేదారిలో ఎక్కడో పడిపో యినది. ఈరోజు వరకు వెతికినా ఇట్టి డాక్యుమెంట్స్ ఉన్న కవర్ దొరకలేదు. అందు లో భూమి సంబం దించిన పాస్ బుక్ జిరాక్స్ లు మరియు బ్యాంక్ పాస్ బుక్ ఒరిజినల్, ఒపెన్ ప్లాట్‌కు సంబందించిన జిరాక్స్ పేపర్స్, ఎంటీ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్, కరీంనగర్ బ్రాంచ్, ఖాత నెం. 5010024 5968578 చెందిన రెండు చెక్కులు (చెక్ నెం.లు 000017, 000018) మరియు హెచ్.డి. ఎఫ్.సి బ్యాంక్, లక్షెట్టిపేట బ్రాంచ్ చెందిన ఖాతా నెం. 50200033804085 కు చెందిన ఒక (చెక్ నెం. 000001) చెక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జ్యోతినగర్, కరీంనగర్ బ్రాంచ్ కు చెందిన రెండు చెక్కులు (చెక్ నెం. 498014, 498015) లు ఇట్టి చెక్స్ కేవలం సంతకం చేసి మాత్రమే ఉన్నాయి. అదేవిదంగా నాలుగు ప్రాంసరీ నోట్స్ కూడా కేవలం సంతకం చేసి మాత్రమే ఉన్నాయి మరియు 50/-రూపాయల బాండ్ పేపర్స్ 2 (రెండు) వాటి యొక్క తేది : 2-11-2022, రెండవ బాండ్ తేది : 03-4-2023 ఒకటి 20/- బాండ్ తేది : 03-4-2023 ఇట్టి బాండ్ల అన్నింటిపై కేవలం సంతకం మాత్రమే చేసి ఉన్నవి. ఇట్టి పేపర్లు మరియు చెకు, బాండ్లు, ప్రాంసరీ నోట్స్ ఎవరికైన దొరికినచో ఈ క్రింద తెలిపిన అడ్రసులో ఇవ్వగలరని కోరుచున్నాము.

**ఆఫీస్ అడ్రస్:**
N.Prasad,
H.No.2-10-1353, Jyothinagar,
Karimnagar.
Mobile No. 9492201868

# అర్చకులు, ఉద్యోగులే దేవాదాయ శాఖకు వెన్నుముక

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- దేవాలయ ఉద్యోగులకు మంత్రి కొండా సురేఖ బాసట
- 36 మంది లబ్ధిదారులకు రూ. 96.21 లక్షలు అందజేత



హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలోని చిన్న దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పదవీ విరమణ లేదా మరణాంతరం పొందే గ్రాట్యూటీ రూ. 4 లక్షల నుంచి రూ. 8 లక్షలకు పెంచడంలో మంత్రి సురేఖ కీలక పాత్ర పోషించారు. ఈ విధంగా పెంచిన తర్వాత పదవీ విరమణ పొందిన, మరణించిన అర్చకులు, ఉద్యోగుల కుటుంబీకులకు మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్ లో 36 మందికి రూ. 96.21 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హరీష్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. సర్వీసులో ఉండగా మరణించిన వారికి దహన సంస్కారాల నిమిత్తం రూ. 20 వేల నుంచి రూ. 30 వేలకు పెంచినందుకు అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులు మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 36 మంది లబ్ధిదారులు, వారి కుటుంబీకులకు మంత్రి సంబంధిత చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ఆదాయం గతం కంటే చాలా పెరిగిందంటే... అందుకు, దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, దేవాదాయ సిబ్బంది కృషి అని కొనియాడారు. గత ప్రభుత్వంలో ఒక దేవాలయం మినహా మిగతావి అన్నీ నిర్లక్ష్యానికి గురి చేశారని మంత్రి సురేఖ వాపోయారు. అయితే, తాము మాత్రం రాష్ట్రంలోని ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందుచేతనే, దేవాదాయ శాఖ నుంచి ఆదాయం గతం కంటే పెద్ద ఎత్తున పెరిగిందని గుర్తు చేశారు. 2023 సంవత్సరం చివరి అంకంలో రాష్ట్రంలోని ఉన్న 699 దేవాలయ సంస్థలను నుంచి రూ. 373.55 కోట్లు వస్తే... తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన కార్యక్రమాల ద్వారా రూ. 2024లో 544.61 కోట్లు వచ్చినట్టు దేవాదాయ శాఖ గణాంకాలే చెబుతన్నట్టు మంత్రి సురేఖ వివరించారు. గతంలో దేవాదాయ శాఖ అప్రాధాన్యం ఉండేదని... తాము వచ్చాక క్రియాశీలకంగా అయ్యాయని వారే చెబుతున్నారని... ఈ విషయం తనతో చాలా మంది ఇదివరకు అన్నారని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. ఆ శాఖలు గత ప్రభుత్వ పాలనా కాలంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని వ్యాఖ్యానించారు. తనకు దేవుడికి సేవ చేయడం చాలా ఇష్టమని, ప్రకృతిని కూడా దేవుడిగానే ఆరాధిస్తానని అన్నారు. అందుకే తనకు ఈ రెండు శాఖలు సోనియమ్మ, రాహుల్ గాంధీ, ఖర్గే, రేవంతన్న ఇచ్చారని తాను భావిస్తున్నట్టు వివరించారు. ఈ రెండు శాఖల్లో అభివృద్ధి పనులు చేసేందుకు తాను కృషి చేస్తున్నట్టు చెప్పారు. రానున్న రోజుల్లో కూడా దేవుడికి మరింత సేవ చేస్తూనే ఉంటానని చెప్పారు.

### నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్

హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. అయితే, ఈ సర్టిఫికేషన్ ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చేతుల మీదుగా నెహ్రూ జులాజికల్ క్యూరేటర్ వసంతకు మంగళవారం తెలంగాణ సచివాలయంలో అందజేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ వరుసగా ఆరు సంవత్సరాలు ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన దేశంలోనే మొట్టమొదటి జూ అని మంత్రికి జూ ముఖ్య అధికారి వసంత తెలిపారు. ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్ నాణ్యతా నిర్వహణ ప్రమాణాలను నిర్ధారిస్తుందని చెప్పారు. వీటిలో జూస్ స్థిరమైన సేవా నాణ్యత, సమర్థవంతమైన, పారదర్శక అంతర్గత ప్రక్రియలు, జంతు సంరక్షణ, పెంపకంలో అనుసరించే ప్రామాణిక విధానాలు, టికెటింగ్, సందర్శకుల సేవలు, అత్యవసర ప్రతిస్పందన మరియు సిబ్బంది శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి ఇక్కడ ఉన్నాయని వివరించారు. ఏ జూకైనా ఐఎస్ఓ 14001 సర్టిఫికేషన్లు పొందడం ఒక పెద్ద విజయం అని చెప్పుకొచ్చారు.

### మహిళలు... ఇల్లునే కాదు... అడవీని కూడా సమర్థవంతంగా సంరక్షిస్తారు

ఇంటికి దీపం ఇల్లాలు అనే మాటను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మంగళవారం అటవీ అధికారుల సమావేశంలో ప్రత్యేకంగా గుర్తు చేశారు. సాధారణంగా మహిళలు ఇంటిని సమర్థవంతంగా సంరక్షిస్తారని తెలిపారు. అయితే, రాష్ట్రంలో ప్రస్తుతం అటవీ సంబంధిత వ్యవహారాలు కూడా మహిళలే సంరక్షిస్తున్నారని గుర్తు చేశారు. తాను అటవీ మంత్రిగా... డాక్టర్ సువర్ణ.. అటవీ దళాలకు హెడ్ గా... డాక్టర్ సువర్ణ సేవలు అందిస్తున్నారని తెలిపారు.

### టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శం

టెక్నాలజీని ఉపయోగించి వన్యప్రాణి సంరక్షణ చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలో వన్యప్రాణి భద్రతా టీం చేస్తున్న పనిని ఆమె అభినందించారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్ లో... దేశంలోనే మొదటిసారి ఇలాంటి టైగర్ ప్రొటెక్షన్ సెల్ ను ఆమె ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ అంశాన్ని నవంబర్ 28న ఐసీసీసీ, హైదరాబాద్‌లో జరుగబోయే తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తానని మంత్రి ఫారెస్టు ఉన్నతాధికారులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ అటవీ, జూ శాఖల అధికారులు, సిబ్బంది వన్యప్రాణి రక్షణ కోసం ఇంకా ఎక్కువ నిబద్ధతతో పనిచేయాలని ఆమె ప్రోత్సహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో, వన్యప్రాణుల భద్రతకు, ప్రజల రక్షణకు కొత్తగా హైటెక్ టైగర్ మానిటరింగ్ సెల్ మరియు కమాండ్ హబ్ ఏర్పాటయిందని మంత్రి వివరించారు.

## ఆదివాసీ జానపద కళా ఖండాలను భద్రపర్చేందుకు మ్యూజియం ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డితో ఆది ధ్వని ఫౌండేషన్ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్ (జనంసాక్షి) : ఆదివాసీ జానపద ప్రాదేశిక జీవన విధానాలను, కళాత్మక వ్యక్తీకరణాలను ప్రతిబింబించే ఐదువేల కళా ఖండాలను భద్ర పర్చేందుకు మ్యూజియం ఏర్పాటుకు చొరవ చూపాలని కోరుతూ ఆది ధ్వని ఫౌండేషన్ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డితో సమావేశమయ్యారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ఆది ధ్వని ఫౌండేషన్ కమిటీ సభ్యులు చిన్నారెడ్డితో చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో అధిక మొత్తంలో 18 ఆదివాసి తెగలు, బడుగు వర్గాలు, వారి ఉప కులాలు తయారు చేసిన సంగీత వాద్యాలు, లోహ కళా కృతులు, సాహిత్య సాంస్కృతిక రంగాలకు చెందిన విలువైన వస్తువులను ఒక మ్యూజియంలో భద్రపరచడానికి గత రెండు సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని కమిటీ సభ్యులు చిన్నారెడ్డికి తెలిపారు. సేకరించిన ఈ వస్తువులకు నీడ లేకపోవడం వల్ల పాడైపోయే ప్రమాదం ఉందని, ఆదివాసీల సాంస్కృతిక చిహ్నాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఆదివాసిల కళా ఖండాలు, చిహ్నాలను భావితరాలకు అందించేందుకు మ్యూజియం ఏర్పాటుకు అత్యంత అవశ్యకత ఉందని, అందుకోసం హైదరాబాద్ లోని మాదాపూర్ కావూరి హిల్స్ ప్రాంతంలో ఉన్న ఎంపీసీసీ (జే+1) భవనాన్ని కేటాయించాలని, అందుకు తమ వంతు సహకారాన్ని అందించాలని కమిటీ సభ్యులు చిన్నారెడ్డిని కోరారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మ్యూజియం ఏర్పాటుకు కృషి చేస్తానని చిన్నారెడ్డి అన్నారు. చిన్నారెడ్డితో భేటీ అయిన వారిలో ఆది ధ్వని ఫౌండేషన్ సభ్యులు ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు, పత్రికా సంపాదకులు కే. రామచంద్రామూర్తి, కే. శ్రీనివాస్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ మనోజ, ప్రొఫెసర్ గంటా జలంధర్ రెడ్డి, ప్రముఖ శిల్పి ఎం.వి.రమణారెడ్డి ఉన్నారు.

## సీఎం ప్రజావాణిలో 383 దరఖాస్తులు



హైదరాబాద్ (జనంసాక్షి) :మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 383 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 117, రెవెన్యూ శాఖకు సంబంధించి 51, ఇందిరమ్మ ఇండ్ల కోసం 111, నీటి పారుదల శాఖకు 46, ప్రవాసి ప్రజావాణికి 1 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 57 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

- మరో వాయుగుండం ఏర్పడే అవకాశం
- రెండు అల్పపీడనాలతో భారీ వర్షాలకు ఛాన్స్

విశాఖపట్నం, నవంబర్25 (జనంసాక్షి) : బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే.. మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా, గురువారంలోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంపై మరోసారి వరణుడు తన ప్రతాపం చూపనున్నాడు. ఈనెలాఖరున రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 6 గంటల్లో ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ అదే ప్రాంతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. ఆ తదుపరి 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఉపరితల ఆవర్తన ప్రభావంతో కొమోరిన్, నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక పరిసర ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఇప్పటికే కేంద్రీకృతమై ఉన్నట్లు చెప్పింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు... పలు చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా వాతావరణ అధికారులు కీలక సూచనలు చేశారు. మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. అయితే తుఫాన్ తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

## శాలిబండ ఎలక్ట్రానిక్స్ షాపు అగ్నిప్రమాదంపై దర్యాప్తు

- అన్ని కోణాల్లో పరిశీలిస్తున్న పోలీసులు

హైదరాబాద్, నవంబర్25 (జనంసాక్షి) : శాలిబండ గోమతి ఎలక్ట్రానిక్స్‌లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంపై మొగల్‌పురా పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మణికంఠను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కారు డ్రైవర్ సంచలన విషయాలు బయటపెట్టారు. రాత్రి 10:30 గంటలకు ఏదో పెద్ద బ్లాస్ట్ అయినట్టుగా ఒక్కసారిగా శబ్దం వినిపించిందని.. శబ్దం రావడంతో తన కారు పల్టీ కొట్టిందని తెలిపారు. కారుకు సంబంధించిన గ్లాస్ మొత్తం కూడా ధ్వంసం అయిపోయిందన్నారు. కార్‌లో తాను ఒక్కడినే ఉన్నానని.. కార్ ముందు అద్దాలను పగలగొట్టి బయటపడినట్లు తెలిపారు. కారు నుంచి బయటకు వచ్చిన వెంటనే పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. కారులో సీఎన్జీ సిలిండర్ ఏమి పేలలేదని స్పష్టం చేశారు. ఎవరెస్ట్ ఫ్లీట్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ పేరుతో ఉబర్ డ్రైవర్‌గా ఉబర్ నడుపుతున్నట్లు వెల్లడించారు. చార్మినార్ దగ్గర ప్యాసింజర్స్‌ను డ్రాప్ చేశానని... మరో పికప్ శాలిబండ సైడ్ పడిందని అందుకే అక్కడికి బయలుదేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో గోమతి ఎలక్ట్రానిక్ షాప్ దగ్గర భారీ శబ్దం వచ్చిందని.. ఎలా వచ్చిందో తెలియదని.. వెంటనే తన కారు కూడా బోల్తా పడిందని డ్రైవర్ మణికంఠ పేర్కొన్నారు. అయితే.. ప్రమాదంపై డ్రైవర్ కొత్త అంశం చెప్పడంతో షాప్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం చోటు చేసుకుందా అనే కోణంలో ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అసలు ప్రమాదంపై ఎలాంటి క్లారిటీ లేని పరిస్థితి. దీంతో అన్ని కోణాల్లోనూ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.



## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

వేములవాడ, నవంబర్25 (జనంసాక్షి) : ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అది కుంగింది. ఈ ఘటనతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు.. ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

## ఢాకాకు హసీనా అప్పగింత

- భారత నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి



ఢాకా, నవంబర్ 25 (జనంసాక్షి) : తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌ను తమకు అప్పగించాలని కోరుతు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ పంపింది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది సర్వత్రా ఆసక్తిగా మారింది. ప్రపంచదేశాలు కూడా దీనిపై ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ విదేశాంగ శాఖ సలహాదారు తౌహిద్ హుస్సేన్ వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. హసీనా పదవీకాలంలో అనేక మంది రాజకీయ కార్యకర్తలు, విమర్శకులు అదృశ్యమయ్యారనే కేసులో బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసిటి) ఆమెకు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు అమలులో భాగంగా భారత్‌కు బంగ్లాదేశ్ ఈ లేఖ పంపినట్లు హుస్సేన్ తెలిపారు. తీర్పు వివరాలు ఉన్న లేఖను కూడా భారత్‌కు పంపినట్లు ఆయన వెల్లడించారు. అసదుజ్జమాన్‌ను కూడా మరణ శిక్ష విధించినయ విషయాన్ని కూడా భారత్‌కు తెలిపామన్నారు.. 'ఈ ఇద్దర్నీ ఆలస్యం చేయకుండా బంగ్లాదేశ్ అధికారులకు అప్పగించాలని మేము భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇరుదేశాల మధ్య ఉన్న అప్పగింతల ఒప్పందం ప్రకారం ఇది భారతదేశంపై కూడా ఒక బాధ్యత' అని లేఖలో బంగ్లాదేశ్ పేర్కొంది. అయితే ఈ లేఖపై న్యూఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించాల్సి ఉంది. కాగా ఐటిసి తీర్పును 'గమనించాము' అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గతంలో వ్యాఖ్యానించింది.

## సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు మోసం

- ఎక్కడా సరైన విధంగా అమలు చేయని రిజర్వేషన్లు
- మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తీవ్ర విమర్శలు




హైదరాబాద్, నవంబర్ 25 (జనంసాక్షి) : సర్పంచ్ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గం ఒక్కటే అభివృద్ధి కాదు.. పాలమూరు రంగారెడ్డి ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డవే కదా ఏమైందని నిలదీశారు. ఒక్క నియోజకవర్గం అభివృద్ధి చెందితే అభివృద్ధి కాదు కదా అని అన్నారు. రాజ్యాధికారం ఎక్కడకు పోయిందని అడిగారు. కేంద్రంలో బీసీలకు ఒక్క మంత్రిత్వ శాఖ లేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికి ఓటు వేస్తే మరింత మోసమే జరుగుతుందని అన్నారు. ఏ పార్టీలో గెలిచినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచాడని ప్రచారం చేసుకుంటారు కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చినచీర కట్టుకొని ఓట్లు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నా ఎన్నికల సంఘం ఏం చేస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజలకోసమే అయితే రెండు సంవత్సరాల నుంచి ఎందుకు చీరలు ఇవ్వలేదని నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చిన చీర కట్టుకొని ఓటు వేయండని బహిరంగంగా ముఖ్యమంత్రి అంటున్నా ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందన్నారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఉంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల వైఖరి ఉందని విమర్శించారు.రెండేళ్ల నుంచి ఎక్కడకు పోయారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు ఎక్కడకు పోయాయని నిలదీశారు. అవ్వ తాతకు ఇస్తానని చెప్పిన పెన్షన్ ఎక్కడకు పోయిందని అడిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగులకు బీసీ రిజర్వేషన్ల పై మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎన్నో రకాల మోసాలను ఈ కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో ఒక్క బీసీ సర్పంచ్ లేదు అని.. మహబూబ్‌నగర్‌లో చాలా గ్రామాల్లో బీసీ సర్పంచ్‌లు లేరు, వార్డు మెంబర్లు లేరని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లకు 2011 జనాభా లెక్కల ప్రకారం వార్డు మెంబర్లకు ఇస్తారని.. సర్పంచ్‌లకు మాత్రం అది ఇవ్వరని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ఎక్కడ నియమ నిబంధనలు పాటించడం లేదని తెలిపారు. బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్టనిలువుగా ముంచిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ను తుంగలో తొక్కిందని విమర్శించారు. విద్యార్థుల్లారా మీ భవిష్యత్తు కోసం మా బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని అన్నారు. అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలు, రాజకీయ పదవుల గురించి బిల్లు పాస్ చేశారు కానీ ఇప్పుడు విద్య, ఉద్యోగాలు ఎక్కడకు పోయాయి. ఆ బిల్లును ఎందుకు రాష్ట్రపతికి పంపలేదని ప్రశ్నించారు. అనేక హామీలను ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు

న్యూఢిల్లీ, నవంబర్25 (జనంసాక్షి) : అమెరికా కరెన్సీ డాలర్ బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. భారత్‌లో కూడా బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతున్నా కూడా రేట్స్‌లో కోత పడింది. దేశంలో మంగళవారం ఉదయం సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,25,120. నిన్నటి ధరతో పోలిస్తే రూ.463 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.650 మేర తగ్గి రూ.1,14,690కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా తగ్గుదల కనిపించింది. సోమవారం నాటి ధరతో పోలిస్తే ప్రస్తుతం వెండి రేటు రూ. వెయ్యి మేర తగ్గి రూ.1,62,900కు చేరింది. డాలర్ బలపడటంతో బంగారానికి డిమాండ్ కాస్త తగ్గిందని నిపుణులు చెబుతున్నారు. డాలర్ సూచీ ప్రస్తుతం 100 మార్కుకు పైనే కదలాడుతోంది. గత ఆరు నెలల్లో ఇదే అత్యధికం. దీంతో ఇన్వెస్టర్లకు కమోడిటీ మార్కెట్‌పై ఆసక్తి తగ్గింది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరగనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశాలపైనే అందరి దృష్టి నెలకొంది. ఈసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం 70 శాతంగా ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే జరిగితే సురక్షిత పెట్టుబడి సాధనమైన పసిడికి మళ్లీ డిమాండ్ పెరిగి ధరలకు రెక్కలొచ్చే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగట్టాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూరు, నవంబర్ 25 (జనంసాక్షి) : కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగట్టాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచించారు. తొర్రురు మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తొర్రురు మండలంలోని గ్రామ ఇంచార్జీలు గ్రామ నాయకు వారిగా సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అడ్డగోలు హామీలు ఇస్తుందని, దీనిపట్ల మనం అందరం జాగ్రత్తగా ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయని, పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రురు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులు, గ్రామ ఇంచార్జులు, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ , సోషల్ మీడియా నాయకుల పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370